
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

28-7-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 177 పేజీలు: 12 వెల: 6.50

**మానసా దేవి ఆలయంలో తొక్కిసలాట, ఆరుగురు మృతి** 5లో


**నేను మాట్లాడిన తర్వాతే థాయిలాండ్, కాంబోడియా కాల్పుల విరమణ: ట్రంప్**

# సింగపూర్ తరహాలో 'అమరావతి'

**నేరుగా ఎపికి విమాన సర్వీసులు**

**ప్రతి దేశ రాజధానిలోనూ వెంకన్న ఆలయం**

**తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియాలో సిఎం చంద్రబాబు**


ఆదివారం సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియాలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచానికి సేవలందించే అవకాశం నాలెడ్జ్ ఎకానమీలో ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నాలెడ్జ్ ఎకానమీలో అవకాశాలు అందిపుచ్చుకుంటే ప్రపంచానికి ఉపయోగపడతామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు చాలా మంది పేదరికంలో ఉన్నారు. తిరిగి సమాజానికి ఇచ్చే బాధ్యత మనందరిపై ఉంది. సమన్వయం చేసుకుని ముందుకెళ్తే తిరుగులేని విజయం సాధిస్తారు. ఏ దేశానికి వెళ్లినా తెలుగు ప్రజలకు సమయం వెచ్చించాకే వెళ్తా. తెలుగు ప్రజలు చేసే మంచి పనులకు చేయూతనివ్వాలి. అవసరమైతే కొన్ని దేశాలకు చెందినవారిని ఎన్ఆర్‌టీలుగా పెడతాన్నారు. చంద్రబాబు, ముఖ్యమంత్రి సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ భేటీకి మలేషియా, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా నుంచి తెలుగు ప్రజలు హాజరయ్యారు. తొలుత మా తెలుగుతల్లి గీతంతో దయాస్పోరాను నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, టిజి భరత్, తదితరులు పాల్గొన్నారు. సింగపూర్ ప్రజల ఉత్సాహం రాష్ట్రాభివృద్ధికి దోహదం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

టిడిపి హయాంలోనే మూడేళ్లలో 300 ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటైనట్లు చంద్రబాబు గుర్తుచేశారు. పెద్దఎత్తున ఇంజినీరింగ్ కాలేజీల ఏర్పాటుపై చాలా మంది విమర్శించారని తెలిపారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ, రూపకల్పన చేసిన వ్యక్తి పీవీ అని పేర్కొన్నారు. భవిష్యత్ అంతా ఐటీ, నాలెడ్జ్ ఎకానమీకి ఉంటుందని తాను నమ్మినట్లు తెలియజేశారు. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగుజాతి అగ్రగామిగా ఉండాలంటే ఐటీ ప్రమోట్ చేయాలని ఆలోచించానని చంద్రబాబు వెల్లడించారు. మీరు ఆశీర్వదిస్తే అమరావతిని సింగపూర్‌లా చేస్తానని హామీ ఇచ్చాను. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక పరిశ్రమల కోసం అమెరికా వెళ్లాను. రెండోసారి సీఎం అయ్యాక నేరుగా సింగపూర్ వచ్చాను. రాజధానికి ఉచితంగా మాస్టర్‌ప్లాన్ కావాలని కోరాను. ఉచితంగా మాస్టర్ ప్లాన్ తయారీకి సింగపూర్ ప్రధాని అంగీకరించారు. 2019 తర్వాత సింగపూర్ ప్రభుత్వాన్ని తప్పుపట్టే పరిస్థితి తెచ్చారు. ప్రభుత్వ బ్రాండ్‌పోతే ఏపీ నష్టపోతుందని సింగపూర్ సర్కార్‌కి చెప్పాను. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నష్టాన్ని సింగపూర్ ప్రభుత్వానికి చెప్పాను. గతంలో జరిగిన తప్పులు సరిదిద్దేందుకే ఇక్కడికి వచ్చానని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2047 నాటికి ఎక్కువ యువత ఉండే దేశం భారత్ అని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి భారతీయులు నంబర్ వన్‌గా ఉంటారని చెప్పారు. అమెరికాలో 43 దేశాల సంపన్నులతో జాబితా తయారు చేశారని పేర్కొన్నారు. ఆ జాబితాలోని 125 మందిలో 12 మంది భారతీయుల్లో సత్య నాదెళ్ల ఉన్నారని వివరించారు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొస్తే అందులో సత్య నాదెళ్లపనిచేశారని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ >>2



## అంతరిక్ష రంగంలో 200 స్టార్టప్‌లు

**చిన్నారుల్లో పెరుగుతున్న ఆసక్తి**

**మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జూలై 27:** దేశమంతటా పిల్లల్లో అంతరిక్షం పట్ల కొత్త ఉత్సుకత పెరుగుతోందని నేడు అంతరిక్ష రంగంలో 200కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ 124వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని, ఇటీవల అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన భారత వ్యోమగామి శుభాంశుశుక్లాపై ప్రశంసలు కురిపించారు. ఆయన ప్రయాణం దేశ ప్రజలకు గర్వకారణమన్నారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్‌డేను దృష్టిలో పెట్టుకొని ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని మోదీ పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. స్వావలంబన మార్గం ద్వారా వికసిత్ భారత్ పయనిస్తోందని చెప్పారు.

వోకల్ ఫర్ లోకల్ అనేది ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన పునాది అని ప్రధాని పునరుద్ఘాటించారు. గత కొన్ని వారాల్లో క్రీడలు, సైన్స్, సాంస్కృతిక రంగాల్లో భారతీయులు గర్వపడేలా చాలా జరిగాయి. ఇటీవల శుభాంశు శుక్లా అంతరిక్షం నుంచి తిరిగి రావడంపై దేశంలో చాలా చర్చ జరిగింది. శుభాంశు భూమిపై సురక్షితంగా దిగిన వెంటనే ప్రజలు ఆనందంతో గంతులు వేశారు. నాకు ఇంకా గుర్తుంది 2023 ఆగస్టులో చంద్రయాన్3 విజయవంతంగా జాబిల్లిపై ల్యాండ్ అయినప్పుడు దేశంలో ఒక కొత్త వాతావరణం ఏర్పడింది. పిల్లల్లో సైన్స్, అంతరిక్షం గురించి కొత్త ఉత్సుకత మేల్కొంది. మేము అంతరిక్షానికి వెళతాం, మేము చంద్రునిపై కాలు పెడతాం, మేము వ్యోమగాములు అవుతామని ఇవాళ చిన్న చిన్న పిల్లలు చెబుతున్నారు. దేశంలో అంతరిక్ష రంగంలో అంకుర సంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఐదేళ్ల క్రితం 50 అంకుర సంస్థలు ఉంటే ఇవాళ 200కి పైగా ఉన్నాయని నరేంద్ర మోడీ అన్నారు. మహారాష్ట్రలో 12 కోటలను ప్రపంచ వారసత్వ సంపదగా యూనెస్కో గుర్తించింది. కొన్నేళ్ల క్రితం రాయగఢ్‌కు వెళ్లాను. అది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అస్సాంలోని కజిరంగా నేషనల్‌పార్క్‌లో గడ్డి భూమి పక్షులకు నిలయం. అక్కడ 40 రకాలు ఉన్నాయి. టెక్నాలజీ బృందాలు వాటి కూతలు, ఎఐ ఆధారంగా లెక్కించాయి. టెక్నాలజీ, సెన్సివిటీ కలిస్తే ప్రతిదీ తేలిక అవుతుందని మోడీ పేర్కొన్నారు.

## అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ మౌలిక సదుపాయాల కోసం రూ.1052 కోట్లు

**టెండర్లు పిలిచిన సిఆర్‌డిఎ**

**రాజంపేట, జూలై 27, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ప్రభుత్వ కాంప్లెక్స్ లేఅవుట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ప్రభుత్వ కాంప్లెక్స్ పరిధిలో 32ఎకరాల విస్తీర్ణంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.1052.67 కోట్ల అంచనా వ్యయంతో ఆదివారం సిఆర్‌డిఎ టెండర్ ఉత్తర్వులను జారీ చేసింది. అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ ఆకృతిని ఇప్పటికే నార్మన్ పోస్టర్ రూపొందించిన విశయం తెలిసిందే. ఈ సమీకృత కాంప్లెక్స్‌లో 5 టవర్లను నిర్మించనున్నారు. 1,2 టవర్ల నిర్మాణానికి రూ.1423 కోట్లు, 3,4 టవర్ల నిర్మాణానికి రూ.1247కోట్లు అంచనాతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తిచేశారు. సమీకృత ప్రభుత్వ కాంప్లెక్స్‌ను నిర్మాణాన్ని 32 ఎకరాల విస్తీర్ణంలో 4.85లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఈ పనులను ఇప్పటికే 3 ప్యాకేజీలుగా విభజించి టెండర్ ప్రకియను కూడా పూర్తి చేసుకున్నారు. ఒక్కో టవర్‌కింది భాగంలో 1.05 లక్షల చదరపు మీటర్ల పార్కింగ్ >>2

## అనకాపల్లి వైద్యులపై మంత్రి సీరియస్

**22 మంది డాక్టర్లు నర్సులపై వైద్యమంత్రి చర్యలకు ఆదేశం**



**విజయవాడ,జూలై 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వాసుపత్రుల్లో పాలన మరియు పర్యవేక్షణ లోపాలు, అక్రమాలతో వైద్య సేవల నాణ్యత లోపించడంపై వైద్యారోగ్య శాఖా మంత్రి తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని మర్చడానికి గత ఏడాది కాలంగా మంత్రి తరచుగా సమీక్షలు నిర్వహిస్తుండడంతో కొంతమేర మార్పు స్పష్టంగా కనిపించింది. ఆస్పత్రుల్లో అవినీతి సమస్యకు అడ్డంపడుతూ గతంలో అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో పలు అక్రమాలకు పాల్పడిన 22మంది వైద్యులు, నర్సులపై శీఘ్రగతిన విచారణ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. వివరాల్లోకివెళ్తే.. అనకాపల్లి ఆసుపత్రిలో పలు అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో ఫిబ్రవరి, 2020లో ఎసిబి ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు అక్రమాలపై నివేదిక సమర్పించింది. ప్రభుత్వాసుపత్రుల్లో గత ప్రభుత్వ పాలనా కాలంలో నెలకొన్న పరిస్థికి అద్దంపట్టిన ఎసిబి నివేదిక మేరకు నియమాల ప్రకారం క్రమశిక్షణా చర్యల్ని చేపట్టేందుకు అప్పుటి డిసిహెచ్ యస్(డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్), మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సుల అక్రమాలపై శీఘ్ర గతిన విచారణ చేపట్టాలని మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆదేశించారు. లైసెన్స్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ, భోజనం అందించాల్సిన రోగుల వివరాల్ని తెలపకపోవడం, ఆహార సరఫరా నాణ్యత పట్ల నిర్లక్ష్యం, నియమాలకు భిన్నంగా సివిల్ పనుల్ని కట్టబెట్టడం, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును నియంత్రించకపోవడం, సరైన పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమైన అప్పటి డిసిహెచ్‌యస్‌పై మేజర్ పెనాల్టీ విధించేందుకు విచారణ చేపట్టాలని ఎసిబి అధికారులు ఈ ఏడాది జూన్‌లో ఇచ్చిన తమ నివేదికలో సూచించారు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు తమ తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన మరో 9 మంది వైద్యులపై కూడా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఎసిబి సిఫారసు చేసింది.

12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై కూడా క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని ఎసిబి కోరింది. ఇన్ పేషెంట్లను ఎక్కువగా చూపడంతో పాటు, రోగులకిచ్చే భోజనం నాణ్యతపై నిర్లక్ష్యం, >>2

# ఎపిలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీలు ఆసక్తి

**సిఎం చంద్రబాబు నాయుడుతో హైకమిషనర్**



సింగపూర్‌లో భారత్ హైకమిషనర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 27,ప్రభాతవార్తప్రతినిధి:** పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఎపిలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్‌కు చెందిన కంపెనీలు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సిబిఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సిఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు.

భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అలాగే ఎపిలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు సిఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపిసి, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సిఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్యాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీకంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో ప్రత్యేకించి రాయల >>2

## గులక రాయి కేసులో నిందితుడు అదృశ్యం

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయనపె గులకరాయితో జరిగిన దాడి కేసులో నిందితుడిగా ఉన్న విజయవాడ అజిత్‌సింగ్ నగర్ వడ్డెర కాలనీకి చెందిన వేముల సతీష్ అదృశ్యమయ్యాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికల ప్రచారం చేస్తుండగా జగన్‌కు, పక్కనే ఉన్న అప్పటి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావుకు ఓ చిన్న రాయి తగిలింది. ఈ కేసులో వేముల సతీష్‌ను ఏ2గా నిర్ధారించి పోలీసులు అరెస్టుచేసి జైలుకు పంపారు. కొద్దిరోజుల క్రితం వరకు ఇంటి వద్ద ఉన్న సతీష్ వారంరోజులుగా కనిపించడం లేదు. ఓ బాలికతో ఉన్న ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు చెబు >>2

## ఐపిఎస్ అధికారిపై రౌడీషీటు వ్యాఖ్యలా?

**నిర్లక్ష్యం వల్లే ఎంఎల్ఎ గన్‌మెన్‌పై వేటు**

**చిత్తూరు, జూలై 27 ప్రభాతవార్త:** పోలీసు శాఖ ప్రజల కోసమే విధులు నిర్వహిస్తోందని పోలీసు అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఖాదర్‌భాషా, కోశాధికారి పరంధామలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పలుచోట్ల మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని, దీనిని దృష్టిలో వుంచుకుని ఆయన బంగారుపాళ్యం పర్యటనకువచ్చినపుడు 500మంది మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటుకు పోలీసుశాఖ అనుమతి ఇచ్చిందన్నారు. పోలీసు ఉత్తర్వులు పాటించకుండా వైఎస్సార్సీ నాయకులు అంబటి రాంబాబు ఐపిఎస్ అధికారిపై తాము అధికారంలోకి వస్తే రౌడీషీట్ ప్రారంభిస్తామని పేర్కొనడం దేనికి సంకేతమని వారుప్రశ్నించారు. అలాగే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్‌మెన్‌ను సస్పెండ్ చేయడంపై కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తూ, ఎస్పీపై అనుచిత వాఖ్యలు చేస్తూ, రాజకీయ రగడకు దారితీసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత భద్రతను నిర్ధారించడమే గన్‌మెన్ ప్రధాన బాధ్యత అని, అలాగే మాజీ మంత్రి పెద్దిరెడ్డి అధికారిక ఫైళ్లతోపాటు కనీస అత్యవసర వస్తువులు తీసుకెళ్లడం సమంజసమన్నారు. అయితే మాజీ మంత్రి పెద్దిరెడ్డి భద్రతను పక్కన పెట్టి గన్‌మెన్ రెండు చేతులతో రిమాండ్‌లో వున్న ఖైదీకి అవసరమైన వస్తువులను మోసుకెళ్లడం విధుల్లో ఆలసత్వం ప్రదర్శించడంతోనే అతనిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.

ఎస్పీ బంగ్లాలో రెసిడెన్స్‌తో పాటు ఎస్‌బి ఆఫీసు, ఈగిల్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసు, డాగ్ స్క్వాడ్, కమ్యూనికేషన్ ఆఫీసు, సోషల్ మీడియా సెల్, పాస్‌పోర్టు విచారణ కార్యాలయం తదితర విభాగాలు వున్నాయని, వీటిలో పలువురు పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారన్నారు. అలాగే ఎస్పీ బంగ్లాలో విధులు నిర్వర్తించడానికి ప్రభుత్వమే కానిస్టేబుల్, హోమ్ గార్డులతో పాటు సి కేటగిరి ఉద్యోగులైన వంటమనిషి, బార్బర్, దోభీ, కార్పెంటర్, ఎలక్ట్రిషియన్, స్వీపర్, గార్డెనర్ వంటి సిబ్బందిని సైతం నియమించడం జరుగుతుందన్నారు. ఇది తెలుసుకోకుండా ఎస్పీ బంగ్లాలో విధులు నిర్వర్తించే సిబ్బందిపై ఏది పడితే అది వైఎస్సార్సీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడటం పద్ధతికాదన్నారు. అలాగే చిత్తూరు టుటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై కొంతమంది అనుచిత వాఖ్యలు చేశారని, చిత్తూరులో ఇటీవల రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సందర్భంలో పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు చట్టబద్దంగా వ్యవహరించారన్నారు. పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, ఎస్ఐ రమేష్‌లు >>2

## కడప స్టీలు ప్లాంట్‌కు ప్రభుత్వ ఆమోదం

**రూ. 4500 కోట్లతో తొలిదశ పనులు**

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ ఎపి స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఎపి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఎపి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థికశాఖ అధికారులని ప్రభుత్వం ఆదేశించింది. ఎపిఐఐసీ విసి అండ్ చైర్మన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు ఎపి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు పరిశ్ర >>2



## కొనసాగుతున్న వర్షాలు

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వివిధ ప్రాంతాల్లో సాధారణ స్థాయి నుంచి మోస్తరు వానలు పడుతున్నాయి, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో వారం వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర బంగాళాఖాతంలోని వాయుగుండం తీరం దాటినప్పటికి, మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 30-40 కి.మీ. వేగంతో >>2


చిరుతలను పట్టుకోవడానికి ఏర్పాటు చేస్తున్న బోన్లు

## ఆపరేషన్ 'చిరుత'!

**అలిపిరి అటవీప్రాంతం పరిసరాల్లో మూడు అధునాతన బోన్లు ,15 సిసి కెమేరాలతో కదలికలపై నిఘా**

**తిరుపతి,జూలై 27, ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతం విస్తరించిన తిరుపతిలోని అలిపిరి నడకమార్గానికి ఆనుకునే ఉన్న చెర్లోపల్లి బైపాస్‌మార్గం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాల మార్గాల్లో చిరుతపులుల పట్టివేతకు అధునాతన బోన్లు ఏర్పాటయ్యాయి. అటవీశాఖ అధికారులు శనివారంరాత్రి అలిపిరి-జూపార్కుమార్గంలో అరవింద్ కంటి >>2

## సిఎం చంద్రబాబుతో 'సుర్బానా జురాంగ్' సిఇఒ భేటీ

**విజయవాడ, జూలై 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు గ్లోబల్ అర్బన్ ఇన్ఫ్రా కంపెనీ సుర్బానా జురాంగ్ స్పష్టం చేసింది. సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆ సంస్థ ప్రతినిధి చెర్‌ఎక్లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ముందుకు రావాలని సిఎం సుర్బానా సంస్థను ఆహ్వానించారు. ఎపిలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టులో భాగం కావాలని సిఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించామని ముఖ్యమంత్రి ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయని.. లాజిస్టిక్ హబ్‌గా ఎపి తయారవుతుందని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను వారి ముందుంచారు. మలేషియాకు చెందిన >>2

28-7pg2exHMNWJQE.qxd:28-7pg2exHMNWJQE.qxd 1/1/02 8:15 AM Page 1





ముంబయిలో ఆదివారం శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎంఎస్ చీఫ్ రాజ్‌థాకరే

## కొనసాగుతున్న వర్షాలు

>> ఈదురు గాలులు వీస్తాయని వాతారణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతోపాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించింది. ఏలూరు జిల్లాకు భారీ వర్షాల అలర్ట్ ఇచ్చారు వాతావరణశాఖ అధికారులు. దీంతోపాటు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి.. విశాఖ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు గోదావరికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వాహణ అధికారులు హెచ్చరించారు. ఏలూరు జిల్లాలో కూడా భారీ వర్షాలకు అవకాశం ఉండగా... ఆంధ్రాలోని ఇతర జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించారు. ఈదురుగాలులతో పాటు భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏపీకి వాయు గుండం ప్రభావం తప్పినప్పటికీ.. పలు జిల్లాల్లో వారం రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏలూరు జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే.. ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉంది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది. ముఖ్యంగా.. ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు.. కోస్తాంధ్రలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో 40నుంచి 50కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

## రూ.1052 కోట్లు

>> ఏరియాను కేటాయించారు. తాజాగా పిలిచిన టెండర్ల ప్రకారం రోడ్లు, డ్రైనేజి నిర్మాణం, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, వాటర్ లైన్, మొక్కల పెంపకం, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. ఈ పనులను రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంది. నేటి నుంచి టెండర్ల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం అవుతంది. టెండర్లు దాఖలు చేసేందుకు ఆగస్టు 12 చివరి గడువు. అదే రోజున టెక్నికల్ బిడ్‌ను కూడ ఓపెన్ చేస్తారు. పనులను చేజిక్కించుకునే గుత్తేదారు నిర్మాణం పనులకు రెండేళ్ల వరకు బాధ్యత వహించడంతో పాటు ఏడేళ్ల పాటు నిర్వహణ పనులను కూడ చేపట్టాల్సి ఉంటుందని టెండర్ షరతుల్లో సిఆర్‌డిఎ పేర్కొంది.

## నిందితుడు అదృశ్యం

>> తున్నారు. సతీష్ స్థానికంగా ఓ బాలికను ప్రేమించాడు. తల్లి దండ్రులు లేని బాలిక మేనత్త వద్ద ఉంటోంది. సతీష్ ప్రేమ వ్యవహారం తెలిసిన బాలిక మేనత్త, ఈ నెల 20వ తేదీన పోలీసులకు ఫిర్యాదుచేసింది. పోలీసులు సతీష్‌ను, అతడి కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించారు. దీంతో అతడి ప్రేమ విషయం ఇంట్లో తెలిసిపోయింది. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చిపంపారు. దీనిపై కుటుంబ సభ్యులు సతీష్‌ను మందలించారు. అప్పటి నుంచి అతడు కనిపించడంలేదు. ఇంట్లోనే ఫోన్ వదిలిపెట్టి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో అజిత్‌సింగ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఖమ్మంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లాడేమోనని అక్కడ గాలించినా సతీష్ ఆచూకీ లభించలేదు. పోలీసులు అతడి కోసం పది మంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సతీష్ అదృశ్యమైన విషయం ఇప్పుడు అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

## ప్రభుత్వ ఆమోదం

>> మలు వాణిజ్య శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.4,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ మొదటిదశ, రూ.16350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతిపాదనలకు ఎపి ప్రభుత్వం ఆమోదించింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్యలకి ఆమోదించింది. సున్నపురాళ్ల పల్లె పరిధిలో ఎకరా రూ. 5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములని కేటాయిస్తూ ఆదేశాలు జారీచేసింది. జనవరి 2026 నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు ప్రారంభించాలని నిర్దేశించింది ఎపి ప్రభుత్వం. ఏప్రిల్ 2029 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్య నిర్దేశన చేసింది.జనవరి 2031 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు ప్రారంభిస్తామని ప్రతిపాదనల్లో తెలిపింది జేఎస్‌డబ్ల్యూ ఎపి స్టీల్ లిమిటెడ్ సంస్థ. ఏప్రిల్ 2034 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభిస్తామని జెఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రతిపాదించింది. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఇచ్చిన ప్రతిపాదలనలను ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది ఎపి ప్రభుత్వం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థికశాఖ అధికారులని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్లాంట్ కోసం సంస్థకు ఎకరా రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం సున్నపురాళ్లపల్లెలో 1,100 ఎకరాలు కేటాయించింది. 2026 జనవరి నాటికి తొలి దశ పనులు ప్రారంభించి, ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

# సింగపూర్ తరహాలో 'అమరావతి'

>> సిఇఒగా సత్య నాదెళ్ల ఎదిగారంటే అది ఆయన చూపిన చొరవ కారణమన్నారు. అమెరికా ప్రజల తలసరి ఆదాయం రూ.71,000లుగా ఉందని భారత ప్రజల తలసరి ఆదాయం రూ.1.51 లక్షలుగా ఉందన్నారు.ప్రపంచానికి సేవలందించే అవకాశం నాలెడ్జ్ ఎకానమీలో ఉంది.టీడీపీకి అనుబంధ సంస్థ ఎన్ఆర్ఐ ఉంది. తటస్థంగా ప్రభుత్వ వ్యవస్థగా ఎన్ఆర్టీని తీసుకువచ్చాం. నాన్ రెసిడెంట్ తెలుగు ప్రజల కోసం ఎన్ఆర్టీ తీసుకొచ్చాం. ప్రపంచానికి గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతి చేసే అవకాశాలు భారత్‌కు ఉంటాయి. అందులో ఏపీకి ఎక్కువ అవకాశాలున్నాయి. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ప్రమోట్ చేస్తున్నా. రాష్ట్రంలో 20 పోర్టులు, మరో 15 విమానాశ్రయాలు వస్తాయి. దేశానికి లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారుతుంది. 2019లో టీడీపీ అధికారంలో వచ్చిఉంటే అమరావతి, పోలవరం పూర్తయ్యేది. రాబోయే రోజుల్లో ఇలాంటి పొరపాటులు రాకుండా చూసుకోవాలిఖి అని చంద్రబాబు తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరతున్నా అన్నారు..సింగపూర్‌లో వేలాది తెలుగు ప్రజలు ఉండేందుకు నాటి ఆలోచనలే కారణం. ప్రపంచంలో 120కి పైగా దేశాల్లో తెలుగు ప్రజలు ఉన్నారు. ఒక వ్యక్తి ఫౌండేషన్ ద్వారా సింగపూర్ గౌరవప్రదమైన దేశంగా ఎదిగింది. సింగపూర్‌లో 40,000ల మంది తెలుగు ప్రజలున్నారంటే గర్వంగా ఉంది. దాదాపు 40- 50 లక్షల మంది తెలుగువారు వివిధ దేశాల్లో ఉన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చా. సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం.. గౌరవం. నీతి, నిజాయితీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళ్తారు.. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది.. రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను.

**పి4కు సహకరించండి...పెట్టుబడులతో రండి..**

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు ఎక్కువగా నిర్మించుకోవచ్చు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పవచ్చు. ఏపీలో 20 పోర్టులు వస్తాయి..1520 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. అద్భుత అభివృద్ధికి ఆస్కారం ఉంది. భారత దేశానికే లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పెట్టుబడులు పెట్టేలా ..సర్వీస్ ప్రొవైడర్లుగా ఉండొచ్చు.. మీరు ఏం చేయాలనుకున్నా.. పూర్తిగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.

ఎపిలో వెంకన్న ఉండడం మన అదృష్టం..బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను." అని చంద్రబాబు చెప్పారు.

# సింగపూర్ కంపెనీలు ఆసక్తి

>> సీమలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అనువైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి లోకేష్ త్వరలో తలపెట్టిన ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**ఎపి టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్..**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేయాసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థులు, టెక్ నిపుణులు ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు. సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పిఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గొప్ప దార్శనికుడు ఎపిజె అబ్దుల్‌కలాం

## వర్ధంతిరోజున ప్రధానిమోడీ నివాళులు

**న్యూఢిల్లీ,జూలై 27:** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కలాం ఒక స్ఫూర్తిదాయక దార్శనికుడని, గొప్ప శాస్త్రవేత్త అని, ఆదర్శవంతమైన దేశభక్తుడని ప్రధాని కొనియాడారు. దేశ యువతకు ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. ఆదివారం కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోడీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా స్పందించారు. మన ప్రియతమ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఆయన వర్ధంతి నాడు నివాళులర్పిస్తున్నాను. దేశం పట్ల ఆయనకున్న అంకితభావం ఆదర్శప్రాయం. అభివృద్ధి చెందిన, బలమైన భారత్‌ను నిర్మించేందుకు ఆయన ఆలోచనలు దేశంలోని యువతను ప్రేరేపిస్తాయని మోడీ తన పోస్ట్‌లో రాశారు. రాష్ట్రపతి కాకముందే రాష్ట్ర రత్నగా ప్రజల మన్ననలు పొందిన అరుదైన వ్యక్తి కలాం అని గతంలో మోడీ ప్రశంసించిన విషయం తెలిసిందే. భారతదేశ 11వ రాష్ట్రపతిగా 2002 నుంచి 2007 వరకు సేవలందించిన డాక్టర్ కలాం, నిరాడంబర జీవితం, నిష్పక్షపాత వైఖరితో ప్రజలందరి గౌరవాన్ని పొందారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన ఆయన, దేశ రక్షణ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారు.

ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు నేతృత్వం వహించి అగ్ని, పృథ్వీ వంటి శక్తివంతమైన క్షిపణుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 1998లో జరిగిన పోఖ్రాన్ అణు పరీక్షల్లోనూ ఆయన ముఖ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. కలాం వర్ధంతి సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా కూడా నివాళులర్పించారు. కలాం జీవితం అద్భుతమైన పోరాటానికి, విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. భారత్‌ను అణుశక్తిగా నిలపడంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని నడ్డా అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ, కలాం జీవితంలోని నిరాడంబరత, దేశభక్తి యావత్ దేశానికే ప్రేరణ అని కొనియాడారు. ఆయన ఆలోచనలు శాస్త్ర, విద్యా రంగాలకు ఎప్పటికీ వెలుగునిస్తాయని తెలిపారు. ప్రజల రాష్ట్రపతిగా గుర్తింపు పొందిన డాక్టర్ కలాం, యువతకు, విద్యార్థులకు స్ఫూర్తినివ్వడాన్ని ఎంతగానో ఇష్టపడేవారు. 2015 జులై 27న షిల్లాంగ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా గుండెపోటుతో కుప్పకూలి తుదిశ్వాస విడిచారు.

### వారం - వర్జ్యం

28-07-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
చవితి రా.11.28
పూర్వఫల్గుణి సా.5.39
వర్జ్యం : రా.1.25-3.08
దు.ము.12.40-1.32, మ.3.15-4.07
శుభసమయం:ఉ.9.15-9.50, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకొంటారు. ఇంతకాలం పడ్డ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**మిథునం:** నూతన ప్రయత్నాలు అనుకూలించి ముందుకు సాగుతారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**కర్కాటకం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం:** అకారణంగా వివాదాలు ఏర్పడ వచ్చు. జాగ్రత్తగా వుండండి. షేర్లు, క్రయ విక్రయాలలో స్వల్పంగా లాభాలు పొందుతారు.

**కన్య :** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలంగా వుండును.

**తుల :** ఇంటా బయటా అనుకూల స్థితి ఏర్పడుతుంది. ఓర్పు, నేర్పులతో దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**వృశ్చికం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

**ధనుస్సు:** కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల కలయిక.

**మకరం:** ఆర్థికలావాదేవీలు సంతృప్తి కరంగా సాగుతాయి. రుణబాధల నుండి విముక్తి పొందుతారు.

**కుంభం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మీనం :** విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం సిఎం చంద్రబాబుకు మంగళహారతులు పడుతున్న సింగపూర్‌లో స్థిరపడిన తెలుగుమహిళలు

# సింగపూర్‌లో సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**విజయవాడ, జూలై 27:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం ఉదయం సింగపూర్ చేరుకున్నారు. ఇవాళ్టి నుంచి ఐదు రోజుల పాటు సీఎం సింగపూర్ లో పర్యటించనున్నారు. సింగపూర్‌కు చేరుకున్న సీఎంకు స్థానిక తెలుగు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి తాను బసచేసే హోటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన వారు స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికేందుకు సంప్రదాయ వస్త్రధారణలో తెలుగు కుటుంబాలకు చెందిన మహిళలు తరలి వచ్చారు.. హారతులు పట్టారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగతించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన బస చేస్తున్న హోటల్ ప్రాంగణంలో తెలుగు కుటుంబాల సందడి నెలకొంది. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇవాళ మధ్యాహ్నం తెలుగు డయాస్పోరా సమావేశానికి ముఖ్యమంత్రి, మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్‌లు హాజరు కానున్నారు.

# అనకాపల్లి వైద్యులపై మంత్రి సీరియస్

>> డైట్ చార్ట్‌ను ప్రదర్శించకపోవడం, మందుల సరఫరా మరియు వినియోగం వివరాల్ని సరిగా చూపకపోవడం, తమ విధుల్ని సరిగా నిర్వహించకపోవడం వంటి లోపాల కారణంగా వీరిపై చర్యలు చేపట్టాలని ఎసిబి అధికారులు తమ నివేదికలో సూచించారు. ఈ నివేదికలో వెల్లడైన అప్పటి పరిస్థితిపై వెంటనే విచారణ చేపట్టాలని, ఆ మేరకు తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టి వారిని తగు విధంగా శిక్షించాలని మంత్రి ఆదేశించారు. దీంతో పాటు రూ.74,000 మేరకు వాహన ఇంధనం వినియోగంలో తప్పుడు లెక్కలు చూపిన డ్రైవరు, డ్రెస్సింగ్ పనులు చేసిన కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్‌పై కూడా తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.మంత్రిగా బాధ్యతల్ని చేపట్టిన అనతికాలంలోనే ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితుల్ని గమనించి ఆందోళన చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్పుకోసం ప్రయత్నాలు మెదలుపెట్టారు. వైద్య సిబ్బంది హాజరు, రోజువారీ ఒపి, ఐపి సేవల నిర్వహణ, అవినీతిని అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలు మొదలైన వాటిపై తరచూ సమీక్షలు జరిపి ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిస్తున్నారు. ఫలితంగా వైద్యుల హాజరు, వివిధ సేవల నిర్వహణ, డయాగ్నొస్టిక్ పరీక్షలు, పడకల వినియోగం వంటి విషయాల్లో స్పష్టమైన మార్పు కన్పించింది.

క్షేత్ర స్థాయిలో వివిధ ఆరోగ్య పథకాల అమలు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ వంటి విషయాల్లో జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్వోలు మరియు డిసిహెచ్‌యస్ అధికారులనే బాధ్యుల్ని చేస్తామని, నిర్లక్ష్యం చేసేవారిపై చర్యల్ని తీసుకుంటామని వారితో ముఖాముఖిగా నిర్వహించిన సమావేశాల్లో మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు గతేడాదిలో పనితీరు ఆధారంగా పలువురు జిల్లా స్థాయి వైద్యాధికారుల నియామకాలు చేశారు. సరిగా పనిచేయని వారిని తొలగించి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. అక్రమాల్ని అరికట్టే దిశగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు వంటి వారిని వేరేకార్యాలయాలకు బదలీలుచేశారు. ఉన్నత స్థాయిలో పలుఆసుపత్రుల సూపరిం టెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా ప్రతిభ ఆధారంగా మార్చడం, నియమించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితిని వెల్లడిస్తూ ఎసిబి ఇచ్చిన నివేదిక నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు మరింత పటిష్టమైన చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# నేడు కార్పొరేట్ సిఇఒలతో బాబు భేటీ

**విజయవాడ జూలై 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఐదు రోజుల పర్యటన కోసం సింగపూర్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రెండోరోజు పర్యటనలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సహా... పలు సంస్థల అధిపతులతో సమావేశం కానున్నారు. నగరాల అభివృద్ధి, క్రీడలు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలపై వారితో చర్చిస్తారు. భారత కాలమాన ప్రకారం ఉదయం 7 గంటలకు ట్రెజరీ బిల్డింగ్‌లో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పారిశ్రామిక సహకారంపై చర్చిస్తారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్‌బస్ సంస్థ ప్రతినిధులు కృతీవాస్, వేంకట్ కట్కూరితోనూ... అలాగే ఉదయం 9 గంటలకు హనీవెల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరిగే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. నైపుణ్యాల నుంచి సామర్థ్యాల వైపు మరలడం, కార్మికశక్తిని వేగవంతం చేయడంఅనే అంశంపై చర్చిస్తారు. ఇందులో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్, నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్శిటీ, సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ డిజైన్ విద్యార్థులు పాల్గొంటారు. 11 గంటలకు ఎవర్వోల్ట్ చైర్మన్ మిస్టర్ సైమన్ టాన్‌తో సమావేశం అవుతారు.

**అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం**

మధ్యాహ్నం 11.30కు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి ప్రణాళికలు అనుసంధానించే అంశంపై దృష్టి పెడతారు. మధ్యాహ్నం 1 గంటకు టుయాస్ పోర్ట్ సైట్‌లో పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్ట్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, స్మార్ట్ లాజిస్టిక్స్, భారీగా తయారీ, ఎగుమతి మోలిక సదుపాయాలపై పిఎస్ఎ సిఇఒ విన్సెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక చర్చలో పాల్గొంటారు. సాయంత్రం 4.30గంటలకు ఎపి-సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్ షోకు హాజరవుతారు. సింగపూర్, అంతర్జాతీయ పెట్టుబడిదారులసమక్షంలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో ప్రత్యేక సమావేశం జరగనుంది. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పెట్టుబడులపై ఇరువురు చర్చిస్తారు.

# 'సుర్బానా జురాంగ్' సిఇఒ భేటీ

>> ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ భెర్హాద్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ.కె. నాథన్ ముఖ్య మంత్రితో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నంలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై ఛైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది. ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపా దిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి, ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రంలోని ఐఐటి తిరుపతి, ఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనపైనా ఎవర్సెండై ఛైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నైలోని డిఎల్‌ఎఫ్ డౌన్ టౌన్ తారామణి ప్రాజెక్టు, గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

# ఆపరేషన్ 'చిరుత'!

>> ఆస్పత్రి సమీపంలోని అడవిలో ఒకటి, శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయానికి చేరువగా ఉన్న అటవీప్రాంతంలో రెండు బోన్లు ఏర్పాటు చేశారు. ఈ బోన్లతో బాటు చిరుతపులుల కదలికలపై గమనిస్తూ పట్టుకోవడానికి 15 సిసిట్రాఫ్ కెమెరాలను కూడా అమర్చారు. గత నెలరోజుల క్రిందట సైన్స్ సెంటర్ సమీపంలో విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికెళుతున్న టిటిడి ఉద్యోగి రవికుమార్‌పై చిరుతపులి దాడిచేయడం,తప్పించుకుని గాయాలతో ప్రాణాలతో బయటపడిన విషయంవిదితమే. ఆ తరువాత వారంరోజుల క్రిందట చిరుతపులి అరవింద్ కంటి ఆస్పత్రి సమీపంలో కల్వర్టుపై మాటువేసి కూర్చుని వుండటాన్ని వాహనదారులు గమనించారు. రెండురోజుల క్రిందట టాటాక్యాన్సర్ ఆస్పత్రి సమీపంలో చిరుతపులి రాత్రివేళ ఓ ద్విచక్రవాహనదారుడిపై దాడిచేసి గాయపరిచే యత్నం చేసింది. వెనుకనే వచ్చిన కారు లైటింగ్, శబ్దానికి చిరుత పరారైంది. తరచూ అలిపిరి అడవికి సమీపంలోని స్విమ్స్ ఆస్పత్రి వెనుకవైపు, ఎస్వీయూనివర్సిటీ హాస్టల్స్ ప్రాంతాల్లో చిరుతపులి సంచరించి కుక్కను చంపి తిన్న విషయం విదితమే. అటు యూనివర్సిటీ విద్యార్థులు, ఇటు బైపాస్‌మార్గంలో వాహనదారులు చిరుతపులుల భయానికి వణికిపోతున్నారు. అయితే జూలై నుండి సెప్టెంబర్ వరకు చిరుతపులులు సంతానోత్పత్తి జరిపే కాలమని, దీంతో చిరుతలు అనుకూలమైన వాతావరణం కోసం వెదుకులాటలో ఇలా దారితప్పి వస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు కూడా జాగ్రత్తగా వెళ్లాలని ,తగిన అప్రమత్తత అవసరమని హెచ్చరిస్తున్నారు. కాలినడక మార్గాల్లోనేగాక అలిపిరి బైపాస్‌లో చిరుతలు సంచరిస్తూ ద్విచక్రవాహనదారులపై దాడిచేస్తుండటంతో .చిరుతను బంధించడానికి అటవీశాఖ చర్యలు చేపట్టింది. ఆపరేషన్ చిరుత పేరుతో సంచరించే ప్రాంతాలను గుర్తించిన అటవీశాఖ వర్గాలు బోను ఏర్పాటుచేశారు. అలిపిరి నుండి చెర్లోపల్లికి వెళ్లే మార్గంలో విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఉండటంతో వ్యర్థాలు పడేస్తుండటంతో వాటికోసం చిరుత సంచారం ఉందని అధికారులు కనుగొన్నారు. చిరుతసంచరించిన సమీప ప్రాంతాల్లో పాదముద్రలను గమనించారు. ఈ ప్రాంతంలో మూడు వరకు చిరుతపులులు సంచారం ఉందని పాదముద్రల ఆధారంగా గుర్తించారు. చిరుతపులి కదలికలపై ట్రాఫ్ కెమెరాలుకూడా ఏర్పాటుచేశారు. మొత్తంమీద చిరుత బంధిస్తే జూకు తరలించడమే శరణ్యమని జనం చెబుతున్నారు. తిరుపతి -అలిపిరి సమీప ప్రాంతాలు దట్టమైన శేషాచలం కొండలకు ఆనుకుని ఉండటంతో చిరుత పులులు, ఏనుగులు సంచారం ఉంటుందని అటవీవర్గాల సమాచారం. ఇప్పటికే అలిపిరి నడకమార్గంలో గాలిగోపురంవద్దనుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపు తున్నారు. శేషాచలంలో పలు మార్గాల్లో భక్తులను భయపెడుతున్న చిరుతలు పట్టివేతకు అటవీశాఖ అధికారులు బోనులు తెప్పించి ఏర్పాటుచేయడంతో అవి పట్టుబడే వరకు జనంలో ఆందోళన తప్పదు.

# రౌడీషీటు వ్యాఖ్యలా?

>> న్యాయబద్ధంగా విధులు నిర్వర్తించి శాంతిభద్రతలను కాపాడటానికి నిబద్ధతతో పని చేశారన్నారు. అయితే చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్సీ ఇన్‌చార్జ్ ఎంసి విజయానందరెడ్డి డ్యూటీలో వున్న పోలీసు అధికారులపై వ్యక్తిగత దూషణలు చేయడం, అశ్లీల వ్యాఖ్యలకు పాల్పడటం దురదృష్టమన్నారు. ఘర్షణ సమయంలో ఇన్స్‌పెక్టర్ విద్యుత్ సరఫరాను నిలిపివేశారని ఆరోపణలు చేశారని, అయితే విద్యుత్ అధికారులు ఘర్షణ సమయంలో ఆ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం లేదని స్పష్టం చేశారన్నారు. పోలీసులు రాజ్యాంగబద్ధంగా చట్టానికి లోబడి జరిగిన ఘటనలపై నిష్పక్షపాతంగా కేసులు నమోదు చేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకున్నారన్నారు. చిత్తూరు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలా చట్టబద్ధంగా నిష్పక్షపాతంగా పనిచేస్తోందని, ఇలాంటి తప్పుడు ప్రకటనల ద్వారా పోలీసు వ్యవస్థ మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించవద్దని నాయకులకు వారు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చే తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు వైకాపా నాయకులను కోరారు.

# ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తెలుగువారే

## ఆ ఘనత చంద్రబాబుకే దక్కుతుంది: మానవ వనరుల మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో ఎక్కడ చూసినా తెలుగు వారున్నారంటే ఆ క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్‌లో ఆదివారం ఆయన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రపంచంలో తెలుగు ప్రజలు శాసించేందుకు చంద్రబాబు విజనరీ కారణమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 30 లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని తెలిపారు. ఉపాధి కోసం ప్రపంచవ్యాప్తంగా మనవాళ్లు వెళ్లారని చెప్పారు. సింగపూర్‌లో తెలుగు ప్రజలు ఉన్నా ఆంధ్రపైనే మనసు ఉంటుందని లోకేశ్ వివరించారు. "ఏపీలో రాజకీయాలు, రాష్ట్ర పరిస్థితుల గురించి నా కంటే మీకే బాగా తెలుసు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో సైకో పాలన, విధ్వంస పాలన చూశాం. ఎన్నికల సమయంలో కొందరు దాదాపు 6 నెలలు ఆంధ్రప్రదేశ్ కి వచ్చి కష్టపడ్డారు. రాష్ట్రాన్ని దారిలో పెట్టేందుకు కష్టపడినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. గతంలో చంద్రబాబు అరెస్టైనప్పుడు ఇదంతా మనకు అవసరమా అని బ్రాహ్మణి అడిగింది. అదే సమయంలో హైదరాబాద్‌లో 45,000ల మంది ఐటీ నిపుణులు చంద్రబాబు వెంట ఉంటామని చెప్పారు. ఐటీ నిపుణులు అండగా నిలబడ్డారు. అదే మాకు కొండంత ధైర్యమని లోకేష్ పేర్కొన్నారు. తెలుగు జాతి అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిచేందుకు ఆరోజే కష్టపడాలని నిర్ణయించుకున్నాను. దారి తప్పిన ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సింగపూర్‌ను రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాం. ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందు కెళ్తున్నాం.రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్‌గా నియమించుకున్నామని లోకేశ్ వివరించారు.

దేశంలో తొలి క్వాంటం వ్యాలీని అమరావతికి తీసుకొచ్చాం. ఉభయగోదావరి జిల్లాల్లో పెద్దఎత్తున ఆక్వాను ప్రోత్సహిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఆర్సిలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంటును తీసుకొస్తున్నాం. గత ఐదేళ్లలో నష్టపోయిందంతా వడ్డీతో తిరిగి తీసుకురావాలనేది లక్ష్యమన్నారు. పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నా. ఎన్ఆర్ఐలే మా బ్రాండ్ అంబాసిడర్లు. ప్రపంచంలో 80 శాతం ఉద్యోగాలు ఎంఎస్ఎంఈల ద్వారానే వస్తున్నాయి. పరిశ్రమలకు ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు అందుబాటులో ఉంటుంది. ఆంధ్ర రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులకు ముందుకు రావాలి. పరిశ్రమలకు అండగా నిలబడే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని మంత్రి లోకేశ్ అన్నారు.



# ఎపిలో పెట్టుబడికి ఎవర్సెండై కార్పొరేషన్ ఆసక్తి

## సీఎం చంద్రబాబుతో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ.కె.నాథన్ భేటీ




**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:**మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ. కె. నాథన్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నం లో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై ఛైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది. ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి,ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశంఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రం లోని ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనపైనా ఎవర్సెండై ఛైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నైలోని డీఎల్ఎఫ్ డౌన్ టౌన్ తారామణి ప్రాజెక్టు, గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

## అబ్దుల్ కలాంకు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ అణు, శాస్త్రీయ రంగాలకు దిశానిర్దేశం చేసిన మహా మనిషి, మాజీ రాష్ట్రపతి దివంగత డా. ఏపీజే అబ్దుల్ కలాంకు ఏపీ సీఎం చంద్రబాబు నివాళిని అర్పించారు. వర్ధంతి సందర్భంగా ఆయన మానవతా సేవలను గుండెల్లో నిలుపుకుందాం. ఆయన స్ఫూర్తితో యువతకు కలలు కనడం, వాటిని సాకారం చేసుకోవడం నేర్పిన గొప్ప దార్శనికుడు. సాంకేతికత, విద్య, సమాజ సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన కలాం సేవలు భారతదేశ పురోగతికి మార్గదర్శనం. ఆయన జీవితం మనకు నిస్వార్థ సేవ, అంకిత భావం, దేశభక్తి నిజమైన అర్థాన్ని తెలియజేస్తుంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలాం వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను సాకారం చేద్దామని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

## అబ్దుల్ కలాంకు మాజీ సిఎం జగన్ నివాళి

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** అబ్దుల్ కలాం మాటలు దేశ యువతకు స్ఫూర్తిదాయకమని వైఎస్.జగన్ అన్నారు. ఆదివారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికగా నివాళిని అర్పించారు. క్షిపణి శాస్త్రవేత్త, దార్శనికుడు, నిజమైన దేశభక్తుడు ఏపిజే అబ్దుల్ కలాం. ఆయన మాటలు దేశ యువతకు స్ఫూర్తిదాయకం. దేశ పటిష్టత, అభివృద్ధి కోసం అబ్దుల్ కలాం ఎంతో కృషి చేశారు. ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నా అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఇక ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని వైసిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నేతలు నివాళులర్పించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సహా పలువురు పార్టీ నేతలు హాజరయ్యారు. ఏపీజే అబ్దుల్ కలాంకు వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.

# బాలాజీరిజర్వాయర్‌కు కృష్ణాజలాలు తీసుకువస్తాం

## శ్రీవారి ఆశీస్సులతో 25యేళ్ల చరిత్రలో శ్రీశైలం నుండి కృష్ణాజలాలు విడుదల: మంత్రి రామానాయుడు



**తిరుమల,జూలై27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో 25ఏళ్ల చరిత్రలో మొదటిసారి జూలైనెలో శ్రీశైలంనుండి కృష్ణాజలాలు విడుదల చేశామని రాష్ట్రమంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శ్రీశైలం మల్లన్న చెంత నుండి కృష్ణాజలాలు తీసుకువచ్చి బాలాజీరిజర్వాయర్‌కు నింపుతామన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు తాగునీటి కోరత లేకుండా గోవిందుని చెంతకు తరలిస్తామన్నారు. హంద్రీనీవా ద్వారా 3,850 క్యూసెక్కుల కృష్ణాజలాలను అడవిపల్లి రిజర్వాయర్ నింపి, నీవా కాలువద్వారా భవిష్యత్‌లో తిరుపతికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలంలో అమరావతి, పోలవరం ప్రాజెక్ట్‌లు త్వరితగతిన పూర్తయి. యువతకు లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని గోవిందుడిని వేడుకున్నానన్నారు. గోవిందుని ఆశీస్సులతో గత ఏడాది రాయలసీమలో రిజర్వాయర్లు అన్నీ నిండి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని మంత్రి నిమ్మల తెలిపారు. ఏడుకొండల స్వామి దర్శనానికి వచ్చేలక్షలాదిమంది భక్తులకు అన్నదానంతోబాటు ఇతర అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. తిరుమల ఆధ్యాత్మికతను, పవిత్రతను కాపాడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని మంత్రి నిమ్మల తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలసి తిరుమల ఆలయంలోనికి వచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడుకి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసులు కుటుంబానికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి స్వాగతం పలి కారు. ఆలయం లోపల శ్రీవారి దర్శనం చేయిం చారు. అనంతరం స్వామివారి వేదాశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు మంత్రి నిమ్మల కుటుంబంతో కలసి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు.

# మోడీ పాలనలో నాల్గవ ఆర్థిక శక్తిగా భారత్

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పి.వి,ఎన్.మాధవ్

**కడప కార్పొరేషన్, జూలై 27 ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ అన్నారు. 2028 నాటికి, భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సారథ్యం రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కడప జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఉదయం శివ శివాని స్కూల్ గ్రౌండ్ లో ఆసనాలు చేశారు. అనంతరం వాయుపుత్ర కేఫ్ లో కార్యకర్తలతో ఛాయ్ పే చర్చా కార్యక్రమంలో స్థానిక పరిస్థితులపై చర్చించారు. తొలి గడప దేవుని కడపలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకొని సారథ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సహజ కవి యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, శశి భూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, బీరం సుబ్బారెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బొమ్మన సుబ్బరాయుడు, కార్యకర్తలతో యోగి వేమన, వై జంక్షన్ నుంచి ఆదిత్య ఫంక్షన్ హాల్ వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లారు. విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన దిశగా నా ఆలోచనలు, ప్రణాళికలను కార్యకర్తలతో పంచుకుంటున్నట్లు చెప్పారు. 11 ఏళ్ల మోదీ పాలనలో దేశం భలే శక్తిగా ఎదిగిందని, అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. జాతీయ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. దేశ జిడిపి పెరుగుతుందన్నారు. భారతదేశానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తు లభించింది అన్నారు. దేశ సంస్కృతిని పరిరక్షిస్తుందని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంతో పాటుగా రాయలసీమ జిల్లాలకు కేంద్రం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. కొప్పర్తి పారిశ్రామిక అభివృద్ధికి నిధులు కేటాయించిందన్నారు. కడప ఎయిర్పోర్ట్ సుందరీకరణ, కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రతి గ్రామానికి బిజెపి జెండా వెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో అందరికీ సమున్నత



స్థానం లభిస్తుందని, సాధారణ కార్యకర్తను అయినా నన్ను రాష్ట్ర అధ్యక్షునిగా చేశారన్నారు. కార్యకర్తలు అందరికీ గుర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, శశి భూషణ్ రెడ్డి, నాయకులు లంకా దినకర్, శ్రీనాథ్ రెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చలపతి, బొమ్మన సుబ్బరాయుడు, బాలకృష్ణ యాదవ్, బీరం సుబ్బారెడ్డి, మునగ సతీష్, శాలివాహన, లక్ష్మణరావు, అమర్నాద్ రెడ్డి, పవన్ కుమార్, బొమ్మన విజయ్, సురేంద్ర, ప్రవీణ్, కళ్యాణ్, కృష్ణారెడ్డి, చాగలమర్రి ఓబులేసు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి-4 భారాన్ని ఉద్యోగులపై వేయకండి

### సిఎం చంద్రబాబుకు సిపిఐ(ఎం)విజ్ఞప్తి

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** జీరో పావర్టీ పి -4 భారాన్ని ఉద్యోగులపై వేయకండి అని సిఎం చంద్రబాబుకు సిపిఐ(ఎం)విజ్ఞప్తి చేసింది. దీనికి సంబంధించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత నాలుగైదు మాసాలుగా రాష్ట్రంలో పి-4 పేరుతో పేదరిక నిర్మూలన చేస్తామని సంపన్నులు ముందుకు వచ్చి మార్గదర్శకులుగా నిలబడాలని, పేదవాళ్ళను బంగారు కుటుంబాలుగా చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటున్నారు, అందుకు కార్పొరేట్లు, సంపన్నుల నుండి ఆశించిన స్పందన రాలేదు అని పేర్కొన్నారు. ఇప్పుడు ఆ భారాన్ని ఉద్యోగులపై నెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, టీచర్లందరూ ఒక్కొక్కరు ఐదుగురిని దత్తత తీసుకోవాలని డిఇఒల ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, మరొకవైపు ప్రతి సచివాలయ కార్యదర్శి తప్పనిసరిగా ఇద్దరిని దత్తత తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారని అన్నారు. తాజాగా విజయనగరం జిల్లా సాలూరు మున్సిపాలిటీ విడుదల చేసిన మెమోను దీనితోపాటు జత చేస్తున్నామని తెలి పారు. తక్షణంఈ ప్రతిపాదనను ఉపసంహా రించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు.



## గౌహతిలోని కామాఖ్య ఆలయానికి విచ్చేయండి

### ఆలయ అర్చకులు, టిటిడి ఛైర్మన్ నాయుడుకు ఆహ్వానం

**తిరుమల,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** అస్సాం గౌహతిలోని ప్రసిద్ధకామాఖ్య ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులందుకోవాలని ఆలయ అర్చకులు కోరారు. ఆదివారం ఉదయం తిరుమలకువచ్చిన కామాఖ్య ఆలయ పండితులు దీక్షిత్ ప్రసాద్‌శర్మ, రోహిత్‌భాయ్ రబాడియా టిటిడి ఛైర్మన్‌బిఆర్‌నాయుడును ఉదయం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కామాఖ్య ఆలయ విశేషాలు, తెలిపి ఆలయాన్ని సందర్శించాలని కోరారు.

## కింగ్‌డమ్ చిత్రం విజయవంతం కావాలని వేడుకున్నా

### శ్రీవారిసేవలో చిత్రబృందం

**తిరుమల,జూలై27ప్రభాతవార్తప్రతినిధి:** కింగ్‌డమ్ చిత్రం విజయవంతంగా ప్రదర్శించి ప్రేక్షకుల అబిమానం చూరగొనేలా చూడాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు చిత్రబృందం తెలిపింది. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కింగ్‌డమ్ చిత్రబృందం నటుడు విజయ్‌దేవరకొండ, నటి భాగ్యశ్రీ, నిర్మాత నాగవంశీ తదితరులు ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితుల వేదాశీర్వచనం అందుకున్నారు. ఆలయ అదికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తిరుమల సమాచారం

## శ్రీవారి దర్శనంతో ప్రత్యేక అనుభూతి: గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుమల,జూలై27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతుందని రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. ఆదివారం ఉదయం గవర్నర్ దంపతులు తిరుమలకు చేరుకున్నారు. ఉదయం నైవేద్యవిరామ సమయంలో గవర్నర్ దంపతులు మహద్వారం వద్దకు రావడంతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్వయంగా స్వాగతం పలికారు. ఆలయ ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ అబ్దుల్‌నజీర్ దంపతులు శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గవర్నర్ శ్రీవారిని దర్శించుకుని తిరుగుప్రయాణమయ్యారు. అంతకుముందు ఉదయం శేషాద్రి



ఎక్స్‌ప్రెస్ రైల్లో తిరుపతికి విచ్చేసిన గవర్నర్ జస్టిస్ నజీర్ దంపతులకు తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభంబన్సల్, జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పుష్పగుచ్ఛాలతో సాదర స్వాగతం పలికారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శుభాలు కలుగుతాయి

### సిఎస్ విజయానంద్



**తిరుమల,జూలై27ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలకు శుభాలు కలుగుతాయని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.రాష్ట్రం అన్ని విధాలా అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని తెలిపారు. ఆదివారం ఉదయం సిఎస్ విజయానంద్ దంపతులు విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహూకరించారు. పంచగవ్య ఉత్పత్తులు, డ్రైఫ్లవర్స్‌తో రూపొందించిన శ్రీవారి చిత్రపటాన్ని





## భగవత్ ప్రసాదంగా భావిస్తా

### అన్నప్రసాద వితరణ నిరంతరాయంగా కొనసాగాలి: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుమల,జూలై 27ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుని సన్నిధిలో భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించడం భగవత్ ప్రసాదంగా భావిస్తానని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. టిటిడి నిర్వహిస్తున్న అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని భక్తులందరూ ఉపయోగించుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ పరంపర ఇలాగే కొనసాగుతుండాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులకు సేవచేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రీవారిసేవ చేయడం సంతోషించదగిన విషయమని, అనుసరించదగిన గొప్పశుభపరిణామమన్నారు. అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చును వివిధ రూపాలలో విరాళంగా భక్తులకు సమర్పించడమనేది జీవితంలో లభించిన ఓ పవిత్రమైన అవకాశంగా భావించాలన్నారు. అలాంటి అవకాశం ఉపయోగించుకునేందుకు దాతలైన భక్తులు ఇంకా ముందుకు రావాలని వెంకయ్యనాయుడు కోరారు. అన్నప్రసాదం చాలా రుచిగా, నాణ్యతగా అద్భుతంగా ఉందని అభినందించారు.

ఆదివారం మధ్యాహ్నం తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని వెంకయ్యనాయుడు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి సందర్శించారు. ఇక్కడ శ్రీవారి సేవకులతో ,భక్తులతో ఆప్యాయంగా పలకరించి వారివారి సేవలను అభినందించారు. భక్తులు కూడా అన్నప్రసాదం బావుందని, నాణ్యత మెరుగుపడిందని మాజీ ఉపరాష్ట్రపతికి తెలిపారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు సాదర స్వాగతం



**తిరుమల,జూలై27ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులకోసం ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు సాదర స్వాగతం లభించింది. తిరుమలలో పద్మావతివిశ్రాంతి గృహాల సముదాయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మాజీ ఉపరాష్ట్రపతికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేస్తున్న ఆయన సోమవారం ఉదయం శ్రీవారి ఆశీస్సులందుకోనున్నారు. ఆయన వెంట టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

## భక్తులకు మరింత మెరుగైన సేవలందించడం అభినందనీయం

### టిటిడి ఛైర్మన్‌ను ప్రశంసించిన సిఎస్

**తిరుమల,జూలై27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమల పుణ్యక్షేత్రానికి విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులకు మెరుగైన సేవలందించడం, అన్ని రకాల సేవలు సంతృప్తికరంగా ఉండటం అభినందనీయమని రాష్ట్రప్రభుత్వ సిఎస్ విజయానంద్ తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనానంతరం ఆదివారం ఉదయం క్యాంపు కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును సిఎస్ విజయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరువురి మధ్య టిటిడి చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి భక్తులకు మెరుగైన సేవలందించడం గురించి చర్చించారు. సామాన్య భక్తులకు టిటిడి సేవలు మెరుగుపడటం అభినందనీయమన్నారు. అన్నదానం, లడ్డూ నాణ్యత ఎంతో రుచిగా ఉందన్నారు.





## శ్రీవారి ఆశీస్సులుండాలి: పలువురు ప్రముఖులు

**తిరుమల,జూలై 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, దేవుని దర్శనంతో ఆనందం కలిగిందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం చెన్నై హైకోర్టు సిజె జస్టిస్ మనీంద్ర మోహన్ శ్రీవాస్తవ, తెలంగాణ ఎంఎల్‌సి రవీందర్‌రావు, నిర్మాత నాగవంశీ వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కాని జీవించిన కాలాన్ని బట్టి కాదు.

న-ఎ. బెర్గ్

# ప్రకృతి పరిరక్షణలో వివేకం ఏదీ!

*చలితో వణికిపోయే యు.ఎస్, కెనడా వంటి దేశాల్లో కూడా ఎండలు పెరగడం, వివిధ దేశాల్లో భారీ వర్షాలు ముంచెత్తడం భారతీయ నగరాల్లో తీవ్ర ఉష్ణోగ్రతలు, ఊహించని వరదలు, కరువు పరిస్థితులు ఇలా ఒకదానికొకటి పొంతన లేని పరిస్థితులు నెలకొనడానికి వాతావరణంలోని అవాంఛనీయ పరిణామాలే కారణం. సకల అనర్థాలకు మూలకారణం ప్రకృతి విధ్వంసం. ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించడానికి పదాలు చాలవు. అయితే ఈ వర్ణన కొంతకాలానికి గతచరిత్రలా మిగిలిపోయే ప్రమాదం పొంచి ఉన్నది. మానవ జీవన సౌందర్యం మసకబారే రోజులు ఏర్పడుతున్నాయి. మానవ స్వార్థం మాన వాళికే మృత్యుగీతం ఆలపించే తరుణం ఆసన్నమైనది.*



సుంకవల్లి సత్తిరాజు

ఇటీవల చైనా, దక్షిణ కొరియాల్లో వైఫా తుఫాను సృష్టించిన బీభత్సం గురించి మాటల్లో చెప్పలేం. 150కి. మీటర్ల వేగంతో వీచిన పెనుగాలుల ఉధృతికి వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. భారీ వర్షం వలన జన జీవితాలు కకావికలమైనాయి. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రోడ్డు, రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిన అంతర్జాతీయ నగరం హాంకాంగ్ హడలెత్తిపోయింది. తైవాన్ టైఫూన్ ప్రళయ గర్జనతో ఘోషించింది. వియత్నాం విలయాన్ని చవిచూసింది. పాకిస్థాన్ భారీ వర్షాలతో భీతిల్లింది. పాక్‌లోని పంజాబ్ ప్రాంతంలో భారీ ప్రాణ నష్టం సంభవించింది. ప్రకృతి విలయ తాండవం ఎంతో మంది ప్రాణాలను బలితీసుకుంటున్నది. భువన గగనాలను శాసిస్తున్నామని విర్రవీగే మానవ విజ్ఞానం ప్రకృతి ముందు మోకరిల్లక తప్పడం లేదు. ఎందుకిలా జరుగుతున్నది? ప్రకృతి ప్రకోపానికి కారణమేమిటి? ప్రకృతి సృష్టిస్తున్న విలయానికి అడ్డుకట్ట వేయలేమా? ప్రకృతిని ధ్వంసం చేయడమే ప్రళయానికి కారణమన్న సంగతిని ఎందుకు గుర్తించలేకపోతున్నాం. ప్రకృతిని పరిరక్షించగలిగితేనే ధరిత్రిలో మానవులు సుఖసౌఖ్యాలతో మనుగడ సాగించగలరు. పచ్చదనానికి పాడె కడితే మానవ పయనం కాటికే దారితీస్తుంది. ఈ సత్యాన్ని గ్రహించక తాత్కాలిక సౌకర్యాల కోసం మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవడం ఆత్మహత్యాసదృశం. భవిష్యతరాలకు భద్రమైన సమాజాన్ని అందించాలనే ధ్యేయంతో ప్రతీఏటా జూలై 28వ తేదీని 'ప్రకృతి పరిరక్షణ దినం'గా పాటిస్తున్నాం. పలురకాల కాలుష్య కారకాలతో, వ్యాధులతో, వైరస్‌లతో ప్రపంచం అతలాకుతలమైపోతున్న నేపథ్యంలో 2025వ సంవత్సరం జూలై 28 వ తేదీన జరిగే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవానికి ప్రాధాన్యత పెరిగింది. మన ముందు తరాలు ముందు చూపుతో ప్రకృతి పట్ల శ్రద్ధ చూపేవారు. పంచభూతాలను ఆరాధ్య దైవాలుగా భావించేవారు. ప్రాచీన కాలం నాటి పెద్దల ఆచారాలను మనం అవహేళన చేశాం. మూఢ నమ్మకాలని కొట్టి పడేశాం. వారు ఆచరించి, ఆరాధించిన ప్రతీ పని వెనుక ఒక పరమార్థం దాగి ఉంది. నాటి మన పెద్దల ఆచార వ్యవహారాలు, జీవన విధానం వారి ముందు చూపుకు నిదర్శమని వర్తమాన పరిణామాలను బట్టి అవగతమవుతున్నది. పచ్చదనం పట్ల వారికున్న మక్కువ, నీటి వినియోగంలో పొదుపు, ఆరోగ్య పరిరక్షణకు అవలంభించిన విధానాలు, వనమూలికలతో వైద్యం, మొక్కల పెంపకం, పశు పెంపకం, వివిధ జీవరాశుల మనుగడ పట్ల ఆసక్తి, అందుకు వారు అవలంభించిన విధానం, మనకు తిండినిచ్చిన నేలతల్లిని కృతజ్ఞతాభావంతో ఆరాధించడం, ప్రతీ పర్వదినానికి ఒక అర్థాన్ని సూచించడంలోని లోతైన విశ్లేషణ మానవ జాతి పదికాలాల పాటు సుభిక్షంగా వర్ధిల్లాలనే వారి ఆకాంక్షను వెల్లడిస్తున్నది. ప్రకృతి పట్ల వారు కనబరచిన ఆరాధ్యభావం అనుసరణీయం. నాటి పెద్దల హితోక్తులు నేటికీ శిరోధార్యం. అయితే గత తరాల దార్శనికతను మూఢత్వంగా భావించి, హేళన చేసి, ఆధునికత్వం పేరుతో ప్రకృతిని పరిహసించిన ఫలితాన్ని నేడు మనం అనుభవిస్తున్నాం. ప్రకృతి సిద్ధమైన జీవన విధానాన్ని విస్మరించి, మన జీవితాలను మనమే ఛిన్నాభిన్నం చేసుకుంటున్నాం. అడవులు విధ్వంసమైపోతున్నాయి. త్రాగునీటికి, సాగునీటికి ప్రాంతాల మధ్య విబేధాలు తలెత్తుతున్నాయి. చినుకు పడితే జనారణ్యాలన్నీ సంద్రంలా మారిపోతున్నాయి. భారీవర్షాల వలన జరిగిన నష్టం, వరదల వలన ప్రజలు పడుతున్న అగచాట్లు కేవలం ప్రకృతి ప్రకోపం వలన సంభవించినవిగా మాత్రమే చెప్పడం సత్యదూరం. ఈ ఉత్పాతాలకు మానవ వైఫల్యా





లు చాలా వరకు కారణం. ప్రస్తుతం జనాభా విపరీతంగా పెరిగింది. రెండు వందల సంవత్సరాల క్రితం ప్రపంచ జనాభా కేవలం వంద కోట్లు. వంద సంవత్సరాల క్రితం సుమారు 318 కోట్లు, 2025 నాటికి ప్రపంచ జనాభా 820 కోట్లకు చేరుకున్నది. 'ఇంతింతై వటుడింతై' అన్న మాదిరిగా ఆకాశమే హద్దుగా, భూమ్యాకాశాలను ఆక్రమించే విధంగా పెరిగి పోయిన జనాభా ప్రకృతి విధ్వంసానికి దారి తీసింది. మానవ స్వార్థం పరాకాష్ఠకు చేరుకుంది. మానవ తప్పిదాలే మానవాళికి ముప్పుగా పరిణమించాయి. సహజ వనరులు తరిగిపోతున్నాయి. మానవ అవసరాలు పెరిగిపోతున్నాయి. గాలి, నీరు కలుషితమై పోయింది. పచ్చదనం హరించుకుపోయింది. వాహన కాలుష్యం పెరిగి పోయింది. 'గ్లోబల్ వార్మింగ్' దుష్ఫలితాలను చవిచూస్తున్నాం. పీల్చే గాలిలో, త్రాగే నీటిలో, తినే తిండిలో స్వచ్ఛత లోపించింది. నాణ్యతా ప్రమాణాలు లోపించాయి. ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంచనాకు అందని విధంగా ఉంది. మానవ దురాలోచన దూరదృష్టిని హరించింది. ప్రకృతిని పరిహసించింది. మానవేతర జీవరాశులు అంతర్థానమైపోతున్నాయి. ప్రకృతి సమతుల్యత లోపించింది. అంటువ్యాధులు ప్రబలిపోతున్నాయి. శాస్త్రజ్ఞులకు అంతుబట్టని బ్యాక్టీరియాలు, వైరస్‌లు విజృంభిస్తున్నాయి. ప్రస్తుత మానవ తప్పిదాలు రోగగ్రస్థమైన ప్రపంచాన్ని రాబోవు తరాలకు అందించడమే ధ్యేయంగా అప్రతిహతంగా కొనసాగుతున్నాయి. ప్రకృతిని పరిరక్షించడంలో ఇకనైనా జాప్యం లేకుండా కట్టుదిట్టమైన చర్యలుచేపట్టాలి. రాబోయే మానవ విలయాన్ని ఆపాలి. తరిగిపోతున్న సహజ వనరులను కాపాడాలి. కాలుష్యరహితమైన ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వినియోగించాలి. రసాయనాల వాడకాన్ని తగ్గించగలగాలి. సహజ సిద్ధమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలి. మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యత నివ్వాలి. వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి, పునర్వినియోగానికి అనువైన చర్యలు చేపట్టాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని జీరోస్థాయికి తగ్గించాలి. భూతాపాన్ని తగ్గించడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకత్రాటిపైకి రావాలి. ఈ విషయంలో పారిస్ ఒప్పందాన్ని తు.చ తప్పకుండా అమలు చేయాలి. వాతావరణంలో సంభవించే మార్పుల వలన భవిష్యత్తులో అనేకభౌగోళిక మార్పులు జరిగే అవకాశముంది. చలితో వణికిపోయే యు.ఎస్, కెనడా వంటి దేశాల్లో కూడా ఎండలు పెరగడం, వివిధ దేశాల్లో భారీ వర్షాలు ముంచెత్తడం భారతీయ నగరాల్లో తీవ్ర ఉష్ణోగ్రతలు, ఊహించని వరదలు, కరువు పరిస్థితులు ఇలా ఒకదానికొకటి పొంతన లేని పరిస్థితులు నెలకొనడానికి వాతావరణంలోని అవాంఛనీయ పరిణామాలే కారణం. సకల అనర్థాలకు మూలకారణం ప్రకృతి విధ్వంసం. ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించడానికి పదాలు చాలవు. అయితే ఈ వర్ణన కొంతకాలానికి గతచరిత్రలా మిగిలిపోయే ప్రమాదం పొంచి ఉన్నది. మానవ జీవన సౌందర్యం మసకబారే రోజులు ఏర్పడుతున్నాయి. మానవ స్వార్థం మానవాళికే మృత్యుగీతం ఆలపించే తరుణం ఆసన్నమైనది. పచ్చని ప్రకృతి ఒడిలో పసిపిల్లల వలే ఆనందంతో జీవించే ఆరోగ్యవంతమైన వాతావరణం భువిపై కనుమరుగైపోతుంటే, సహజత్వంలో ఉన్న మాధుర్యాన్ని మరచి, కృత్రిమంగా జీవించే కాలాన్ని ఖరీదు పెట్టి కొనుక్కునే చేటుకాలం దాపురించింది. పండు వెన్నెల్లో పరవసించే కాలం పరిసమాప్తమైనది. ప్రకృతిలో సేద తీరడం మాని, కృత్రిమ, కలుషిత ఆధునిక జీవనవ్యవస్థలో స్వాంతన పొందాలని ఆశిస్తున్నాం. ఇదే మానవ జీవన క్రమంలో మౌనంగా వచ్చి చేరిన మహా విపత్తు. పచ్చదనం హరించబడింది. ప్రకృతి మానవ పరిహాసానికి గురౌతున్నది. ఒకవైపు భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మరోవైపు వాతావరణంలో అవాంఛనీయ పరిణామాలు ఏర్పడుతున్నాయి. గ్రీన్‌హౌస్ వాయువుల ప్రభావంతో సంభవిస్తున్న వాతావరణ మార్పులు అనేక విపత్కర పరిణామాలకు దారి తీస్తున్నాయి. జీవరాశుల మనుగడకు గ్రీన్‌హౌస్ వాయువులు ఎంత ముఖ్యమో, వీటి ప్రభావం అధికమైతే అంతే ప్రమాదం. గ్రీన్‌హౌస్ వాయువులు లేకపోతే భూతల ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీకి పడిపోతాయి. కాబట్టి ఈ వాయువులు తగు పరిమాణంలో ఉండాలి. కాలుష్యాన్ని పెంచే ఇంధనాల వాడకం విపరీతంగా పెరిగిపోతున్నది. మానవ దుశ్చర్యల వలన ప్రకృతి ప్రకోపిస్తున్నది. పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నది. కలుషిత కారకాలతో, అవాంఛనీయ వాతావరణ మార్పులతో భూగ్రహం నిర్జీవంగా మారే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికేమానవ స్వార్థానికి ప్రకృతి చాలావరకు విధ్వంసం కాబడింది. ఇకనైనా మేల్కొని ప్రకృతిపరిరక్షణ చర్యలను వేగవంతంచేయాలి. పచ్చదనాన్ని పెంపొందించాలి. సకల జీవరాశులు ప్రకృతిలో మమేకమై జీవించాలి. ప్రకృతి సమతుల్యత, పరి రక్షణ మీదనే భవిష్య ప్రపంచమనుగడ ఆధారపడి ఉన్నది. •

## 'అమ్మ'తనానికి అమానవీయ సృష్టి!

తెలుగు రాష్ట్రాల్లో విశ్వామిత్ర 'సృష్టి' కి దారులు తెరిచిన కొందరు డాక్టర్ల చేతిలో ఎందరో 'సంతు'ష్టి లేని దంపతులు మోసపోవడం, అదీ అమానవీయ పద్ధతుల ద్వారా కావడం విచారకరం. జుగుప్సాకరం కూడా. ఈ దందా నడిపే వారికి అండదండలుగా అండ, వీర్య కణాలు సేకరించే సంస్థలు కూడా ఇప్పుడు పోలీసుల దర్యాప్తులో ఇరుక్కున్నాయి. సంతానలేమితో సతమతమవుతున్న వారు, శారీరక అనారోగ్యాల రీత్యా ఇక పిల్లలు కనే అవకాశం లేనివారు, దంపతులిద్దరిలో ఎవరి వీర్యమైనా సంతానోత్పత్తికి పనికిరాని సందర్భంగా సరోగసికి పద్ధతిలో పిల్లల్ని కనడం ఈ మధ్యకాలంలో అందరూ ఆహ్వానిస్తున్నదే. కానీ తన భర్త వీర్యకణాల ద్వారా సంతానం కావాలని ఆశించిన ఓ స్త్రీమూర్తి ఆశలు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్ల నిర్వాకంతో భగ్నమయ్యాయి. కానీ ఇంత దారుణంగా తమ దంపతులు కోరుకున్నట్లుగా భర్త వీర్యకణంతో కాకుండా వేరొకరి వీర్యంతో పుట్టిన బిడ్డను సాకాల్సి వచ్చింది. దారుణమేమిటంటే ఒప్పందాన్ని చట్టబద్ధంగా వినియోగించినట్లయితే ఇప్పుడు ఈ సంఘటన బయటకు పొక్కేది కాదు. కానీ బయట ఎక్కడో సేకరించిన పురుషుల వీర్యకణాలను వినియోగించడం, అవి కూడా జన్యుపరంగా క్యాన్సర్ రోగి వీర్య కణాలు కావడమే బెడిసికొట్టింది. రాజస్థాన్‌కు చెందిన సోనియా దంపతులు విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లను నడుపుతున్న నిర్వాహకులను కలిసారు. ఐవిఎఫ్, సరోగసి, ఐయుఐ పద్ధతుల ద్వారా తాము సంతాన సాఫల్యాన్ని కలిగించగలమని విస్తృత ప్రచారం వారికి కలిసొచ్చింది. కానీ తాజాగా వీర్య కణాల మార్పు వారి కొంప తీసింది. ఫెర్టిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో సంప్రదిస్తే ఆమెకు కృత్రిమ పద్ధతిలో సంతానం కలిగించేందుకు ఒప్పందం కుదిరింది. వైద్య పరీక్షలకు మరో 66 వేల రూపాయలు కూడా చెల్లించారు. అనుకున్న 30 లక్షలు సమర్పించాక ఈ ప్రక్రియలో అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. ఆ బిడ్డను సాకుతుండగా అనారోగ్యం, ఆఖరికి చివరకు క్యాన్సర్ సోకిందని తెలియగానే ఆ జంట హతాశులయ్యారు. దంపతులు ఇద్దరి కుటుంబాల్లో క్యాన్సర్ రోగ చరిత్ర లేనందున డిఎన్ఏ పట్టుబడతారు. 'సృష్టి'వారు నిరాకరించారు. ఆపై తమ సందేహం తీర్చుకునేందుకు ఢిల్లీలోని వసంత్ కుంజ్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో డిఎన్ఏ పరీక్షలు చేయించుకోగా అవి సరిపోలేదు. దాంతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై సోనియా దంపతులు హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని సజావుగానే ఉందనుకుంటే సోనియా భర్త వీర్యాన్ని ఎందుకు వినియోగించ లేదు. ఇవన్నీ ఈ కేసును డీల్ చేసిన డాక్టర్లు, కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తేల్చాలి. డబ్బు సంపాదనకు ఇలాంటి మార్గాన్ని ఎంచుకున్న డాక్టర్ను వైద్య వృత్తి క్షమించదు. గతంలో ఇదే డాక్టర్ కొన్ని అక్రమాలతో బయటపడి ఆమె క్లినికల్ లైసెన్స్ రద్దయ్యాయి. మరొకరి పేరిట క్లినిక్ నిర్వహిస్తున్నారని దర్యాప్తులో తేలింది. తమకు అందిన ఫిర్యాదుతో సృష్టి సెంటర్‌ను పోలీసులు, వైద్య, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయగా ఒక్కటొక్కటిగా లోపాలు, పాపాలు బయటపడుతున్నాయి. దాంతో క్లినిక్‌కి అనుమతులు అక్రమాలు వంటి వాటిని పరిశీలించి కేసులు పటిష్ట పరచడానికి నిపుణుల జోక్యం అవసరం ఉంది. ఇటువంటి సంస్థలు ప్రక్రియలు ప్రయోగాలకు చెక్ పెట్టకపోతే మాతృత్వం వెక్కివెక్కి ఏడుస్తుంది. మారుతున్న కాలంలో సంతాన సాఫల్య కేంద్రాలు కొంత వరకు సమర్ధనీయమే. కానీ అనుచిత కార్యక్రమాలను అనుమతించరాదు. దంపతులను దగా చేయడమే కాదు. తీరా బిడ్డను పరిశీలించాక కానీ అసలు విషయం వారు తెలుసుకోలేకపోయారు. పుట్టిన బిడ్డ ముఖ కవళికలు రంగు, హావభావాలు, రంగు, ఆహార్యం, ఆరోగ్య పరిస్థితులు వంటి అంశాలు తల్లిదండ్రులతో పోలనప్పుడు మాత్రమే, మళ్ళీ డిఎన్ఏ పరీక్షల కోసం వెళ్ళడం ఈ ప్రక్రియలో ప్రధానం. ఫెర్టిలిటీ స్కానింగ్ సెంటర్‌లపై ఎన్ని దాడులు జరిపినా, అక్కడ ఐవీఎఫ్‌కు మోస పోయిన వారు నోరెత్తితే తప్ప ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి దాపురిస్తోంది. దగాకోరు ఆలోచనలతో నగరాలలో విచ్చలవిడిగా వెలుస్తున్న ఫెర్టిలిటీ సెంటర్‌లపై వైద్యశాఖ నిరంతర నిఘా ఉండాలి. సరోగసి చట్టబద్ధమే అయినా, వంచనను సహించకూడదు. హైదరాబాద్ జిల్లాలో 49, రంగారెడ్డిలో 40, మేడ్చల్ జిల్లాలో 30 వరకు ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్‌లున్నా మరికొన్ని అనదికారంగా సాగుతున్నాయి. ఐవీఫ్ ద్వారా గర్భధారణ అవసరం అనుకున్న వారికి అత్యాధునిక చికిత్స, నిరంత పర్యవేక్షణ పేరిట 20 నుంచి 30 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తుంటారు. ఈ సరోగసి ఫెర్టిలిటీ సెంటర్ల‌కు అనుబంధంగా స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్న సెంటర్ల నిర్వాకంపై టాస్కోర్స్ దాడులు చేసి ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐవీఎఫ్ సెంటర్లకు స్పెర్మ్ కలెక్ట్ సెంటర్లకు అవినాభావ సంబంధం ఉంటుంది. వీటి రెండిటి మీద వైద్య ఆరోగ్యశాఖ నిఘా తప్పనిసరి. యువకుల వీర్యం కోసం వారికి డబ్బు ఆశ చూపి వారికి పోర్న్ చిత్రాలు చూపిస్తూ వీర్య సేకరణ, అలాగే అండ సేకరణ ఈ సెంటర్‌ల నిత్య విధి. అనుమతిలేని విధానాలు, అక్రమ పద్ధతులను నివారించేందుకు వైద్యారోగ్య శాఖ స్పష్టమైన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ పాపంలో అధికారుల భాగస్వామ్యం కూడా క్షమార్హం కాదు!

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగంలోనే అసలు సమస్య.



రామకృష్ణ పరమహంస

# ఆత్మహత్యలను అదుపు చేయలేమా?

డాక్టర్. వై. సంజీవ కుమార్

రోజు రోజుకు పెరిగిపోతున్న ఆత్మహత్యలు, చిన్న పెద్ద, అనే తారతమ్యం లేకుండా, చదువుకున్న వాళ్లు, చదువు లేని వాళ్లు కూడా ఒక్క క్షణాన్ని విస్మరించి ప్రాణాలను తీసుకుంటున్నారు. ఉన్నతమైన స్థానాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఆత్మహత్యలకు పాలుబడడం అనేది సమాజం విస్తుపోయేలా ఉంది. ఆర్థికభారం అని కొందరు, చదువులలో విజయం సాధించలేదని కొందరు, ప్రేమలో విఫలంఅయ్యామని, కుటుంబ కలహాలు ఇలా అనేకం ఉన్నాయి. కానీ ఎవ్వరికి వాళ్ల ఆ సమస్యల పట్ల నియంత్రణ కోల్పోవడం వాళ్లను వాళ్లు కోల్పోయేలా చేస్తుంది అనడానికి నిదర్శనాలే ఈ ఆత్మహత్యలు. జీవితంలో ప్రతి ఒక్కరు ఎదో ఒక సమస్యతోనే ఉన్నారు. అనేక సమస్యలతో ఉన్నవాళ్లు కూడా నిత్యం జీవితాన్ని నిలుపోవడానికి పోరాటం చేస్తున్నారు. జీవితమంటే అన్ని ఎదురుకొని సాగడమే. అన్నిటిని ఎదుర్కోలేనప్పుడు మానసిక సంఘర్షణ మొదలవుతుంది. సంఘర్షణ మొదలైనప్పుడే నమ్మినవాళ్లతో సమస్యలను పంచుకోవాలి. అప్పుడు మనస్సు బాధ తగ్గుతుంది. చెప్తే ఏమనుకుంటారో అనే ఆలోచనలతో కూడా మనస్సులోని సంఘర్షణలను పంచుకోలేకపోతున్నారు. ప్రాణం ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవాలి. ప్రాణం తీసుకుంటే మీ స్థాయికి మీరు మాయని మచ్చను మిగిల్చినవాళ్ళే అవుతారు. సమాజం కూడా మనిషిని బలహీనపరచడంలో ముందు ఉంటుంది. నెగటివ్‌ను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఎదుటి మనిషిలో మంచిని గ్రహిస్తే ఆ మనిషిలో చెడు ఉన్నాకూడా మంచివైపు మారే అవాకాశం ఉంటుంది. భారతీయ కుటుంబ వ్యవస్థ అంటేనే గొప్పప్రాధాన్యత, గౌరవం. ఆ కుటుంబ వ్యవస్థలో ఆధునికపోకడల వలన ఎవ్వరికి వారే యమునా తీరే అనేలా ఎవ్వరికివాళ్లే గొప్ప అనుకోని జీవిస్తూ నాలుగు గోడల మధ్య ఉండే మనస్పర్థలు, సమస్యలను బాజారుకీ ఈడుస్తున్నారు. అవమానాలను తట్టుకోలేని వాళ్ల బలవర్మణాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రేమ అనేది జీవితంలో ఒక భాగమే అనేవిషయాన్ని యువత మర్చిపోయి జీవితమే ప్రేమ అనే భ్రమలో వెనకముందు ఆలోచించకుండా ఎదుటి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. మరికొందరు వాళ్ల ప్రాణాలు వాళ్లే తీసుకుంటున్నారు. మిమ్మల్ని అల్లారుముద్దుగా పెంచి అహర్నిశలు కష్టపడి వాళ్ళ జీవితాలను పణంగా పెట్టి స్తోమత లేకున్నా మా పిల్లలు మంచి ఉన్నతమైన చదువులు చదవాలి, ఉన్నతంగా ఎదగాలి అని లక్షలకు, లక్షలు ఖర్చుపెట్టి చదివిస్తుంటే మీరు ఇచ్చే బహుమానాలు ఆత్మహతలు, జూదం ఆడటం, వ్యసనాలకు బానిస అవ్వడం. ఒక్క క్షణం ఆలోచిస్తే మీరు ఏమిటి అనేది మిమల్ని ప్రశ్నించుకుంటే తల్లిదండ్రుల గోష అర్థం అవుతుంది. ఉద్యోగం లేదని రాలేదని చనిపోవడం మీచదువును మీరు చంపడమే అవుతుంది. బ్రతకడానికి అనేక మార్గాలు, చదివిన చదువుకు ఉదోగ్యం చేసేవాళ్లు ఎందరో ఉన్నారు. చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగమే కావాలి అని కూర్చుకుంటే మనిషి మనుగడనే ఆగిపోతుంది. చదువు విజ్ఞానం మాత్రమే నేర్పుతుంది. బ్రతుకు బ్రతకాలంటే అనేక మార్గాలు, చిన్నదైనా, పెద్దదైన సిగ్గుపడకుండా చేసుకుంటూ వెళ్తే జీవితంలో ఎప్పుడో ఒకసారి మీ చదువే మీకు మార్గం అవుతుంది. అనాలోచితంగా మీరు తీసుకునే ఆ ఒక్క క్షణం నిర్ణయం మీ జీవితాలనే కాదు, మీ తల్లిదండ్రుల జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయి. మానసిక సంఘర్షణ నివారణకు మార్గాలను అన్వేషించకపోవడమే మనోవ్యాధి పెరిగి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి ఒక్కరు మీవాళ్లు కాదు, విడిపోయే వాళ్ళు ఎవ్వరు మీ వాళ్లు కాదు. జీవితం రైలుబండి లాంటిది, సాగుతూనే ఉంటుంది. వచ్చే వాళ్లు వస్తుంటారు, దిగేవాళ్ళు దిగిపోతున్నారు, ఒక్క క్షణం ఆలోచిస్తే ఆత్మహత్య మూర్ఖపు ఆలోచనల నుంచి బయట పడతారు. చనిపోయి ఏమి సాధించలేరు. బ్రతికి సాధించి చూపండి. అప్పుడే మీ బ్రతుకుకి ఒక అర్థం ఉంటుంది. చిన్న పెద్దా అనే తారతమ్యం లేకుండా ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం కమిటీ వేసి ఆ కమిటీలో అన్ని విభాగాలను చేర్చి ఆత్మహత్యలు చేసుకోవాలనే ఆలోచన వచ్చినవారికి ఈ ప్రణాళిక మార్గం చూపించి పరిష్కారం చేయించేలా ఒక ప్రణాళికను సిద్ధం చేయాలి. దాన్ని వెంటనే అమలులో చూపాలి. •

# ప్రజావాక్కు



### సుప్రీం కోర్టు స్టే ఆర్డర్

జూలై 2006లో ముంబై లోకల్ రైళ్లలో 189 మంది మరణానికి 800మంది గాయాల పాలవడానికి కారణమైన వారిని ప్రత్యేక కోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి 12 మందికి శిక్ష విధించింది. వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా వీరు నిర్దోషులని తీర్పు ఇచ్చింది. మరి ఈ దారుణానికి కారణమైన దోషులెవరు? నేరాలు జరుగుతున్నాయి. సాక్ష్యాలు లేవని కోర్టులు శిక్షలు విధించకపోతే నేరాలు, ఘోరాలు జరుగుతూనే ఉంటాయి. నేరాలను కళ్లతోచూసినా సాక్ష్యం చెప్పడానికి భయపడుతున్నారు. నేరస్తులను తమ్మినిబిమ్మని చేసి శిక్షలు పడకుండా రక్షించే న్యాయవాదులున్నారు. న్యాయమూర్తులు కూడా నేరం చేసిన వారిని గుర్తించినా సాక్ష్యాలు లేక విడిచి పెడుతున్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన స్టే ఆర్డరు ఏ రూపం దాలుస్తుందో వేచి చూడాలి.

- ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనకబడి కుంగిపోతున్నా తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలో కాపు కులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్న తెలగ కులాన్ని బీసీగా గుర్తించడంలేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగకులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఉద్యోగులు సంపాదించలేకపోయారు. అందుకే ఉత్తరాంధ్రలో తెలగకులాన్ని జాగృతం చేయాలి.

- జి. అశోక్ కుమార్, విశాఖపట్నం

### డిఏ బకాయిలు చెల్లించాలి

కరోనా సమయంలో నిలిపివేసిన 18 నెలల డిఏ బకాయిల చెల్లింపువిషయంలో నేషనల్ కౌన్సిల్ఆఫ్ జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ స్టాండింగ్ కమిటీ 63 వ సమావేశంలో ప్రభుత్వం తిరిగి చెల్లించాలి అని వాక్కాణించడం కొంచెం ఆలోచించవలసిన విషయం. ఆసమయంలో కుదేలైన అర్థిక వ్యవస్థ వల్ల ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. అందువల్ల 8వ వేతన సంఘం పూర్తిగా అమలు చేయ డానికి అడిగే హక్కు తప్పకుండా ఉంది.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ఓటీటీ వేదికలపై నిషేధం

సంస్కృతి, మానవీయ విలువలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 25 ఓటీటీ వేదికలపై నిషేధం విధించడం సకాలంలో తీసుకున్న కీలక చర్య. ఉల్లూ, ఎఎల్టీటీ, బిగ్‌షాట్స్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారాలపై అశ్లీల, అసాంస్కృతిక కంటెంట్ యువతను దారితప్పిస్తోంది. దీని ప్రభావంతో వ్యక్తిగతం నుంచి సామాజిక స్థాయిలో నెగటివ్ ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసభ్య కంటెంట్ వల్ల యువతలో అసత్య ఆశలు, మానసిక వక్రీకరణ, బాధ్యత లేని ప్రవర్తన పెరుగుతున్నాయి. బాల్య దశలోనే అసభ్య పదజాలం, అసాంఘిక ప్రవర్తన వ్యాపిస్తోంది. కుటుంబ విభేదాలు, మానసిక దిగజారాలు, నేరప్రవృత్తుల వరకు పరిమితమవుతున్నాయి. ఓటీటీలు, సినిమాలు, సోషల్ మీడియా వేదికలు ప్రజలకు సమర్థవంతమైన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. లాభదోపిడీ కోసమే కొన్నిసంస్థలు అసభ్యతను ప్రధానంగా నిలుపుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రభుత్వ కార్యాలయాలను ఆధునీకరించాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేషన్ డివిజన్ వారు తహసిల్ పౌరసరఫరాల మొదలగు ప్రాథమికపరిపాలన కార్యాలయాలు చాలావరకు అధ్వాన్నస్థితిలో ఉన్నవి. ఈ భవనాలను శుభ్రపరచకపోవడం వలన అత్యంత భయంకర దృశ్యంగా కనిపిస్తుంటాయి. సున్నం రంగులు వేసినట్టు కనిపించడం లేదు. కొన్ని కార్యాలయాలు పై అంతస్తులో ఉండడం వలన స్త్రీలు వయోధికులు మెట్లమార్గం నుండి పోవడంగగనంగా మారుతున్నది. కంప్యూటర్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు ఉపయోగించే కేబుల్స్ కరెంటు వైర్లు వేలాడుతుంటాయి. ప్రభుత్వాలకు ప్రజలకు ప్రధాన వారధులైన ఈ కేంద్రాల ఆలనాపాలన పట్టించుకోకపోవడం శోచనీయమైన అంశం.

- దండంరాజు రాంచందర్ రావు, పాత బోయినపల్లి

### ఉపాధి హామీ కార్యక్రమాలు చేపట్టాలి

భూమి అభివృద్ధి కార్యక్రామాల వల్ల భూమి చదును పనుల వల్ల రైతు కోణంలో ఉపాధిహామీ పని రైతులకు ఉపయోగకరంగా మారుతుంది. బీడు భూమిని సాగులోకి తేవడం వల్ల రైతు భూమి పంటకు యోగ్యంగా మారడం వల్ల రైతు సంపద కూడా పెరుగుతుంది. నీటి వసతి పెరగడంతో ఉపాధి హామీ ద్వారా మిగులు బీడు భూమి సాగులోకి వచ్చింది. ప్రభుత్వం ఇటువంటి పనిని ప్రోత్సహించాలి.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్కూల్ బ్యాగుల మోతకు అంతుండదా!

లకావత్ చిరంజీవి

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులపై మళ్ళీ బ్యాగు భారం మొదలైంది. నర్సరీ పిల్లాడి స్కూల్ బ్యాగు బరువు ఐదు కిలోలు పైన ఉన్నప్పుడు ఐదో తరగతి పిల్లాడి స్కూల్ బ్యాగ్ పుస్తకాల బరువు 12 కిలోలకు తక్కువ ఉండదు. అతి చిన్న వయసులోనే ఇంతా బరువు మోయడం వలన పిల్లలు ఇబ్బందులు పడుతుంటే పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. భావి భారత పౌరులు బడులకు ఆడుతూ.. పాడుతూ వెళ్లాల్సిన పిల్లలను అధిక బరువుతో పుస్తకాల సంచీ వెన్ను వంచుతోంది. దాని ఫలితంగా పట్టుమని 15 ఏళ్ల నిండక ముందే చాలా మంది నడుము, మెడనొప్పి, కండరాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అవసరం ఉన్నా లేకున్నా పుస్తకాలు కొనిపించి పిల్లలపై మోయలేని భారాన్ని పాఠశాలల యాజమాన్యాలు వేస్తున్నారు. ఏళ్ల తరబడి బరువైన బడి సంచుల్ని మోయడం వల్ల యుక్త వయస్సు వచ్చేసరికి భుజాలు, వెన్నెముకకు సంబంధించిన సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో బుక్స్ భారం తగ్గించి విద్యార్థులకు గుణాత్మక నైపుణ్య విద్యను అందించాలని విద్యాహక్కు చట్టం చెప్తున్నప్పటికి ప్రైవేట్ విద్యాసంస్థలు పట్టించుకున్న పాపాన కనిపించడం లేదు. పుస్తకాల భారం తగ్గించాలంటే 2006లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చినప్పటికీ 2020లో స్కూల్ బ్యాగ్‌పాలసీ ద్వారా సూచించినప్పటికీ వాటిని అమలు చేయడం లేదు. విద్యార్థులకు అవసరం ఉన్నా లేకపోయినా వేలాది రూపాయలు వెచ్చించి కిలోల కొద్దీ బరువులను విద్యార్థుల వీపునకు తగిలిస్తున్నారు. పుస్తకాల సంచుల మోతతో పాటు పాఠశాలలో సరియైన సదుపాయాలు లేక పిల్లల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. పోటీ చదువుల పేరిట అటు తల్లిదండ్రులు ఇటు పాఠశాల యాజమాన్యాలు పిల్లలపై పుస్తకాల భారం మోపుతున్నారు. తద్వారా చిన్నారులు విద్యార్థి దశ నుంచి నడుము నొప్పి, కండరాల బలహీనత, మెడ భుజాలు భాగాలలో నొప్పి కలుగుతుంది. అలసటతో బడి నుంచి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి నీరసపడిపోతున్నారు. 10 శాతం బరువు కన్నా ఎక్కువ బరువును మోస్తే పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. చిన్న వయస్సు పిల్లలు ఎక్కువ బరువు మోస్తే వారి వారి శరీరం దెబ్బతినే అవకాశం ఉంది. భుజాలు, మెడ,



నడుము భాగాలలో నొప్పికలుగుతుంది. నీరసంగా అనిపిస్తుంది. విసుగు, తలనొప్పి లాంటి సమస్యలు ఎదురవుతాయి. పిల్లలకు పుస్తకాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించిన విద్యాబోధన ఉండాలి. ఈ విషయంలో పాఠశాల యాజమాన్యాలు, అధికారులు, తల్లిదండ్రులు చొరవ చూపాలని డాక్టర్లు సైతం అభిప్రాయపడుతున్నారు. పిల్లలు మోయాల్సిన బరువు కంటే అధిక బరువు మోస్తే (వెన్నెముక్క ఒకవైపు వంగిపోవడం) వంటి ఇబ్బందులు వస్తాయి. మరో కారణంగా పాదంపై పట్టు మారుతుంది. నడక తీరు పట్టు తప్పుతుంది. తద్వారా పిల్లలు మానసిక సమస్యలు ఎదుర్కొంటారు. బ్యాగును ఒక వైపే తగిలించుకొని నడవడం కారణంగా భుజం, మెడ నొప్పి వస్తుంది. బ్యాగును నడుము కింద వరకు వేలాడుతూ ఉండి నడిస్తే నడుము దెబ్బతినే అవకాశం ఉంటుంది. పిల్లల బ్యాగుల బరువు తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల వీపులు వంగిపోయేలా పుస్తకాల బరువు మోయడం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటుంది. దీని గురించి చాలా సంవత్సరాలుగా చర్చ జరుగుతున్నప్పటికీ, ఇప్పటికీ ఎవరూ పెద్దగా పట్టించుకునే పరిస్థితిలో లేరని చెప్పవచ్చు. 2020 సంవత్సరంలో ప్రభుత్వం ఒక నూతన పాలసీకి శ్రీకారం చుట్టినా అది అమలుకు నోచుకోలేదు. ప్రతి నెల ఒకటవ, మూడవ శనివారం నోబ్యాగ్ డే పద్ధతిని అమలు చేయాలని ఆదేశించినప్పటికీ ఇది ఎక్కడ అమలకు నోచుకున్న దాఖలాలు కనిపించడం లేదు. పాఠశాలలో అవసరం ఉన్న మేరకే పుస్తకాలు వినియోగించాలి. బడి సంచుల బరువు పై విద్యాశాఖ యంత్రాంగం నిరంతర నిఘా, పర్యవేక్షణ కొనసాగాలి. విద్యార్థుల బడి సంచుల బరువులని తనిఖీ చేసే ప్రక్రియతరచూ చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే పాఠశాలల యాజమాన్యాలపై అధికారులు తగిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలి. పిల్లల తల్లిదండ్రుల వైఖరి కూడా వింతగా ఉంటోంది. ఎక్కువ పుస్తకాలు ఇచ్చే పాఠశాల్లోనే చదువు బాగా చెబుతారని వారు నమ్మడంతో పాఠశాల యాజమాన్యం ఇదే అదునుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు విద్యార్థులు అన్ని పుస్తకాలు తీసుకెళ్లకుండా అవసరం మేరకే తీసుకెళ్లేలా పాఠశాలలో చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించేలా ఆయా పాఠశాలలో ర్యాక్స్ ఏర్పాటు చేసి బుక్స్ అన్ని పాఠశాలలో ఉంచుతూ హోంవర్క్ బుక్స్ మాత్రమే ఇంటికి తీసుకెళ్లా చర్యలు చేపడితే విద్యార్థులపై కొంత భారాన్ని తగ్గించవచ్చు. •

# తిరువతిరై వేడుకల్లో ప్రధానిమోడీ ప్రత్యేక పూజలు!



**అరియలూర్ (తమిళనాడు)జూలై 27:** చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ జయంతి సందర్భంగా ఇవాళ తమిళనాడులో తిరువతిరై ఉత్సవం వైభవంగా సాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గంగైకొండ చోళపురం ఆలయంలో జరుగుతున్న ఈ ఉత్సవానికి హాజరయ్యారు. ప్రధాని సాంప్రదాయ దుస్తులైన తెల్లటి ధోతీ, తెల్ల చొక్కా, మెడలో ధరించే అంగవస్త్రంతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలోని స్థానిక పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తమిళనాడులో తన రెండు రోజుల పర్యటన చివరి రోజున ఇవాళ, ప్రధానమంత్రి రాజేంద్ర చోళుడు ఆగ్నేయాసియాకు సముద్ర యాత్ర చేసి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న స్మారక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గంగైకొండ చోళపురం ఆలయ నిర్మాణ ప్రారంభానికి గుర్తుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాజేంద్ర చోళ భారత చరిత్రలో అత్యంత శక్తివంతమైన, దార్శనిక పాలకులలో ఒకరు. అతని నాయకత్వంలో, చోళ సామ్రాజ్యం దక్షిణ ఇంకా ఆగ్నేయాసియా అంతటా విస్తరించింది. తన విజయ యాత్రల తర్వాత గంగైకొండ చోళపురాన్ని సామ్రాజ్య రాజధానిగా స్థాపించాడు. ఆయన అక్కడ నిర్మించిన ఆలయం 250 సంవత్సరాలకు పైగా శైవ భక్తి, స్మారకనిర్మాణం, పరిపాలనా నైపుణ్యానికి ప్రతీకగా ఉంది. ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా నిలుస్తోంది.

ఆలయంలోని శిల్పాలు, చోళ కాంస్యాలు, పురాతన శాసనాలకు ప్రసిద్ధి చెందాయి. ఇందులో భాగంగానే తిరువతిరై పండుగ కూడా గొప్ప తమిళ శైవ భక్తి సంప్రదాయానికి నిదర్శనగా పరిఢవిల్లుతోంది. అంతకుముందు, తమిళనాడులో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తిరుచిరాపల్లి జిల్లాలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానికి ఘన స్వాగతం లభించింది. గంగైకొండ చోళపురం ఆలయానికి వస్తున్న క్రమంలోనూ ప్రధానికి తమిళనాడు ప్రజలు రోడ్ కు ఇరువైపులా నిల్చుని జయ జయ ధ్వానాలు చేశారు.

## నేను మాట్లాడిన తర్వాతే థాయిలాండ్ కాంబోడియా కాల్పుల విరమణ
### డొనాల్డ్ ట్రంప్ వెల్లడి



**వాషింగ్టన్,జూలై 27:** థాయ్‌ల్యాండ్, కంబోడియా నేతలు కాల్పుల విరమణపై చర్చలకు తక్షణమే అంగీకరించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. థాయిలాండ్‌తో యుద్ధాన్ని ఆపడానికి కంబోడియా ప్రధాని హున్ మానెట్‌తో ఫోన్లో మాట్లాడానని తన సోషల్‌మీడియా ట్రూత్‌లో వెల్లడించారు. వారు యుద్ధం కొనసాగిస్తే అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు దెబ్బతింటాయని హెచ్చరించినట్లు చెప్పారు. కాల్పుల విరమణ సహా ఘర్షణ ముగింపు కోసం థాయిలాండ్ తాత్కాలిక ప్రధాని వెచాయాచాయ్‌తోనూ మాట్లాడినట్లు ట్రంప్ చెప్పారు. వెచాయాచాయ్‌తో జరిగిన సంభాషణ చాలా బాగుందని ట్రంప్ తెలిపారు. కంబోడియా లాగే థాయిలాండ్ కూడా తక్షణ కాల్పుల విరమణ, శాంతిని కోరుకుంటుందని తెలిపారు. థాయిలాండ్ కంబోడియా సరిహద్దులో వరుసగా నాలుగు రోజుల పాటు జరిగిన ఘర్షణల వల్ల 33మంది మరణించారు. లక్షా 50 వేల మంది స్వస్థలాలను వదిలి మరో చోటుకి వెళ్లారు. థాయ్‌లాండ్‌కంబోడియా మధ్య కొన్నేళ్లుగా సాగుతున్న సరిహద్దు వివాదం ఇటీవల తీవ్రమైంది. ఈ నేపథ్యంలో ఇరుదేశాలకు చెందిన సైన్యాలు పరస్పరం దాడులుచేసుకుంటున్నాయి. అయితే, సైనికులు, ఆయుధాలను సరిహద్దులకు తరలిస్తూ థాయ్‌లాండ్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని కంబోడియా సైన్యం ఆరోపించింది. యుద్ధ సన్నద్ధతను ప్రదర్శిస్తూ రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరిస్తోందని మండిపడింది. థాయ్‌లాండ్ చర్యలను అంతర్జాతీయ సమాజం ఖండించాలని కోరింది. థాయ్‌లాండ్ మాత్రం భిన్నంగా స్పందించింది. కంబోడియాతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. అయితే సరిహద్దుల్లో దుందుడుకు చర్యలకు కంబోడియా స్వస్తి పలికాలని షరతు విధించింది. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి పాత పాటే పాడారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని విజయవంతంగా ఆపానని మళ్లీ చెప్పారు. కంబోడియా, థాయ్‌లాండ్ మధ్య ఘర్షణ వాతావరణం నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్ మధ్య వాణిజ్యం ఆధారంగా యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు చెబుతూనే వచ్చారు. భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణలో 5 యుద్ధ ఫైటర్ జెట్లు కూలిపోయాయని తెలిపారు. ఈ యుద్ధాన్ని తానే ఆపానని, లేకపోతే అణు యుద్ధంగా మారేదేమో అని అన్నారు.

## ఆస్ట్రేలియాలో మరో భారతీయ విద్యార్థిపై కత్తితో దాడి
### తెగిపడిన చేయి

**కాన్‌బెర్రా, జూలై 27:** ఆస్ట్రేలియాలో భారత సంతతి పౌరులపై వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల ఓ భారత విద్యార్థిపై దుండగులు తీవ్రంగా దాడి చేసిన ఘటన మరవకముందే మరో భారత విద్యార్థిపై కత్తితో దాడి చేసినఘటన వెలుగులోకి వచ్చింది. మెల్‌బోర్న్‌లో ఉంటున్న భారత విద్యార్థి సౌరభ్ ఆనంద్ ఇటీవల ఓ ఫార్మసీ నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలోన దుండగులు అతడిపై కత్తితో దాడి చేసి.. తీవ్రంగా గాయపరిచినట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో సౌరభ్ మెడ, తలకు తీవ్రగాయాలు కాగా.. చేయి తెగిపడింది.

సౌరభ్ ఆనంద్ ఆల్టోనా మెడోస్‌లోని ఓ ఫార్మసీ నుంచి మందులు తీసుకొని ఫోన్‌లో మాట్లాడుతూ ఇంటికి వెళ్తున్నాడు. ఆ సమయంలో ఐదుగురు యువకుల బృందం అతడిపై కత్తితో దాడి చేసింది. వారి సౌరభ్ మెడ నరకడానికి ప్రయత్నించగా.. అతడు తీవ్రంగా ప్రతిఘటించాడు. ఆ సమయంలో అతడి చేతిలోకి కత్తి దూసుకుపోయింది. అనంతరం శరీరంలోని పలుచోట్ల కత్తులతో తీవ్రంగా గాయపరిచి నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని.. తెగిపడిన చేతిని వైద్యులు మళ్లీ అతికించారని పోలీసులు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన ఐదుగురు యువకుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థి చరణ్‌ప్రీత్ సింగ్‌పై దుండగులు దాడికి పాల్పడ్డారు. పదునైన వస్తువులతో కొడుతూ.. అతడిని దూషించారు. ఈ ఘటనలో చరణ్ ముఖం, వెనక భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని స్థానికులు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. జాత్యంహంకారం కారణంగానే భారత విద్యార్థిపై దాడులకు పాల్పడ్డారని పలు మీడియా వర్గాలు వెల్లడించాయి.

## మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట
### ఆరుగురు మృతి, అనేకమందికి గాయాలు



**హరిద్వార్, జూలై 27:** ఉత్తరాఖండ్ హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో తొక్కిసలాట జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు మరణించారు. అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు ఘటనా స్థలికి చేరుకున్నారు. గాయపడిన వారిని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అయితే విద్యుద్‌ఘాతం జరుగుతుందనే పుకారువల్లే తొక్కిసలాటకు దారి తీసిందని అధికారులు తెలిపారు. ఆలయాన్ని కూడా మూసివేసినట్లు చెప్పారు.భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతోనే ఇలాజరిగిందని, సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

అయితే జులై 23వ తేదీన మాస శివరాత్రి జలాభిషేకం తర్వాత, లక్షలాది మంది కన్వర్ యాత్రికులు, సామాన్య ప్రజలు ఇప్పటికీ హరిద్వార్‌కు చేరుకున్నారు. శనీ,ఆదివారాలు కారణంగా పెద్ద సంఖ్యలో విచ్చేశారు. దీంతో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతోనే తొక్కిసలాట జరిగిందని సమాచారం. ఘటనలో గర్హ్వాల్ పోలీస్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ఆరుగురు మరణించినట్లు ధ్రువీకరించారు. దాదాపు 35 మంది గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్పామని ఎస్ఎస్‌పీ ప్రమేంద్ర సింగ్ దోబాల్ వెల్లడించారు. ప్రస్తుతం వారంతా చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. అయితే ఆదివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తొక్కిసలాట జరిగినట్లు సమాచారం అందిందని హరిద్వార్ జిల్లా మేజిస్ట్రేట్ మయూర్ దీక్షిత్ తెలిపారు. దర్యాప్తు తర్వాత మరింత సమాచారం తెలియజేస్తామని అన్నారు. అకస్మాత్తుగా పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడడం వల్ల తొక్కిసలాట జరిగిందని గాయపడిన వారిలో ఓ వ్యక్తి తెలిపారు.

ఆ సమయంలో తాను పడిపోయానని, చేయి విరిగిందని చెప్పారు. ఆలయ ప్రాంగణానికి కేవలం 2025 మెట్ల ముందు భక్తులను అదుపు చేయడానికి ఎవరు లేరని మరో బాధితుడు తెలిపారు. తాను 10-12 మందితో పాటు కింద పడిపోయానని చెప్పారు. మరోవైపు, తొక్కిసలాట కారణంగా ప్రాణనష్టం సంభవించిన నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా స్పందించారు. హరిద్వార్‌లోని మానసా దేవి ఆలయం వద్ద తొక్కిసలాట జరిగినట్లు విచారకరమైన వార్తలు అందాయి. స్థానిక పోలీసుల, ఇతర రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకునిసహాయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నాయి.ఆ విషయంలో నేను నిరంతరం స్థానిక పరిపాలనతో సంప్రదిస్తున్నాను.

పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాను. భక్తులందరి భద్రత కోసం నేను మాతా రాణిని ప్రార్థిస్తున్నానంటూ సీఎం పోస్ట్ చేశారు. ఒక పుకారు కారణంగా మానసాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 6 మంది మరణించారు మరియు అనేక మంది గాయపడ్డారు. దురదృష్టకర ఘటన జరిగింది. మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశించా. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గాయపడిన వారికి సహాయం చేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50వేలు ఎక్స్‌గ్రేషియా అందించనున్నామని చెప్పారు.

## అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో..
## తెలుగు బాలుడు దుర్మరణం!
### సైక్లింగ్‌కు వెళ్లిన బాలుడిని ఢీకొన్న ట్రాలీ ట్రక్కు

**వాషింగ్టన్, జూలై 27:** తొమ్మిదేళ్ల బాలుడు రోడ్డుప్రమాదంలో మృతి చెందడంతో అమెరికాలో ఉంటున్న ఓ తెలుగు కుటుంబంలో విషాదం నెలకొంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా ఈపూరు మండలం ముప్పాళ్లకు చెందిన తుర్లపాటి శ్రీనివాసరావు కుటుంబం అమెరికాలోని మిసోరి రాష్ట్రం జెఫర్‌సర్ సిటీలో ఉంటోంది.

శ్రీనివాసరావు ఈ నెల 24న సాయంత్రం 7 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) తన చిన్నకుమారుడు యత్విక్‌సాయి (9)తో కలిసి సైక్లింగ్‌కు వెళ్లారు. శ్రీనివాసరావు సైకిల్‌పై ముందు వెళుతుండగా.. వెనుక యత్విక్‌సాయి తన స్నేహితులతో కలిసి సైకిల్ తొక్కుతూ వెళుతున్నాడు. ఆ సమయంలో ఓ రోడ్డు మలుపులో చెట్లు అడ్డుగా ఉండటంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు కనిపించలేదు. వేగంగా వచ్చిన ఓ ట్రాలీ ట్రక్కు బాలుడిని ఢీకొట్టి కొంత దూరం ఈడ్చుకెళ్లింది.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యత్విక్ సాయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. శుక్రవారం బాలుడికి అంత్యక్రియలు నిర్వహించారు. ఇక, బాలుడి మృతి సమాచారంతో ముప్పాళ్ల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మనవడి మరణవార్త తెలుసుకున్న నాయనమ్మ విజయ గుండెలవిసెలా రోదిస్తున్న తీరు అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది.

## ఆపరేషన్ సింధూర్‌పై నేటినుంచే లోక్‌సభలో చర్చ

**న్యూఢిల్లీ,జూలై 27:** ఆపరేషన్ సింధూర్‌పై సోమవారం నుంచి చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం కేంద్రం ఏకంగా 16 గంటల సమయం కేటాయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో ఈ చర్చ జరగనుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించనున్నారు. రాజ్యసభలోకూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో ఈనెల 29 నుంచి 9 గంటలపాటు దీనిపై చర్చ జరుపనున్నట్లు వెల్లడించింది. రెండు సభల్లోనూ చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు విపక్షాలు ఎప్పటి నుంచో పట్టుపడుతున్నాయి. భారత్, పాక్ మధ్యతానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదేకామెంట్స్ చేస్తుండటంపై కేంద్ర జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్నికల్లో గణనీయంగా ఓట్లు చీలుస్తాం
### సర్కారు ఏర్పాటు నిర్ణయించేది మేమే...
### జన్‌సురాజ్‌పార్టీ అధినేత ప్రశాంత్‌కిశోర్



**పాట్నా, జూలై 27:** ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో పార్టీల ప్రచార వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరుతెచ్చుకుని కొద్దికాలం క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ పార్టీ జన్ సురాజ్‌పై గట్టి అంచనాలే పెట్టుకున్నారు. తాజాగా ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ జన్ సురాజ్‌ను ఓట్లను చీల్చే పార్టీగా అభివర్ణించారు. కానీ ఇందులో ఒక ట్విస్ట్ కూడా ఉంటుందన్నారు. జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం అంతిమంగా ఎన్నికల్లో గెలుస్తాం అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. తమ పార్టీ రాష్ట్ర రాజకీయ డైనమిక్స్‌లో గణనీయంగా మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. జన్ సురాజ్ ప్రభావంతో చిన్న పార్టీల వర్కర్లు, సపోర్ట్ బేస్ ఇప్పటికే తమ క్యాంపులోకి వచ్చేసిందని, చిన్న పార్టీలు ఉనికి కోల్పోయినందున వాటి గురించి ప్రజలు చర్చించుకోవడం మానేశారని అన్నారు. ప్రస్తుతం బీహార్‌లో రాజకీయ సంభాషణలన్నీ ఆర్జేడీ సారథ్యంలోని కూటమి, బిజెపి,జేడీయూ కూటమి, జన్ సురాజ్ చుట్టూనే నడుస్తున్నాయని తెలిపారు. రెండో దెబ్బ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జేడీయూపై పడుతుందని, జేడీయూ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు పెద్ద సంఖ్యలో జన్ సురాజ్ వైపు మళ్లుతున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. జన్ సురాజ్ ఊపు ఇదేవిధంగా కొనసాగితే మూడో దెబ్బ బిజెపిపై పడుతుందని అన్నారు. రెండు రకాల బిజెపి మద్దతుదారులు జన్‌సురాజ్ వైపు మొగ్గు చూపుతున్నారని, నాయకత్వంపైన, లోకల్ స్థాయిలో పనితీరుపై భ్రమలు తొలగిపోయిన వారు, పైస్థాయిలో మోడీ బాగా పనిచేస్తున్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో వైవిధ్యం కోరుకుంటున్న వారు ఈ జాబితాలోకి వస్తారని చెప్పారు.

ముస్లిం ఓటు బ్యాంకు సంప్రదాయంగా లాలూ ఆర్జేడీకి విధేయంగా ఉంటుందని, 30 ఏళ్లుగా ఇదే జరుగుతోందని, అయితే వారంతా ఇప్పుడు తమ వైపు మళ్లే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ తీసుకువచ్చిన జన్ సురాజ్ ఉద్యమం రాష్ట్ర ప్రజలను ఆకర్షించిందనే చెప్పాలి. అయితే, ఇదంతా ఓట్లుగా మార్చుకోగలదా అనే ప్రశ్న కూడా ఉంది. ప్రశాంత్ కిషోర్ నిజాయితీ, అట్టడుగు స్థాయి నుంచి చేపడుతున్న ప్రచారం బీహార్ రాజకీయాలపై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ కూడా జరుగుతోంది. ఆర్జేడీ సారథ్యంలోని మహాఘట్‌బంధన్, ఎన్డీయే కూటమి మధ్య పొత్తులు ఖరారై పోటీ రెండు కూటముల మధ్యే ఉంటుందని అనుకుంటున్న తరుణంలో జన్ సురాజ్ తెరపైకి వచ్చింది. దీంతో ప్రధాన పార్టీల సంప్రదాయ ఓట్ బ్యాంకును ఆ పార్టీ ఏమేరకు గండికొట్టనుందనేది ఆసక్తికరంగా మారుతోంది.

## మహిళల పథకంలో మగాళ్లూ లబ్దిదారులే!
### ఫోర్‌వీలర్ యజమానులు కూడా..
### కోట్లల్లో స్కీం సొమ్ముకొల్లగొట్టిన ఘనాపాటీలు
### ఆటకట్టించిన మహిళా శిశుసంక్షేమశాఖ



**భోపాల్,జూలై 27:** మహిళలకోసం ప్రవేశపెట్టిన పథకంలో లబ్దిదారులుగా మగరాయుళ్లు చేరిపోయారు. పథకం ప్రారంభించిన తర్వాత ఇప్పటివరకూ రూ.21.44కోట్ల నగదు వీరి ఖాతాల్లోకి బదలీఅయింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థను తప్పుదారి పట్టించి మహిళలుగా తమ పేర్లనమోదుచేసుకున్నారు. సుమారుగా పది నెలల తర్వాతకానీ అధికారులు ఈ విషయం గుర్తించలేదు. వెంటనే పసిగట్టి అధికారులు వీరిపేర్లను తొలగించారు. కొన్ని కుటుంబాల్లో ముగ్గురుకూడా రిజిస్టర్ అయ్యారు. దీనివల్ల ప్రభుత్వానికి 1196 కోట్ల నష్టం వాటిల్లింది. గరిష్టపరిమితి వయసు 65 ఏళ్లుగాపెట్టినా అంతకుపైబడిన 2.87 లక్షలమంది మహిళలకు లబ్దిచేకూరినట్లు తేల్చారు. దీనివల్ల మరో 431.7 కోట్ల నష్టం వాటిల్లుతోంది. ఫోర్‌వీలర్ ఉన్న 1.62 లక్షలమంది మహిళలు కూడా లబ్దిదారుల్లో ఉన్నారు. వీరిపై సమగ్ర దర్యాప్తు చేస్తామని డిప్యూటి సిఎం అజిత్‌పవార్ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి సర్కారుప్రవేశపెట్టిన ఈ పథకం వల్లనే బిజెపి భారీ విజయం సాధించింది. అంతేకాకుండా ఈపథకం ఓటుబ్యాంకును పెంచింది. దీనితో తక్కువ ఆదాయం కలిగిన మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం 'లడ్కీ బెహన్ యోజన' స్కీమ్ ప్రవేశపెట్టినప్పటినుంచి ఇప్పటికీ కొనసాగుతోంది.

ఈపథకం కింద అర్హులైన మహిళలకు నెలకు 1500 రూపాయలు అందిస్తోంది. 21 నుంచి 65 సంవత్సరాల వయసు కలిగిన వారికి ఆర్థిక సాయం చేస్తోంది. మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలోకి రావడానికి ఈ పథకం కూడా ఓ కారణం. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం కారణంగా ప్రభుత్వం విమర్శల పాలు అవుతోంది. ప్రభుత్వం మీద ఏకంగా భారీగా ఆర్థిక భారం పడుతోంది. లడ్కీ బెహన్ యోజన కింద ప్రభుత్వం 24.1 మిలియన్ మంది అర్హులైన ఆడవారికి వారికి 3,700 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. గత సంవత్సరం 1,640 కోట్లు ఖర్చు అయ్యాయి. అయితే, 24.1 మిలియన్లలో ఐదు లక్షల మంది అనర్హుల్ని ప్రభుత్వం గుర్తించింది. సాధారణంగా ఇంట్లో ఒక మహిళ ఉంటే 1500 రూపాయలు వస్తాయి. అదే ఇద్దరు ఉంటే 3000 వేలు వస్తాయి. ఇలా ఎంత మంది ఉంటే అన్ని 1500 రూపాయలు వస్తాయి.

ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది ఆడవాళ్లు ఉండటం వల్ల అదనంగా 1,196 కోట్ల రూపాయలు ఖర్చయింది. అయితే మహిళలకోసం ప్రవేశపెట్టిన ఈ స్కీముకు మగాళ్లు కూడా అప్లై చేసుకున్నారు. ఫేక్ ఐడీలు సృష్టించి పథకానికి అర్హత పొందారు. దాదాపు 14,298 మంది మగాళ్లు ఫేక్ గుర్తింపుతో ఈ పథకం కింద ఆర్థికసాయం పొందారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 10 నెలల పాటు ప్రతీ నెలా 1500 రూపాయలు పొందారు. వీరి కారణంగా ప్రభుత్వానికి 21.44 కోట్లు అదనంగా ఖర్చు అయింది. పది నెలల తర్వాత 'ది ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్' ఆ 14 వేల మంది గుట్టురట్టయింది. వారిని పథకం నుంచి తొలగించారు.

## రాజ్యాంగ హక్కులపై పౌరులకు అవగాహన కల్పించాలి
### సిజెఐ బిఆర్ గవాయ్

**శ్రీనగర్, జూలై 27:** హక్కులపై అవగాహన లేకపోతే ఎటువంటి ఉపయోగం లేదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పేర్కొన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశంలో సిజెఐ ప్రసంగిస్తూ.. దేశంలోని పౌరులకు రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కులపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

గతంలో ఉన్నట్లుగా ఎటువంటి విభేదాలు లేకుండా అన్నివర్గాలు సామరస్యంగా జీవించే పాత కాశ్మీర్‌ను పునరుద్ధరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గత 35 యేళ్లుగా కాశ్మీర్‌లోని పరిస్థితుల్లో చాలా మార్పులు, లోపాలు తలెత్తాయని.. వాటిని తొలగించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని న్యాయవాదులకు సూచించారు. ఎటువంటి సవాళ్ల ఎదురైనప్పటికీ వెనకడుగు వేయొద్దని పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### పాఠ్యాంశంగా ఆపరేషన్ సిందూర్




**న్యూఢిల్లీ,జూలై 27:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను స్కూల్ పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతంలోనే ప్రకటించారు. తాజాగా ఈ విషయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సిఇఆర్‌టి)' స్పందించింది. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఆపరేషన్ సిందూర్‌ను సిలబస్‌లో చేర్చుతున్నట్లు ఎన్‌సిఇఆర్టీ తెలిపింది. పిల్లలకు జాతీయ భద్రత, సైనిక వ్యూహం, దౌత్యం ప్రాముఖ్యతను బోధించడమే ఈ నిర్ణయం వెనకున్న లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం ఎన్‌సిఇఆర్టీ ప్రత్యేక మాడ్యూల్‌ను సిద్ధం చేసింది. ఈ మాడ్యూల్ రెండు భాగాలుగా విభజిస్తారు. ఒకటి 3-8 తరగతుల విద్యార్థుల కోసం, మరొకటి 9 నుంచి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందిస్తారు. ఆదిత్య ఎల్1 చంద్రయాన్ అంతరిక్ష మిషన్‌లు, ఇటీవల శుభాన్షు శుక్లా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)'కు వెళ్లిన అంశాలను కొత్త సిలబస్‌లో చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు.

### పాఠశాల భవనం పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

**అహ్మదాబాద్, జులై 27:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని నవరంగ్‌పురా ప్రాంతంలోని సోమ్ లలిత్ ప్రైవేట్ స్కూల్‌లో ఒక విద్యార్థిని హటాత్తుగా స్కూలుభవనం 4వ అంతస్తుపైనుంచి పడి చనిపోవడం కలకలం రేపింది. పాఠశాలలోని సిసిటివి ఫుటేజ్ ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ వీడియో.. విద్యార్థిని నాలుగో అంతస్తు లాబీలో కీ రింగ్ చేతి వేలితో తిప్పుతూ నడుచుకుంటూ వెళ్లడం కనిపిస్తోంది. ఆ తర్వాత అకస్మాత్తుగా విద్యార్థిని రైలింగ్‌పైకి ఎక్కి కిందకి దూకేసింది. గమనించిన తోటి విద్యార్థులు పరుగున బాలికను పట్టుకునేందుకు వచ్చారు. కానీ అప్పటికే ఆలస్యమైంది. పై నుంచి దూకడంతో విద్యార్థిని తలకు బలమైన గాయం తగిలింది. చేతులు, కాళ్ళ ఎముకలు విరిగిపోయాయి. వెంటనే స్కూల్ యాజమన్యం బాలికను సమీపంలోని నిధి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతున్న బాలికను ఆమె తల్లిదండ్రులు తల్తేజ్‌లోని మరొక ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ బాలిక మరణించింది.

### భర్తప్రాణం తీసిన వివాహేతర సంబంధం!

**పాట్నా,జూలై 27:** బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ముఫాసిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లగునియా రఘుకాంత్ గ్రామంలో 30 ఏళ్ల సోను కుమార్ తన ఇంట్లో రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్నాడు. అతడి భార్య స్మితా ఝూనే ఈ హత్య చేసిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా అనుమానంతో స్మితను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. సోను తండ్రి టుంటున్ ఝా మీడియాతో మాట్లాడుతూ సోను, స్మితలకు ఆరేళ్ల క్రితం వివాహం జరిగిందని, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. అదే గ్రామానికి చెందిన హరిఓమ్ కుమార్ పిల్లలకు ట్యూషన్ చెప్పడానికి వారి ఇంటికి వచ్చేవాడని, తన భార్య ట్యూటర్‌తో అభ్యంతరకర స్థితిలో ఉండగా చూసినట్టు నా కొడుకు చెప్పాడని టుంటున్ ఝా పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత కొంతకాలం ట్యూటర్ రావడం మానేసినట్టు తెలిసింది. అయితే, సోను అన్నయ్య పిల్లలకు ట్యూషన్ చెప్పడానికి ట్యూటర్ తిరిగి రావడంతో మళ్లీ ఆ దంపతుల మధ్య కలతలు మొదలయ్యాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

### చిన్నస్వామి తొక్కిసలాటలో చిన్నారి ఆభరణాలు మిస్!

**బెంగళూరు,జూలై 27:** ఆర్సీబీ ఐపీఎల్ 2025 టైటిల్ విజయోత్సవాల సందర్భంగా జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 13 ఏళ్ల బాలిక దివ్యాంశి మృతదేహం నుంచి రూ. లక్ష విలువైన ఆభరణాలు చోరీకి గురైనట్టు ఆమె తల్లి ఆరోపించింది. దివ్యాంశి తల్లి అశ్విని శివకుమార్ (35) కమర్షియల్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశారు. అశ్విని శివకుమార్ ఫిర్యాదు ప్రకారం జూన్ 4 సాయంత్రం దివ్యాంశి మృతదేహాన్ని బౌరింగ్ అండ్ లేడీ కర్జన్ ఆస్పత్రి మార్చురీకి తరలించినప్పుడు ఆమె శరీరంపై 6 గ్రాముల బంగారు చెవిపోగులు, 56 గ్రాముల బంగారు గొలుసు ఉన్నాయి. అయితే, శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించినప్పుడు ఈ ఆభరణాలు పూర్తిగా మాయమయ్యాయి.

28-7Pg6exHMNWJQE.qxd:28-7Pg6exHMNWJQE.qxd 1/1/02 8:17 AM Page 1



# ఎల్ఆర్ఎస్‌కు మార్గదర్శకాలు జారీ

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అనుమతులు తీసుకోకుండా వేసిన లే అవుట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ) మినహా ఇతర పుర,నగరపాలక సంస్థలు,పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో వేసిన అనధికార లేఅవుట్లకు ఈ పథకం వర్తించనుంది. ఈమేరకు మార్గదర్శకాలు పేర్కొంటూ పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులిచ్చారు. ఈ ఏడాది జూన్ 30కి ముందు వేసిన లే అవుట్లను ఈ పథకం క్రింద క్రమబద్ధీకరించనున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 వేల ఎకరాల్లో వేసిన లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి సంబంధించిన పోర్టల్ ఆగస్టు ఒకటో తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. 2014-19లో అప్పటి తెదేపా ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్‌లో నిర్ధేశించిన బేసిక్ ధరలనే ఇప్పుడు కూడ నిర్ణయించారు. నిర్ధేశించిన విలువను స్థానిక సబ్ రిజిస్ట్రార్ ధరలతో పోలుస్తారు.

ఒకవేళ నిర్ధేశించిన ధర ఎక్కువగా ఉంటే సబ్ రిజిస్ట్రార్ విలువను పరిగణనలోకి తీసుకుంటారు. తక్కువగా ఉంటే ఎల్ఆర్ఎస్‌లో నిర్ణయించిన ధర వసూలు చేస్తారు.




# కాణిపాకం ఆలయానికి రూ.3 లక్షలు విరాళం

**కాణిపాకం, జులై 27 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఇద్దరు భక్తులు 3 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు దేవస్థానంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన కృష్ణమోహన్, పార్థసారధి నాయుడులు 2,01,116 రూపాయలను డిడి రూపలో విరాళంగా అందజేశారు.

అలాగే బెంగళూరుకు చెందిన పుష్పలత, శివప్రసాద్ దంపతులు శ్రీ సిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు 1,00,016 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తంను దాతలు కుటుంబసభ్యులతో కలిసి ఆలయ సూపరిటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీలకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియుఏ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు

# ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగులు

## ఘనంగా 3వ గ్రాడ్యుయేషన్ డే, ముఖ్య అతిథులుగా హాజరైన జెఎన్‌టియుఏ ప్రొఫెసర్లు కె.హేమచంద్రారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి

**శింగనమల, జులై 27 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం 3వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమానికి జెఎన్‌టియు మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్రమాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు కె.హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ వి.వేణుగోపాల్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డిలు హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు.

**ఉన్ననత లక్ష్యాలవైపు నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి : ప్రొ.హేమచంద్రారెడ్డి :** 2008లో స్థాపితమైన ఎస్ఆర్ ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోందని ప్రొ.హేమచంద్రారెడ్డి అన్నారు. విద్య నాణ్యత ప్రమాణాలతో అందిస్తూ జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరమన్నారు. ఈ సారి గ్రాడు య్యేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టిసిఎస్ కంపెనీలో 165 మందికి 4 నుంచి 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలు లభించాయన్నారు. జెఎన్‌టియు ప్రొఫెసర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ..పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యా రంగంలోనూ, ఉద్యోగాల కల్పనలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా.రంజిత్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై సిఎస్‌కు వినతి




సమావేశంలో ప్రసంగిస్తున్న కెఆర్ సూర్యనారాయణ

**విజయవాడ, జూలై 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు సంబంధించి వినతిపత్రాని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు సమర్పించారు. జూన్5న జరిగిన ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో ఎన్నికైన కార్యవర్గసభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు ఆదివారం విజయవాడలో సమావేశమై ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించి, ప్రధాన అంశాలపై వినతిని అందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు కెఆర్ సూర్యనారాయణ మాట్లాడుతూ టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖలో పాలిటెక్నిక్ శాఖలో పనిచేసే టీచింగ్, అండ్ అకాడమిక్ స్టాఫ్ ఉద్యోగులకు ఏఐసిటిఇ నిబంధనల మేరకు 2016 పేస్కేల్స్‌ను అమలు చేసిన వేతన బకాయిలు ప్రభుత్వంలో పెండింగ్ వున్న రు.191.13 కోట్లు తక్షణం విడుదల చేయాలని కోరారు. ఏఐఐఎంఎస్ మంగళగిరిలో ఈహెచ్ఎస్ పథకం కింద ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సదుపాయం కోసం ప్రత్యేక ఏర్పాటు చేసేలా సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వం తరపను మాట్లాడాలని కోరారు. ఏపిలో గుర్తింపు సంఘాల వ్యవస్థను క్రమబద్ధీకరించి రెండేళ్ళకోసారి ఎన్నికలు నిర్వహించటం, అందుకోసం ఏపి సివిల్ సర్వీస్ జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్ సభ్యులైన ప్రభుత్వ ప్రతినిధులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులతో ఒక జాయింట్ వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర స్థాయి సివిల సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సెల్ గత కొన్నేళ్ళుగా జరగలేదని త్వరలో ఏర్పాటు చేయాలని కోరామని దీనికి సానుకూల స్పందన లభించిందన్నారు. కార్యక్రమం లో సంఘ ప్రధాన కార్యదర్శి ఎం రమేష్‌కుమార్, సహ అధ్యక్షులు బి సుగున, ఉపాధ్యక్షులు కె రాజ్‌కుమార్, ఎన్ లక్ష్మీపతి, తదితర నేతలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత చాముండేశ్వరి సీ ఫుడ్స్ జట్టు

**కోవూరు (నెల్లూరు), జూలై 27, ప్రభాతవార్త :** కోవూరులో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గంగపట్నంకు చెందిన చాముండేశ్వరి సీ ఫుడ్స్ జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం పొందిన ఈ జట్టుకు రూ.20,116 లతో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. బాపట్ల జిల్లాకు చెందిన నలమోతు గోపీకృష్ణ జట్టు ద్వితీయ స్థానం, మినగల్లు గ్రామానికి చెందిన మోచర్ల పార్థు ఎడ్ల జట్టు తృతీయ స్థానం, సౌత్ మోపూరు, మోపూరమ్మ తల్లి ఎడ్ల జట్టు నాల్గవ స్థానం, అల్లూరుకు చెందిన జరుగుమల్లి మోహన్‌కు చెందిన ఎడ్ల జట్టు ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఊహించని రీతిలో ప్రేక్షకులు హాజరుకావటంతో నిర్వాహక కమిటీ సభ్యులు ఎం. ప్రేమ్‌కుమార్, బాబు, టి. శ్రీనివాసులు సురేష్, ఆనందంతో పొంగిపోయారు.

## రైల్వేకోడూరు నియోజక వర్గానికి

# సోమశిల వెనుక జలాలు అందించాలి

## మంత్రి నిమ్మలతో కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి




మంగంపేట సుపరిపాలలో తొలి అడుగులో పాల్గొన్న మంత్రి రామానాయుడు, కూడా చైర్మన్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్, రూపానంద రెడ్డి నివాసంలో మంత్రి

**రాజంపేట, జూలై 27 ప్రభాతవార్త:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా లేదని, వర్షాధారంతోనే నీటి వనరులు నిండాల్సిన పరిస్థితి ఉందని, నియోజకవర్గంలోనే ఉన్న సోమశిల వెనుక జలాలు నియోజకవర్గానికి మళ్లించి సస్యశ్యామలం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రైల్వేకోడూరు టిడిపి ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముఖరూపానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మంత్రి రైల్వేకోడూరు నియోజవర్గంలో పర్యటించారు. ఓబులవారిపల్లి మండలం మంగంపేటలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడుకి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , సతీమణి ముక్కా వరలక్ష్మి ఎమ్మెల్యే అరవ శ్రీనివాసులు, డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాష్, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి రూపానంద్ రెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో గజమాలలు వేసి, ఘనంగా స్వాగతం పలికారు. ఈసం దర్భంగా మంత్రితో రూపానంద రెడ్డి మాట్లా డుతూ సోమశిల వెనుక జలాలు పెనగలూరు మండలంలో నిల్వ ఉంటాయని తెలిపారు. వెనుక జలాలను ఎత్తిపోతల పథకం ద్వారా నియోజ కవర్గ వ్యాప్తంగా చెరువులకు ఇచ్చినట్లయితే సాగునీటి సమస్య లేకుండా పోతుందని మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. మంగంపేటలో ఇంటింటికి వెళ్లి ప్రజ లను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. వారి సమస్యలు తెలుసుకుని, గతంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల స్పందనను తెలుసు కున్నారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, ఇది ప్రజలు కూటమి పై చూపుతున్న నమ్మకాన్ని నిలుపుకునేందుకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడమే మా బాధ్యత అని పేర్కొన్నారు.ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమ, ఆదరణే మాకు బలమని, ఈ రోజు మీరు ఇచ్చిన గౌరవం మా బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల మధ్యకి వచ్చి, ప్రతి ఇంటిలోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే మా లక్ష్యమన్నారు. ఓబులవారిపల్లె మండలం సందర్భంగా నివాసానికి మంత్రి చేరుకున్నారు.

ఈ సందర్భంగా ముక్కవారిపల్లి నివాసనికి వచ్చిన మంత్రి రామానాయుడుకి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి,ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. మంత్రి వెంట పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, గునిపాటి చేంద్రా యుడు, అనమలగుండం చంద్రమోహన్,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వరరాజు, చరణ్, పలువురు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో మార్పు ఏది?

## రాష్ట్రంలో అప్పులు అధికం అభివృద్ధి శూన్యం

## పోలవరాన్ని 45.72 మీటర్ల ఎత్తు పెంచాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం, జూలై 27 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్‌లో మార్పు కనిపించడం లేదని, ఏపీ రాష్ట్రంలో అప్పుల అధికం అవుతున్నాయని అభివృద్ధి శూన్యం అని, పోలవరం ఎత్తు పెంచకపోతే రాయలసీమ, ఉత్తరాంధ్రకు అన్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. కూటమి నేతలు ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పారని ఇప్పుడు మళ్లీ అమలు చేయడంలో అర్థం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్‌తో కలసి కె.రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధానమంత్రిని, హోం మంత్రి ఫైనాన్స్ మంత్రులను కలిసి అర్జీలు ఇచ్చేందుకే కాలం సరిపోతుందన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలన ఎటువంటి మార్పు లేదని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఏ విధంగా పరిపాలించాడో అదే విధానాలను అవలంబిస్తున్నారన్నారని ఆరోపించారు. విభజన హామీలు, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కడప స్టీల్ ప్లాంట్‌ల గురించి వీటిపై ఏమీ మాట్లాడడం లేదన్నారు. వైసీపీ హయాంలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి జిందాల్ అంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు జిందాల్ అంటున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పక్కాగా ప్రవేట్ వారికి అప్పగిస్తుంటే దానిని ఆపలేకపోతున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 4 వేలు మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడంతోపాటు 1,400 మంది పర్మినెంట్ కార్మికులకు వీఆర్ఎస్ ఇచ్చి పంపించడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 45.72 మీటర్ల ఎత్తు నిర్మాణం జరిగితేనే పూర్తిస్థాయిలో నీటిని వినియోగించడం జరుగుతుందన్నారు. తద్వారా ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకు నీరు అందించడం వీలుంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఒక సంవత్సర కాలంలో రూ.1.50లక్షల కోట్లు అప్పులు చేయడం జరిగిందన్నారు. ఒక అమరావతి రాజధాని నిర్మాణం కోసం 31వేల కోట్లు అప్పు చేశారని మరో రూ.31వేల కోట్లు అప్పులు తేవడానికి సిద్ధమ య్యారన్నారు. సింగపూర్ ఢిల్లీ పర్యటనలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారా లేక అప్పుల్లోకి తీసుకు పోతున్నారో విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. అధికారంలోకి రాక ముందు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగల గొట్టాలని చెప్పిన పెద్దమనిషి అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగిస్తున్నారని దుయ్యబట్టారు. మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు గత ప్రభుత్వం దోపిడీ చేశారని కూటమి ప్రభుత్వం చెబుతున్నారు.12 మందిపై కేసులు పెట్టారు. అరెస్టు చేసిన వారిపై నిజాలను నిగ్గు తేల్చకుండా సిట్, కేంద్ర దర్యాప్తు సంస్థల పేరుతో కాలగర్భంలో కలిపేస్తారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. నిజాలను నిగ్గు తేల్చి ప్రజా ధనాన్ని రికవరీ చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, జిల్లా సిపిఐకార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, అనంతపురం నగరసిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు పాల్గొన్నారు.

# పార్వతమ్మ మరణం పార్టీకి తీరని లోటు

## సంస్మరణ సభలో వక్తలు

**అనంతపురం, జులై 27 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలో హెచ్ఎల్‌సి కెనాల్ వద్ద ఉన్న వీకే మెమోరియల్ హాల్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ మాజీ శాసనసభ్యులు వికే ఆదినారాయణ రెడ్డి సతీమణి వీకే పార్వతమ్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో గుర్తుండిపోయే నాయకులు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్, నీలం రాజశేఖరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, వి.కె.ఆదినారాయణ రెడ్డితోపాటు, ఆదినారాయణ రెడ్డి సతీమణి కీర్తిశేషులు కామ్రేడ్ వి.కె.పార్వతమ్మ పాత్ర రాజకీయంగా వినూత్నంగా నిలిచిందన్నారు. జై ఆంధ్ర ఉద్యమంలో ఎదురైన రాళ్లదాడి సమయంలోనూ ధైర్యంగా నిలిచిన ఆమె, ఉద్యమ పట్ల ఎనలేని నమ్మకంతో పోరాటం జరిగిందన్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, మాజీ శాసనసభ్యులు విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఏఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునేందుకు వైఎస్సార్సీ విషపు వైఖరి

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ దిశగా శరవేగంగా పయనిస్తున్న ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు, వక్రీకరణలతో దుష్ప్రచారానికి దిగడం అత్యంత బాధాకరమని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన విజన్ వ్యూహంపై చీకటి రాజకీయం నడుపడమే గుడివాడ అమర్నాథ్ వంటి నేతల లక్ష్యంగా మారిందని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఒక్క పరిశ్రమ కూడా తేవకుండా... ఇవాళ అడ్డంకులు తెస్తున్నారు వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు ఒక్క గొప్ప పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురాకుండా చేతులెత్తేశారని వారే చెబుతున్నారు. అప్పట్లో "ఇప్పుడే పెట్ట గుడ్డు పెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది" అంటూ కాలయాపన చేశారు. నేడు చంద్రబాబు కృషితో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి ముందుకొస్తుండగా వాటిపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం. ఇది పరిశ్రమల దృష్టిని మళ్లించేందుకు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న కుట్రలలో భాగం.

**వాస్తవాలను వక్రీకరించడమే అమర్‌కి వృత్తిగా మారిందా? :** గుడివాడ అమర్నాథ్ వాస్తవాలను వక్రీకరించి మాటాడడంలో మాత్రమే నిపుణుడు. పలు సందర్భాల్లో తన విమర్శలకు ఆధారాలేవీ చూపలేకపోయినా బూతుల వంటి ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే చేస్తూ వస్తున్నాడు. ఉర్సా డేటా సెంటర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేంద్రంగా విమర్శలు గుప్పించడాన్ని చూస్తే... అమర్ అసలు విషయాలను అర్థం చేసుకోకుండానే మాట్లాడుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోందన్నారు. మార్కెట్ రేటుతో భూములు కేటాయించినందున ఎటువంటి అవకతవకలు లేవని ఐటీ శాఖ స్పష్టంగా వివరణ ఇచ్చినప్పటికీ, దుష్ప్రచారమే ఆయనకు ఆయుధంగా మారింది.

ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి.. ఇప్పటికే 9 ఎస్ఐపిబి సమావేశాల్లో దాదాపు ..10 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారయ్యాయి. వీటి ద్వారా 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి త్వరలోనే భూమిపైకి దిగనున్నాయి. దీంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో వేగంగా పయనించనుండగా... ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగించే దిశగా చంద్రబాబు, లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ఇది వైసీపీ నేతల అసహనానికి గల అసలైన కారణం.

**పబ్లిసిటీ కోసమే అబద్ధాల దూకుడు:** ప్రతిపక్ష నేతల ఆరోపణల వెనుక ప్రజల మనోభావాలే గాక, పెట్టుబడుల మీద నమ్మకాన్ని దెబ్బతీయాలన్న కుట్ర స్పష్టంగా కనిపిస్తోంది. ఐటీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అమర్ ప్రారంభించినవి హాట్ ఫుడ్ షాపులే. అలాంటి నేతలు నేడు పరిశ్రమలపై మాట్లాడడమే పాపం. చంద్రబాబు నాయుడు దేశానికి గౌరవంగా నిలిచే టెక్‌సంస్థలతో మంతనాలు జరుపుతుంటే, గుడివాడ బ్యాచ్ మాత్రం చీప్ కమెంట్లతో న్యూస్‌లో కనిపించాలనే తహతహలతో ప్రవర్తిస్తున్నారు. చెప్పిన దాన్నిచేసి చూపించడమే శైలి. ఇది ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికి పునాది వేసే అధికార ప్రభుత్వ ధర్మం.

# దుర్గమ్మవారి సేవలో ఏపి చీఫ్ జస్టిస్



హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక నందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూలై 27, ప్రభాతవార్త:** దుర్గమ్మ వారిని ఏపి హైకోర్టు ఛీఫ్‌జస్టిస్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఇఓ వికె శీనా నాయక్ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సూర్యోపాసనను వేదోక్తంగా జరిపారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్షను విరాళంగా ఆదివారం ఏలూరుకు చెందిన వెంకట గౌరి గిరి సాయి బాలాజీ వారి తల్లిదండ్రులు చిత్త శ్రీనివాసరావు, చాముండేశ్వరిల పేరిట అందించారు. ఆలయంలో ఆదివారం చెన్నైకు చెందిన కానికేతన్ కూచిపూడి డ్యాన్స్ అకాడమి ఆచార్యులు డా మాధవి మల్లంపల్లి నేతృత్వంలో విద్యార్థుల దుర్గమ్మ వైభవాన్నీ కీర్తిస్తూ నృత్యనీరాజనాలర్పించి భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు ప్రసాదం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



రఘువీరారెడ్డి స్వగ్రామం నీలకంఠాపురంలో ఆలయాలను సందర్శిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

# నీలకంఠాపురంలో మాజీ మంత్రులు జానారెడ్డి, రఘువీరా భేటీ

**అనంతపురం, జూలై 27 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలక మంత్రులుగా పనిచేసిన జానారెడ్డి, ఎన్.రఘువీరారెడ్డి నీలకంఠాపురంలో ఆదివారం సమావేశం అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అనంతపురం జిల్లా పర్యటన చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి జానారెడ్డి ప్రత్యేకంగా సిడబ్ల్యూసి సభ్యుడైన మాజీ మంత్రి రఘువీరారెడ్డి స్వగ్రామం నీలకంఠాపురంకు వెళ్లారు. ఆయన వెంట ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తదితర నాయకులు కూడా ఉన్నారు. ఈసందర్భంగా నీలకంఠాపురంలో రఘువీరారెడ్డి ప్రత్యేకంగా నిర్మించిన నీలకంఠాపురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను మాజీ మంత్రి జానారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అనంతపురంలోని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఇంటికి మాజీ మంత్రులు జానారెడ్డి, రఘువరెడ్డి తదితరులు వచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు అనంత వెంకట్రామిరెడ్డితో ఉన్న స్నేహం, అనుబంధంతో మాజీ మంత్రులు వారి ఇంటికి వెళ్లినట్లు తెలుస్తోంది. అనంతపురంలోజరిగిన ఓ వివాహా కార్యక్రమంలో మాజీమంత్రి జానారెడ్డి హాజరైనట్లు సమాచారం.

Main tab page 7_Main tab page 7.qxd 7/28/2025 12:48 AM Page 1



## మాజీ మంత్రి బొత్సను కలిసిన అవంతి

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 27, ప్రభాతవార్త**



వైసీపీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి బొత్స సత్యనారాయణను మరో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ ఆదివారం కలిసారు. అవంతి తన ప్రథమ కుమారుడు ముత్తంశెట్టి సందీప్ వివాహం సందర్భంగా బొత్సను ఆయన శుభలేఖ అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరు ప్రస్తుత రాజకీయాల గురించి చర్చించుకున్నారు. వివాహానికి తాను తప్పక హాజరు అవుతానని చెప్పారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి



**అనకాపల్లి, జూలై 27, ప్రభాతవార్త**

ఇండియన్ టీం క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి ఆదివారం శ్రీ నూకాంభిక అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖకు చెందిన తాను చిన్ననాటి నుంచి అమ్మవారి దర్శనం కు వస్తూ ఉండేవాడినని అన్నారు. మహిమ గల అమ్మవారు కనుక ప్రత్యేకంగా వీలు చూసుకుని వస్తుంటానని అన్నారు.







విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు 26 వార్త

# టాస్క్ ఫోర్స్ దూకుడు..!

"విశాఖ టాస్క్ ఫోర్స్.. ఈ పేరు వింటేనే సంఘవిద్రోహ శక్తుల గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. పటిష్టమైన ఇన్ఫార్మర్ నెట్ వర్క్ వ్యవస్థ తో ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తూ నేరస్తులను తారెత్తించడంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు సిద్దహస్తులు..అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులపై కొరడా ఝుళిపిస్తూ నేరస్తులకు వణుకు పుట్టిస్తున్నారు.. సంచలనం సృష్టించిన ఎన్నో కేసుల్లో మిస్టరీని ఛేదించి హంతకులు,కిడ్నాపర్లు ,మోసగాళ్లు ,రౌడీల పాలిట టాస్క్ ఫోర్స్ సింహ స్వప్నంగా నిలిచింది ..విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత సారథ్యంలో టాస్క్ ఫోర్స్ బృందం పటిష్టంగా ముందుకెళ్తుంది .. టాస్క్ ఫోర్స్ సీఐ లు బాస్కరరావు,అప్పలనాయుడు ల ఆదేశాల మేరకు ఎస్సై భారత్ కుమార్ రాజు సిబ్బందితో కలిసి పవర్ ఫుల్ గా పనిచేస్తున్నారు.."

- ఏడాదిలో 364 టాస్క్ లు .. 1126 నేరస్తుల అరెస్ట్ ..
- పటిష్టమైన ఇన్ఫార్మర్ వ్యవస్థతో వ్యూహాత్మక ప్రణాళికలు
- మాదకద్రవ్యాలు,గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం
- ఆర్గనైజింగ్ నేరాలను అరికట్టడంలోదిట్ట
- క్లిష్టతరమైన హత్యా,కిడ్నాప్ కేసులను సమర్థవంతంగా చేధింపు
- జూదక్రీడా స్థావరాలపై మెరుపు దాడులు చేయడంలో నిష్ణాతులు
- అసాంఘిక,సంఘ విద్రోహ శక్తులపై ఝుళిపిస్తున్న కొరడా
- నేరస్తులకు తారెత్తించి పరుగులుపెట్టిస్తున్న వైనం
- రౌడీషీటర్లలో మార్పు కోసం ప్రతి వారం కౌన్సిలింగ్ నిర్వాహణ
- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో సమర్థవంతనంగా ముందుకువెళ్తున్న టాస్క్ ఫోర్స్ బృందం



**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

విశాఖ పోలీస్ కమిషనరేట్ అంబుల పొదలో ఉన్న అస్త్రాల్లోకెల్లా అత్యంత విలువైన అస్త్రంగా చెప్పుకునేదే టాస్క్ ఫోర్స్ విభాగం... ప్రస్తుతం సిటిలో ఈ విభాగం పూర్తి స్థాయి సిబ్బందిని సంతరించుకొని ఎంతో పవర్ ఫుల్ గా ముందుకెళ్తూ నేరస్తుల భరతం పడుతుంది.. ఇన్ఫార్మర్ వ్యవస్థను బలోపేతం చేసుకొని తద్వారా నగరంలో జరుగుతున్న, జరగబోయే కార్యకలాపాల సమాచారాన్ని సేకరించి వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లి నేరస్తుల ఆటకట్టిస్తున్న టాస్ఫోర్స్ విభాగం గత ఏడాదిగా పలురకాల కేసులను చేధించింది నేరస్తులకు తారెత్తించారు..మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా, విక్రయాలు.. మత్తు మాత్రలు, ఇంజక్షన్ల విక్రయాలు.. ఆర్గనైజింగ్ పేకాటలు,వ్యభిచారాలు.. జూద క్రీడలుగా చెప్పుకొనే క్రికెట్ బెట్టింగ్స్,పేకాటలు,కోడి పందాలు.. అక్రమ మద్యం విక్రయాలు.. ఉద్యోగాల పేరిట మోసాలు.. అక్రమ బియ్యం రవాణా.. బ్లాక్ సినిమా,క్రికెట్ టికెట్స్ విక్రయాలు..ఇతర మోసాలు, ఈవీజింగ్ తదితర కేసులను టాస్క్ ఫోర్స్ విభాగం చాకచక్యంగా వ్యవహరించి చేదిస్తుంది. గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది జులై వరకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ విభాగపు సీఐలు భాస్కరరావు, అప్పలనాయుడుఆధ్వర్యంలో ఎస్సై భరత్ కుమార్ రాజు తమ సిబ్బంది పలు దాడులు నిర్వహించి నేరస్తులను పట్టుకొన్నారు.. ఆ వివరాలు ప్రభాతవార్త పాఠకుల కోసం.

**మాదకద్రవ్యాలు,గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం :**

విశాఖ నగరంలోని మాదకద్రవ్యాలు,గంజాయి రవాణా ,విక్రయాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టి వాటిని నియంత్రించడానికి కృషి చేస్తున్నారు. గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది జులై వరకు 122 గంజాయి కేసుల్లో 263 మంది నేరస్తులను అరెస్ట్ చేసారు. వారి నుండి 2092.12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు. అలాగే 15 హాష్ ఆయిల్ కేసుల్లో 30 మంది నేరస్తులను అరెస్ట్ చేసారు.. వారి నుండి 35.26 కేజేజేల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకొన్నారు. 6 ఎండిఎంఏ కేసుల్లో 9 మంది నేరస్తులను అరెస్ట్ చేసారు/. వారి నుండి 18. 4 గ్రాముల ఎండిఎంఏ పౌడర్ ను స్వాధీనం చేసుకొన్నారు. ఒక బ్రౌన్ షుగర్ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసారు. వారి నుండి 2.5 గ్రాముల బ్రౌన్ షుగర్ ను స్వాధీనం చేసుకొన్నారు. ఒక బొంగు చాక్లెట్ కేసులో ఒకరిని అరెస్ట్ చేసారు. వారి నుండి 155 బొంగు చాక్లెట్స్ స్వాధీనం చేసుకొన్నారు. 5 మత్తు మాత్రల కేసుల్లో 7 గురిని అరెస్ట్ చేసి 885 సెడాటివ్ మాత్రలను స్వాధీనం చేసుకొన్నారు. అలాగే ఒక మత్తు ఇంజక్షన్ కేసులో ఇద్దరినీ అరెస్ట్ చేసి 200సెడాటివ్ ఇంజక్షన్ వీల్స్ స్వాధీనం చేసుకొన్నారు. ఒక విదేశీ సిగరెట్ కేసులో ఒకరిని అరెస్ట్ చేసి 168 సిగరెట్స్‌ను స్వాధీనం చేసుకొన్నారు.

మిగతా 8లో..



# పెట్టుబడులపై వైసీపీ కుట్రలు

**- రాష్ట్ర అభివృద్ధిని అడ్డగించేందుకు విషపు వైఖరి**
**: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా**

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 27, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ దిశగా శరవేగంగా పయనిస్తున్న త్రికరణశుద్ధ ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుడు ఆరోపణలు, వక్రీకరణలతో దుష్ప్రచారానికి దిగడం అత్యంత బాధాకరమని, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన విజన్ వ్యూహంపై చీకటి రాజకీయం నడుపడమే గుడివాడ అమర్నాథ్ వంటి నేతల లక్ష్యంగా మారిందని స్పష్టంగా తెలుస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఒక్క పరిశ్రమ కూడా తేకుండా... ఇవాళ అడ్డంకులు తెస్తున్నారని, వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు ఒక్క పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురాకుండా చేతులెత్తేశారని అన్నారు. అప్పట్లో "ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది" అంటూ కాలయాపన చేశారని, నేడు చంద్రబాబు కృషితో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి ముందుకొస్తుండగా.. వాటిపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఇది పరిశ్రమల దృష్టిని మళ్లించేందుకు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న కుట్రలలో భాగమని అన్నారు. వాస్తవాలను వక్రీకరించడమే అమర్‌కి వృత్తిగా మారిందా? అమర్నాథ్ వాస్తవాలను వక్రీకరించి మాట్లాడడంలో మాత్రమే నిపుణుడని, పలు సందర్భాల్లో తన విమర్శలకు ఆధారాలేవీ చూపలేకపోయినా... బూతుల వంటి ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే చేస్తూ వస్తున్నాడని అన్నారు. ఉర్సా డేటా సెంటర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేంద్రంగా విమర్శలు గుప్పించడాన్ని చూస్తే... అమర్ అసలు విషయాలను అర్థం చేసుకోకుండానే మాట్లాడుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. మార్కెట్ రేటుతో భూములు కేటాయించినందున ఎటువంటి అవకతవకలు లేవని ఐటీ శాఖ స్పష్టంగా వివరణ ఇచ్చినప్పటికీ, దుష్ప్రచారమే ఆయనకు ఆయుధంగా మారిందని అన్నారు. "99 పైసలకు భూములు ఇచ్చారన్నది నిజమైతే నేను రాజీనామా చేస్తా" అని లోకేష్ ప్రకటించగా, జగన్ లో దానికి సమాధానం చెప్పే ధైర్యం లేకుండా మౌనంలోకి వెళ్లిపోయారని అన్నారు. ఇప్పుడూ అదే అంశాన్ని మళ్లీ లాగడం అంటే ప్రజల మేధస్సును అవమానించడమేనని అన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటికే 9 ఎస్ఐపిబి సమావేశాల్లో దాదాపు..10 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారయ్యాయని, వీటి ద్వారా 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు



సృష్టించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. ఇవి త్వరలోనే దిగనున్నాయని, దీంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో వేగంగా పయనించనుండగా... ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగించే దిశగా చంద్రబాబు, లోకేష్ గారు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఇది వైసీపీ నేతల అసహనానికి గల అసలైన కారణం అని అన్నారు. పబ్లిసిటీ కోసమే అబద్ధాల దూకుడుప్రతిపక్ష నేతల ఆరోపణల వెనుక ప్రజల మనోభావాలే గాక, పెట్టుబడుల మీద నమ్మకాన్ని దెబ్బతీయాలన్న కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. "లిక్కర్ స్కాం", "సిలికాన్ స్కాం", "సాండ్స్ స్కాం" వంటి వేల కోట్ల అవినీతి వ్యవహారాల్లో పాలించిన వారే నేడు విమర్శలు చేయడం వింతగా ఉందని అన్నారు. సింగపూర్ పర్యటనపై అనవసర విమర్శలు చేయడం కూడా బాధాకరమని, అదే దేశంలో మీ పార్టీ నేతలు డెన్‌లలో డబ్బులు దాచారని ఆధారాలతో బయటపడుతోందని అన్నారు. ఐటీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అమర్ ప్రారంభించినవి హాట్ ఫుడ్ షాపులేనని, అలాంటి నేతలు నేడు పరిశ్రమలపై మాట్లాడడమే పాపం అని అన్నారు. చంద్రబాబు నాయుడు దేశానికి గౌరవంగా నిలిచే టెక్ సంస్థలతో మంతనాలు జరుపుతుంటే, గుడివాడ బ్యాచ్ మాత్రం చీప్ కామెంట్లతో న్యూస్‌లో కనిపించాలనే తహతహలతో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వాస్తవాల్ని వక్రీకరించి రాజకీయ లాభాల కోసం ఉపయోగించాలనే వైసీపీ ప్రయత్నం ప్రజలకు తెలుసునని, విమర్శలకు బదులుగా గుణాత్మక పనులు చేసి ప్రజల గుండెల్లో నిలవాలన్నది తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని అన్నారు.

**22 మంది డాక్టర్లు, నర్సులపై చర్యలు చేపట్టేందుకు**

# విచారణకు ఆదేశం

- 2020లో అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో నిర్వాకాలు
- ఏసీబి ఆకస్మిక తనిఖీలో వెల్లడి
- ఇన్‌పేషెంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని చూపని నర్సులు
- గత ప్రభుత్వ హయాంలో పరిస్థితికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక
- శీఘ్ర విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్




**అనకాపల్లి, జూలై 27, ప్రభాతవార్త**

22 మంది డాక్టర్లు, నర్సులు పై చర్యలు చేపట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రుల్లో పాలన మరియు పర్యవేక్షణ లోపాలు, అక్రమాలతో వైద్య సేవల నాణ్యత లోపించడంపై వైద్యారోగ్య శాఖా మంత్రి తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని మర్చడానికి గత ఏడాది కాలంగా మంత్రి తరచుగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గతంలో అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో పలు అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, నర్సులపై శీఘ్రగతిన విచారణ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే....అనకాపల్లి ఆసుపత్రిలో పలు అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో ఫిబ్రవరి, 2020లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు అక్రమాలపై నివేదిక సమర్పించింది. ప్రభుత్వాసుపత్రుల్లో గత ప్రభుత్వ పాలనా కాలంలో నెలకొన్న పరిస్థితికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక మేరకు నియమాల ప్రకారం క్రమశిక్షణా చర్యల్ని చేపట్టేందుకు అప్పటి డిసిహెచ్ యస్(డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్), మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సుల అక్రమాలపై శీఘ్ర గతిన విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అక్రమాలు వైఫల్యాలులైసెన్స్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ, భోజనం అందించాల్సిన రోగుల వివరాల్ని తెలపకపోవడం,

మిగతా 8లో..

# కష్టపడేవారికి కూటమి ప్రభుత్వంలో గుర్తింపు దక్కింది

**- రాష్ట్ర హోం మంత్రి అనిత - అట్టహాసంగా పిఎసిఎస్ చైర్మన్‌ల ప్రమాణస్వీకారోత్సవం..**





**నక్కపల్లి, జూలై 27, ప్రభాతవార్త**

పార్టీలో కష్టపడిన వారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభించిందని దానికి నిదర్శనం నామినేటెడ్ పదవుల్లో పదవులు దక్కడమేనని ప్రధానంగా యువతకు ప్రాధాన్యత పెరిగిందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయ ఆవరణలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి పదిమంది చైర్మన్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి వంగలపూడి అనిత తో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడులు సమక్షంలో చైర్మన్లు ప్రమాణ స్వీకారం అపహాసంగా నిర్వహించారు. అతిథిగా హాజరై, పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్‌లతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రమాణస్వీకారం అనంతరం చైర్మన్‌లకు మంత్రి అనిత,ఎం.పి సిఎం రమేష్ డిసిసిబి చైర్మన్ కోన తాతారావుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నాయకులు నుండి కార్యకర్తలు వరకు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు వస్తున్నాయన్నారు. చైర్మన్ లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తక్కువ వడ్డీతో రుణాలు, విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటు ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పిస్తోందని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని, గత ప్రభుత్వంలో అభివృద్ధికి తావు లేకపోయినా, ఇప్పుడు పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. 2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుందని, దాంతో వేలాది ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు పెట్టుబడుల కోసం సింగపూర్ పర్యటన చేపట్టిన విషయాన్ని తెలియజేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎవ్వరినీ అక్రమంగా అరెస్ట్ చేయడం లేదని,సీఎం పర్యటిస్తే పరజాలు లేవని, ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సి ఎం రమేష్ మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి వద్ద లక్షా యాభైవేల కోట్లతో మిట్టల్ గ్రూపు స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ పరిశ్రమలు రాక లక్షలాది మంది ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని అందుకు అనుగుణంగా యువత ఉపాధికై రెండువేల ఎకరాలలో బల్క్ డ్రగ్ కంపెనీల పనులు జరుగుతున్నాయన్న సిఎం రమేష్ తెలిపారు. బల్క్‌డ్రగ్ కంపెనీలకుదేశ ప్రధాని విశాఖలో వర్చువల్‌గా శంఖుస్థాపన చేయడం ఈ ప్రాంతానికి ఎంతో అదృష్టమన్నారు. మూడు నాలుగు సంవత్సరాలలో నక్కపల్లిలో సుమారు రెండువందల బల్క్ డ్రగ్ కంపెనీల ఏర్పాటు ద్వారా సుమారు లక్ష కోట్ల పెట్టుబడులు రానున్నాయన్న ఎంపి సి ఎం రమేష్ చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలోనే దాదాపు రెండున్నర లక్షల కోట్లు

మిగతా 8లో..

**ఇనాం భూ సమస్యకు**

# శాశ్వత పరిష్కారం

**- భీమిలి ఎమ్మెల్యే గంటా**

**విశాఖపట్నం ప్రతినిధి, జులై 27, ప్రభాతవార్త**



బోని సహా నియోజకవర్గంలోని ఏడు గ్రామాల్లో నెలకొన్న ఇనాం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఆదివారం ఆనందపురం మండలం బోని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా సాగులో ఉన్న రైతులు ఆ భూములను అమ్ముకునే వీలు లేక.. తాకట్టు పెట్టుకోలేక.. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టైటిల్ డీడ్ ఉన్న మాన్సాస్ కూడా బోని తదితర గ్రామాల్లో భూములను స్వాధీనం చేసుకోలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రైతులకు.. మాన్సాస్ కు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపించాల్సిన అవసరముందన్నారు. ఇనాం భూ సమస్య తీవ్రతను ఇప్పటికే ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరుల దృష్టికి తీసుకు వెళ్లానని చెప్పారు. 2014 19 మధ్య ఎమ్మెల్యేగా, మంత్రిగా భీమిలి నియోజకవర్గంలో రూ. 4,700 కోట్లతో చేసిన అభివృద్ధి మళ్లీ కోరుకున్న ప్రజలు 93 వేల భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నప్పుడు తల్లికి వందనం, పెన్షన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం కనిపిస్తోందని తెలిపారు. మహారాష్ట్ర, గుజరాత్ వంటి ధనిక రాష్ట్రాల్లో కూడా వెయ్యి లోపే పెన్షన్లు ఇస్తుండగా.. పేదలను ఆదుకోవడానికి ఆంధ్రాలో రూ.4 వేల నుంచి రూ. 15 వేల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పార్టీ కార్యక్రమాల్లో బోని గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన మాజీ సర్పంచ్ సత్య ప్రసాద్ ను గంటా శ్రీనివాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు వెంకటప్పుడు, కాళ్ల నగేష్ కుమార్, శ్రీకాంత్ రాజు, పాండ్రంగి అప్పలరాజు, కాళ్ల సత్యనారాయణ, గండ్రెడ్డి సోమినాయుడు, వైకుంఠం, అప్పలనారాయణ, గాడు తాతినాయుడు, మొల్లి లక్ష్మణరావు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలోనే నకిలీ మద్యం విక్రయించారు

- అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు
- వైసిపి హయాంలో పది లక్షల కోట్ల అప్పు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 27, ప్రభాతవార్త**

వైసీపీ హయాంలో నకిలీ మద్యం విక్రయాలు జరిగాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదిలక్షల కోట్లు పెట్టుబడులు, పది లక్షలు ఉపాధి అవకాశాలు వస్తున్నాయని, హైదరాబాద్ ను ఎలా అభివృద్ధి చెందిందో అలాగే చేస్తున్నాం అని అన్నారు. వైసిపి హయాంలోనే నకిలీ మద్యం విక్రయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం, రెండు కళ్ళు గా వెళ్తున్నాయి అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం లో పది లక్షల కోట్ల అప్పు టన్నుల కొద్ది చెత్త ఇచ్చి వైసీపీ ప్రభుత్వం వెళ్ళింది అని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సమస్యలు తీర్చేలా ఒక మంత్రి వర్గ ఉపసంఘం పని చేస్తోందని, ఒక పాజిటివ్ గవర్నెన్స్ నడుస్తోందని, భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రేపు విశాఖ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సమీక్ష

మిగతా 8లో..

## విచారణకు ఆదేశం

తరువాయిలు..

ఆహార సరఫరా నాణ్యత పట్ల నిర్లక్ష్యం, నియమాలకు భిన్నంగా సివిల్ పనుల్ని కట్టబెట్టడం, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును నియంత్రించకపోవడం, సరైన పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమైన అప్పటి డిసిహెచ్ఎస్ పై మేజర్ పెనాల్టీ విధించేందుకు విచారణ చేపట్టాలని ఏపీవీ అధికారులు ఈ ఏడాది జూన్‌లో ఇచ్చిన తమ నివేదికలో సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు తమ తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన మరో 9 మంది వైద్యులపై కూడా క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఏపీవీ సిఫారసు చేసింది. 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపైనా కూడా క్రమశిక్షణ చర్యల్ని చేపట్టాలని ఏపీవీ కోరింది. ఇన్‌పేషెంట్లను ఎక్కువగా చూపడంతోపాటు, రోగులకిచ్చే భోజనం నాణ్యతపై నిర్లక్ష్యం, డైట్ చార్ట్ ను ప్రదర్శించకపోవడం, మందుల సరఫరా మరియు వినియోగం నియమాలను సరిగా చూపక పోవడం, తమ విధుల్ని సరిగా నిర్వహించకపోవడం వంటి లోపాల కారణంగా వీరిపై చర్యలు చేపట్టాలని ఏపీవీ అధికారులు తమ నివేదికలో సూచించారు. ఈ నివేదికలో వెల్లడైన అప్పటి పరిస్థితిపై వెంటనే విచారణ చేపట్టాలని, ఆ మేరకు తగు క్రమశిక్షణ చర్యలు చేపట్టి వారిని తగు విధంగా శిక్షించాలని మంత్రి ఆదేశించారు. దీంతో పాటు రూ.74,000 మేరకు వాహన ఇంధనం వినియోగంలో తప్పుడు లెక్కలు చూపిన డ్రైవర్, డ్రైవింగ్ పనులు చేసిన కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్ పై కూడా తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.గతానికి భిన్నంగా...మంత్రిగా బాధ్యతల్ని చేపట్టిన అనతికాలంలోనే ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితుల్ని గమనించి ఆందోళన చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్పుకోసం ప్రయత్నాల్ని మొదలుపెట్టారు. వైద్య సిబ్బంది హాజరు, రోజువారీ ఓపీ, ఐపీ సేవల నిర్వహణ, అవినీతి అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలు మొదలైన వాటిపై తరచూ సమీక్షలు జరిపి ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిస్తున్నారు. ఫలితంగా వైద్యుల హాజరు, వివిధ సేవల నిర్వహణ, డయాగ్నాస్టిక్ పరీక్షలు, పథకాల వినియోగం వంటి విషయాల్లో స్పష్టమైన మార్పు కన్పించింది. క్షేత్ర స్థాయిలో వివిధ ఆరోగ్య పథకాల అమలు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ వంటి విషయాల్లో జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్వోలు మరియు డిసిహెచ్ఎస్ అధికారులనే బాధ్యుల్ని చేస్తామని, నిర్లక్ష్యం చేసేవారిపై చర్యల్ని తీసుకుంటామని వారితో ముఖాముఖిగా నిర్వహించిన సమావేశాల్లో మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు గడిచిందలో పనితీరు ఆధారంగా పలువురు జిల్లా స్థాయి వైద్యాధికారుల నియామకాలు చేశారు. సరిగా పనిచేయని వారిని తొలగించి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. అక్రమాల్ని అరికట్టే దిశగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో సీనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు వంటి వారిని వేరే కార్యాలయాలకు బదిలీలు చేశారు. ఉన్నత స్థాయిలో పలు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా ప్రతిభ ఆధారంగా మార్చడం, నియమించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితిని వెల్లడిస్తూ ఏపీవీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు మరింత పటిష్టమైన చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

## కష్టపడేవారికి కూటమి ప్రభుత్వంలో గుర్తింపు దక్కింది



పెట్టుబడి వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. భారతదేశంలో ఏ నియోజకవర్గంలో కూడ రెండున్నర లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో అభివృద్ధి జరగడం ఎంపి సి ఎం రమేష్ లేదన్నారు. రెండు మూడు సంవత్సరాల్లో నలభై వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు . యువతతో పాటు, మహిళలకు కూడ ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు నాయుడు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గొర్లె సూరిబాబు , తోట నగేష్ ,పాయకరావుపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్ఎస్ చైర్మన్ కె బలిరాజ్, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, వినోద్ రాజు, చైర్మన్ గుత్తు రామకృష్ణ, ఎలాగా శ్రీనివాసరావు, దాడి కృష్ణ ,నాగేశ్వరరావు, గద్దం కన్నబాబు, చిక్కాల శ్రీను, రాజబాబు, జనార్దన్, కొప్పిశెట్టి బుజ్జి అతోపాటు మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, చింతకాయల సన్యాసి పాత్రుడు, లింగం నాయుడు ,మాజీ జెడ్పీటిసిలు కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, అల్లు నరసింహమూర్తి, వైకోయిన వెంకటరమణ, కోసూరి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, కోన ఉప్పలరావు, గొట్టివాడ బాబ్జి, అయినంపూడి అప్పలరాజు, పాము గణేశ్వరరావు ,మండల మహిళా అధ్యక్షులు మునిపా బేగం ఉన్నారు.

## వైసిపి హయాంలోనే నకిలీ మద్యం విక్రయించారు

నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రాధాన్యతిస్తుందన్నారు. హుద్ హుద్ సమయంలో చంద్రబాబు చేసిన సేవను విశాఖ ఉత్తరాంధ్ర వాసులు మర్చిపోలేదు అని చెప్పారు. యన్ డి ఏ కూటమి వల్లనా కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. భోగాపురం వచ్చే ఏడాది పూర్తి చేస్తాం అని తెలిపారు. మోడీ ప్రధాని గా సీఎం చంద్ర బాబు ఇద్దరు కలిసి అనకాపల్లి జిల్లా లో ఆర్సెలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ తీసుకొస్తున్నారని అన్నారు. లోకేష్ నాయకత్వంలో టి వి ఎస్, కాంటినెంట్ తో పాటు మరో రెండు కంపెనీలు వస్తున్నాయి అని అన్నారు. పార్టీ కి విధేయులుగా ఉన్న వారికి పైనా పదవులు వస్తాయని, రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖనే అని అన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నాయకులకు టీడీపీ సముచిత స్థానం లో ఉంచింది. ఎర్రం నాయుడు, అశోక్ గజపతి రాజు, అయ్యన్న పాత్రుడు, కళావెంకట్రావు, బందారు సత్యనారాయణ మూర్తిలకు ప్రాధాన్యత ఇచ్చారని, యువ నాయకులు రాంమోహన్ నాయుడు కి కేంద్ర మంత్రి ఇచ్చారని కొని యాడారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి యన్ డి ఏ అజెండా అని అన్నారు. సమావేశంలో రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి లోడగల క్రిష్ణ పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ దూకుడు..!

**జూద క్రీడా స్థావరాలు,వ్యభిచార గృహాలపై మెరుపు దాడులు :**





విశాఖ నగరంలోని జూద క్రీడలు,వ్యభిచారాలను నియంత్రించడానికి టాస్క్ ఫోర్స్ పోలీసులు చేస్తున్న కృషి అద్వితీయమని చెప్పాలి.. గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది జులై వరకు 11 క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో 19 మంది నేరస్తులను అరెస్ట్ చేసి రూ. 19,89,303 లక్షలు ,35 ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు .. 86 పేకాట స్థావరాలపై దాడులు చేసి 544 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసారు. వారి నుండి రూ . 35,55,680 లక్షలు స్వాధీనం చేసుకొన్నారు..4 కోడిపందాల కేసుల్లో 48 మందిని అరెస్ట్ చేసి రూ. 2,48,100 లక్షలు స్వాధీనం చేసుకొన్నారు. 22 ఐటీపీ కేసుల్లో 80 మందిని అరెస్ట్ చేసారు. వారి నుండి రూ. 18,550 వేలు స్వాధీనం చేసుకొన్నారు.

**అక్రమ మద్యం,బియ్యం రవాణాపై కొరడా :**

విశాఖ నగరంలో జరిగే అక్రమ మద్యం, బియ్యం రవాణా,విక్రయాలపై పక్క సమాచారం అందుకొని నిఘా వేసి టాస్క్ ఫోర్స్ పోలీసులు నేరస్తులను పట్టుకొంటున్నారు .. గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది జులై వరకు 63 బెల్ట్ షాపుల కేసుల్లో 65 మందిని అరెస్ట్ చేసారు .. వారి నుండి 2320 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నారు. 7 పీడీఎస్ కేసుల్లో 11 మందిని అరెస్ట్ చేసారు. వారి నుండి 15850 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

**మోసాలు ఇతర కేసులు .. :**

విశాఖ నగరంలో జరిగే మోసాలు,అక్రమ నిల్వలు బ్లాక్ దందా అక్రమ బాలల రవాణా తదితర నేరాలపై కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించి నేరస్తుల ఆటకట్టించారు. గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది జులై వరకు రెండు అక్రమ బాలల రవాణా కేసుల్లో 20 మందిని అరెస్ట్ చేసి 10 మంది బాలలను రక్షించారు. రెండు జాబ్ ఫ్రాడ్ కేసుల్లో నలుగురు నేరస్తులను అరెస్ట్ చేసి 3 సెల్ ఫోన్లు,ఒక వాహనం స్వాధీనం చేసుకొన్నారు. 4 ఐపీఎల్ టికెట్స్ కేసుల్లో 5 గురిని అరెస్ట్ చేసి 44 టికెట్స్ ను స్వాధీనం చేసుకొన్నారు. 9 ఫైర్ క్రాకర్స్ కేసుల్లో 9 మందిని అరెస్ట్ చేసి 421 బాక్సుల బాణాసంచా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ బంగారం కేసులో ఇద్దరినీ అరెస్ట్ చేసి 500 గ్రాముల నకిలీ బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు. చీటింగ్ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రూ. 22 వేలు స్వాధీనం చేసుకొన్నారు

**ప్రతీ ఆదివారం రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్..,!**

విశాఖ నగరంలోని రౌడీల కార్యకలాపాలను నియంత్రించడానికి ప్రతి ఆదివారం టాస్ఫోర్స్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐలు భాస్కర రావు, అప్పలనాయుడు ల నేతృత్వంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.. నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాం ఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని వారని హెచ్చరిస్తూ ఉంటారు.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని ,మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని సూచించి వారిలో మార్పు తేవడానికి ప్రయత్నిస్తారు.. తప్పుల్ని పునరావృతం చేయకుండా, చక్కటి ప్రవర్తనతో జీవించాలనీ , కుటుంబ బాధ్యతలను, బాధలను గుర్తించి బాధ్యతాయుతంగా దీవించాలని రౌడీ షీటర్లకు హితబోధ చేస్తుంటారు..

## సూట్ కేసుల్లో గంజాయి

### - ఇద్దరు మహిళలు అరెస్ట్ 22 కిలోల గంజాయి స్వాధీనం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



గంజాయిని కొత్త కొత్త మార్గాల్లో రవాణా జరుపుతున్నారు.. ప్రయాణికుల రూపంలో సూట్ కేసుల్లో గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు మహిళలను గోపాలపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు.. గోపాలపట్నం ఎస్సై అప్పలనాయుడుకి, గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందింది.. ఈ మేరకు ఆదివారం తన సిబ్బందితో కలిసి, నార్త్ సింహాచలం రైల్వే క్వార్టర్స్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో, ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మహిళలు రాధికా సేతి, మృత్యులమ్మ హండాల లు గంజాయి రవాణా చేస్తున్నట్టు గుర్తించారు.. వారినీ అదుపులోకి తీసుకునీ రెండు సూట్‌కేసుల్లో ఉన్న 22 కిలోల గంజాయినీ స్వాధీనం చేసుకున్నారు.. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు..

## అదృశ్యమైన రిటైర్డ్ టీచర్ ఆచూకీ లభ్యం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**




టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి అదృశ్యమైన వృద్ధురాలి ఆచూకీ లభ్యమైనట్టు టూ టౌన్ పోలీసులు ఆదివారం తెలిపారు.. జార్ఖండ్ కి చెందిన షషి అనే మహిళ ఆమె అమ్మ రిటైర్డ్ టీచర్ సిబిరియా టెట్ (74) తో కలిసి కొడుకు అడ్మిషన్ నిమిత్తం ఓల్డ్ పోస్ట్ దరిఠ హాస్టల్ లో చేర్పించడానికి ఈనెల 24వ తేదీన విశాఖ వచ్చిన టూటౌన్ పరిదిలోని ఓ హోటల్‌లో బసచేసారు.. ఈ మేరకు మరుసటి రోజు హోటల్ రూమ్ లో వాళ్ళ అమ్మ కనిపించకుండా పోయింది. దీంతో ఆమె టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు..ఈ మేరకుబ్ టూటౌన్ సిఐ ఎర్రం నాయుడు నేతృత్వంలోని మిస్సింగ్ కేసు నమోదు చేసి ఏఎస్సై దేవేళ్ళ దర్యాప్తు చేపట్టి అదృశ్యమైన రిటైర్డ్ టీచర్ సిబిరియా టెట్ (74) ను ఆదివారం నానాపురం రైల్వే స్టేషన్ ప్రాంతంలో కనుగొన్నారు.. అనంతరం ఆమెను తన బంధువులకు అప్పగించడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.. మతిస్థిమితం లేకపోవడం వల్ల వృద్ధురాలు అదృశ్యమైనట్టు పోలీసులు తెలిపారు.

## గాయని రాధకు "చిత్ర" పురస్కారం

**జగదాంబ, జూలై 27, ప్రభాతవార్త**



గాయని, ఉపాధ్యాయురాలు జికె రాధ కు గాయని "చిత్ర" పేరిట బిరుదు ప్రదానం చేయ డం అభినందనీయమని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. సుహాసిని ఆనంద్ అన్నారు. సినీ నేపథ్య గాయని చిత్ర జన్మదినం సంద ర్భంగా ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాల యంలో చిత్ర జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాయని జికె రాధను "చిత్ర" బిరుదుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ వివిధ బాషల్లో 25 వేలకు పైగా పాటలు పాడి జాతీయ స్థాయి అవార్డు పొందిన చిత్ర పేరిట పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ఘంటసాల స్మారక కళా పీఠం అధ్యక్షులు గ్రంధి విష్ణు మూర్తి మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగా ఖ్యాతి గాంచిన విశాఖలో కళ్ని గుర్తించి ప్రోత్సహించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కందుల నాగరాజు, సంఘ సేవకులు తోట ముకుంద్, ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ పాల్గొన్నారు.

## 76వ వార్డులో మూడు కోట్లతో అభివృద్ధి పనులు శంకుస్థాపన

### - ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**గాజువాక జులై 27,ప్రభాతవార్త**



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జీవీఎంసీ 76వ వార్డు పరిధి రామచంద్ర నగర్ లో జరిగిన కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డంపింగ్ యార్డ్ నుండి ధర్మకోల్నే బ్రిడ్జి వరకు ఉన్న మేజర్ గడ్డ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డు లో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో ఈ ప్రాంతం ముంపుకు గురవుతుందని మళ్లీ అటువంటి సమస్య పునరావతం కాకుండా ఉండేందుకు ప్రధాన గేడ్డలన్నీ అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. నియోజవర్గంలోని అన్ని వార్డులు అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నాయని తెలిపారు. ప్రధాని మోడీ మద్దతు తో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ మంచి ప్రభుత్వంగా ప్రజల మనన్ని పొందిందని అన్నారు. వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న కాలుష్య సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు క్లోజ్ టైప్ డంపింగ్ యార్డ్ నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతం కావడంతో ముంపకు గురకాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీను, బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు కార్య కర్తలు మహిళలు యువకులు తది తరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పై కూటమి ప్రత్యేక దృష్టి

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 27, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆధరణకు నిదర్శనమే అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గా ప్రాధాన్యత ఇవ్వడం ఆనందదాయకరమని అని అన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో అశోక్ గజపతి రాజు కి ఒక సముచిత స్థానం కల్పించడం బట్టి మనకు ఎంత ప్రాధాన్యతను కల్పిస్తున్నారో తెలుస్తుందన్నారు. విశాఖలో ఒక ఎలేవేటెడ్ తో కూడిన మెట్రో కారిధార్ నిర్మించడం మన ప్రాంతానికి ఇచ్చే ప్రాధాన్యత ఎంతో గుర్తు చేస్తోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం అవుతోందనే అపోహ నుండి, ప్రధాన మంత్రితో మాట్లాడి దానికి నిధులు కేటాయించి ఉత్పత్తి సామర్థం పెంపొందించిన ఘనత ముఖ్యమంత్రి కి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. సంపద సృష్టించాలనే సదుద్దేశ్యంతో ఆ ఇబ్బందులను అధిగమిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఒకటి కి జీతాలు వొచ్చే పరిస్థితి లేదు కాని కూటమి పాలనలో ఎడాది పాలన లోనే జీతాలతో పాటు, పేద ప్రజలకు పెన్షన్ లు కూడా అందిస్తున్నాం అని అన్నారు.

## ఉత్తరాంధ్ర నేతలకు గౌరవం చంద్రబాబుతోనే సాధ్యం

### - తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ


**మునగపాక, జూలై 27, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా అక్కడి నాయకులకు గౌరవం కల్పించడంలోనూ తెలుగుదేశం పార్టీనే ముందుందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు మంచి రోజులు మళ్లీ వచ్చాయని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన అశోక్ గజపతిరాజు కి గోవా గవర్నర్ పదవిని రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడు ని కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపీగా అవకాశం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే చెల్లుతాయన్నారు. అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. గతంలో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిందని తెలిపారు. కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొనడం గర్వకారణమన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని, ఉత్తరాంధ్ర ప్రజలపై వారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి ఇది నిదర్శనమని కర్రి సాయికృష్ణ అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో మునగపాక మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ , గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాస్, పెంటకోట శ్రీరామమూర్తి పాల్గొన్నారు

## కేంద్ర గౌరీసేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**విశాఖపట్నం, జులై 26, (ప్రభాతవార్త**



కేవలం విద్యతోనే నిజమైన ఉన్నత స్థాయి గౌరవం లభిస్తుందని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు (పిజివీఆర్ నాయుడు) అన్నారు. కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో కంచరపపాలెం ఆశీర్వాద కళ్యాణ మండపంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది. సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు, జార్ఖండ్ విసి ఆచార్య సూరిశెట్టి జవహర్ మరి కొంతమంది గౌరవ అతిథులుగా హాజరై ముందుగా గౌరీ మాతకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ కేంద్ర గౌరీ సేవా సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలలో ఈ యొక్క విద్యార్థుల ప్రతిభా ప్రోత్సాహానికి మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఎందుకంటే వెనుకబడిన గౌరీయులందరూ దేశంలో రాణిస్తున్న ప్రముఖ రంగాలలో మనవాళ్లు ముందుండాలన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో జరగాలని ఆకాంక్షించారు. వీసీ సూరిశెట్టి జవహర్ మాట్లాడుతూ కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులతో పాటు గురువులకు, పెద్దలకు ముందు గౌరవం ఇవ్వాలన్నారు. విద్యార్థులు లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు. పదవ తరగతి తర్వాత చదవాల్సిన కోర్సులు, నూతనంగా ప్రవేశపెట్టిన సాంకేతిక విద్య, విజ్ఞానంపై అవగాహన కల్పించారు. అందరికీ రోజుకి 24 గంటలు మాత్రమే ఉంటుందని, వాటిని వినియోగించుకోవడంలోనే లక్ష్యాన్ని సాధించుకోవచ్చునని వీసీ జవహర్ సూచించారు. బుద్ధ శివాజీ మాట్లాడుతూ ఆడపిల్లలైనా మగ పిల్లలైనా ఒకేలా పెంచాలని, వారిద్దరిని రెండు కళ్ళుగా చూసుకోవాలన్నారు. ఏ కన్ను పొడుచుకున్న బాధపడేది మనమేనని, ఆడపిల్లలకు చదువులో ప్రోత్సహించిన తల్లిదండ్రులుకు మగవారికి దీటుగా పోటీపడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న బాలికలే ఉదాహరణ అన్నారు. చదువులో వెనుకపడుతున్న గౌరీయులందరినీ అత్యుత్తమ స్థాయిలో చూడాలన్నదే తమ సంఘం లక్ష్యమని అన్నారు. అనంతరం విద్యార్థులకు అతిథులు చేతుల మీదగా ఘనంగా సత్కరించి సర్టిఫికెట్ల ప్రధానం చేసి, జ్ఞాపికలు అందజేసి నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మళ్ళా భాస్కరరావు, రిజిస్టర్ పీలా సుజాత, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బుద్ధ రమేష్, డాక్టర్ రాపేటి రాజబాబు, కాళ్ల దివాకర్, పెంటకోట వెంకటరావు, కార్పొరేటర్లు బిసెట్టి వసంతలక్ష్మి, శరగడం రాజశేఖర్, దాడి రమేష్, కార్యదర్శి అదారి లచ్చ అప్పారావు, కోశాధికారి కేవికే శ్రీనివాస్ రావు బొడ్డేటి అప్పారావు, సూరిశెట్టి లక్ష్మి, బొడ్డేటి జగ్గాయమ్మ, సంఘం ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాది శ్రీకాంత్ కి ఏయూ డాక్టరేట్

**విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త**



ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం పరిశోధక విద్యార్థి మల్లాది శ్రీకాంత్ కి ఏయూ డాక్టరేట్ లభించింది. ఖిఉద్యోగి జీవిత చక్ర నిర్వహణ మరియు సంస్థ పనితీరుపై దాని ప్రభావంఖి అనే అంశంపైన ప్రొఫెసర్ పుట్టపల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిపిన పరిశోధనకు గాను ఆయన ఈ డాక్టరేట్ పొందారు. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి.రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ని పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు. మల్లాది శ్రీకాంత్ 2014లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంహెచ్ఆర్ఎం విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. మల్లాది శ్రీకాంత్ 1992లో గ్రాడ్యుయేషన్ అయ్యాక, 1993 నుండి డాక్టర్ రెడ్డీస్ లో ఉద్యోగం పొందారు. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ లో గత 31 సంవత్సరాల నుంచి పనిచేయుచున్నారు. ప్రస్తుతం డాక్టర్ రెడ్డీస్ కార్పొరేట్ కార్యాలయంలో లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

## వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చ


**సింహాచలం, ప్రభాతవార్త**



శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి స్వర్ణ పుష్పార్చనలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## వైయస్ఆర్టియుసి ప్రధాన కార్యదర్శి నక్క వెంకటరమణకు మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి సత్కారం

**గాజువాక,జులై 27,ప్రభాతవార్త**



వైయస్ఆర్టియుసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నక్క వెంకటరమణను గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఘనంగా సత్కారించారు. శాలువా కప్పి పుష్ప గుచ్ఛానిచ్చి అభినం దించారు. ఆదివారం బీసీ రోడ్డు టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ జరిగిన ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వైకాపా లో మొదటి నుంచి నక్క వెంకటరమణ చురుకైనా పాత్ర పోసించారని, తమ కుటుంబానికి అండగా ఉంటూ అటు ట్రేడ్ యూని యన్ ఇటు వైఎస్ఆర్సిపి శ్రేణులను,బీసీ సామాజిక వర్గాన్ని కలుపుకొని పార్టీ కోసం నిరంతరం కష్టప డుతూ కృషి చేస్తూ తాను ఎమ్మెల్యే అవడానికి ప్రధాన పాత్ర కూడా పోషించారని అన్నారు. మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ, వైయస్సార్సీపీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకి నాయకుడికి వైకాపా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్డు పూడి పరదేశి,కొయ్య భారతి, గొందేసి రమణారెడ్డి,సంపంగి ఈశ్వరరావు,పిట్టా రెడ్డి ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ మండపాల వేలం పాటలు రద్దు చేయాలి

### - 9500 సింహాగిరి పై వివాహ ప్యాకేజీ విశ్వహిందూ పరిషత్

**సింహాచలం, ప్రభాతవార్త**

ఆగమ శాస్త్రాలతో సనాతన ధర్మానికి నిలయమైన పురాతన శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం గతములో ఎన్నడూ లేని విధంగా.ఈవో సూర్యకల హయాంలో సనాతన హిందూ బంధువులకు కష్టాలు కలిగించేందుకు, వివాహ కళ్యాణ మండపాలు వేలంపాట విధానాన్ని ప్రారంభించారు. భక్తి భావన తోటి, మొక్కుబడులతోటి వివాహ కార్యక్రమాలు చేసుకోవాలనుకునే భావనతో కొండపై దేవాలయ ప్రాంగణానికి సంబంధించిన కొండ దిగువ ప్రాంతాలలో భక్తులు తరలి వస్తారని, వారి వద్ద కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారు అని విశ్వాహిందూ పరిషత్ అర్చక పురోహిత మఠ మందిర్ విభాగం అధ్యక్షులు టోలి పూడిపెద్ది శర్మ డిమాండ్ చేశారు. ముత్యాల మండపాలు , 50 కుర్చీలు, రెండు ఎల్లోజం లాంప్ లు, పీటా , కార్పెట్ వేయుటకు గాను ఎలక్ట్రిషన్ డెకరేషన్ మండపాల దారులకు వేలంపాట పద్ధతిన వేలం వేసి కొంతమంది దేవాలయ అధికారుల ప్రోత్సాహంతో ఒకే గుత్తేదారునకు అప్పగించడం జరిగింది అని ఆరోపించారు. ఈ విషయమై విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ సంఘాల జేఏసీ ఏర్పాటు చేసి నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టి కళ్యాణ మండపాల వేలంపాట రద్దుకై పోరాటం చేసింది . దేవాలయ అధికారులు మొన్న ఈ మధ్య జరిగిన వేలం పాట నోటీసు ఇచ్చిన తరువాత , విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈఓని కలసి వేలంపాట రద్దు విషయం చర్చించి , నిరాహార దీక్షను విరమింప చేయంచారు అని, ఇచ్చినటువంటి వాగ్దానం అమలుపరచమని కోరారు. ఈ విషయమై ఈవో స్పందించి , "పేద భక్తులకు దోపిడీకి గురవకుండా కాపాడాలంటే అతి తక్కువ ఖర్చుతో వివాహం చేసుకునే అనుకూలమైన వ్యవస్థను తయారు చేయమని "ఈవో అడగగా... వివాహ వ్యవస్థ కు కావలసిన ముత్యాల మండపాలు. , 50 కుర్చీలు ,రెండు లాంప్లు ,పీట, కార్పెట్ , వ్యవస్థను ఏర్పాటు చేయుటకు 3,500 రూపాయలు, మేళానికి 3000, రూ., పెళ్లి చేయించే పంతులకు గాను 3000 రూపాయలుగా మొత్తం వేరసి 9500 రూపాయలు ఖర్చు జరిగే విధంగా అంచనాతో ఆయా వర్గాలకు సంబంధించినటువంటి సంఘాలతో విశ్వహిందూ పరిషత్ చర్చించి, ఒప్పించి అనుమతులను వ్రాతపూర్వకముగా స్వీకరించి ఆ పత్రాలను ఈవో అందజేశారు. . భక్తులు ఈ విషయమై గమనించి దేవాలయంలో వివాహాల సందర్భంగా ఎటువంటి దోపిడీ జరిగిన సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఇకపై వివాహ వ్యవస్థలో పైన ఉదహరించిన రేట్లతోనే స్వామివారి సన్నిధానంలో వివాహాలు జరుపుకోవాలని, పదివేల రూపాయలతో దైవ సన్నిధానంలో వివాహ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అర్చక మట మందిర విభాగం టోలి పూడిపెద్ది శర్మ ,, జిల్లా సామాజిక సమరసత అభియాన్ ప్రముఖ మీసాల రవీంద్రలు తెలియజేసారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/28/2025 12:49 AM Page 1






# పడకేస్తున్న తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ పట్టించుకోని అరవింద్ సంస్థ సిబ్బంది

**- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ**

**పాడేరు, జూలై 27, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లాలో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు మరమత్తులకు గురై మూలన పడినా అరవింద్ సంస్థ యాజమాన్యం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా మొత్తం 24 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్‌లు ఉండగా అందులో పాడేరు 3 ఉన్నప్పటికీ 1 పనిచేయటం లేదన్నారు. హుకుంపేట ఒకటి ఉందనీ ఉన్న ఒకటీ మూలన చేరిందన్నారు. మరమ్మత్తుల గురయిందన్నారు. జి. మాడుగుల రెండువాహనాలు, ఉండగా వాటిలో రెండు వాహనాలు పనిచేయటం లేదన్నారు. పెద బయలు ఒక్క వాహనం ఉన్న ఆ ఒక్క వాహనం కూడా పనిచేయ టం లేదన్నారు. ముంచంగి పుట్టు రెండు వాహనాలకు గానూ ప్రస్తు తం ఒకటే పనిచేస్తుందని అయన తెలిపారు. చింతపల్లి 2 వాహనాలు





గాను ప్రస్తుతం ఒకటి పని చేస్తుందన్నాడు. గూడెం వాహనం ఒకటి, ఉన్న ఒకటి కూడా పనిచేయడం లేదన్నారు. అరకు ఒకటి. ఏజెన్సీలో ఇన్ని వాహనాలు ఉన్నప్పటికీ, ఇందులో పని చేస్తున్న సిబ్బంది 11మంది ఉన్నారన్నారు. వాహనాలు మరమ్మతులకు గురవడంతో, వాహనాలకు టైర్స్ ప్లేకపోవడం, జట్ క్రాస్ పనిచేయకపోవడం ఈవిషయంపై సంస్థ యజ మాన్యానికి తెలియపరిచిన కనీసం స్పందించటం లేకపోవడం చాలా దుర్మార్గం ఏజెన్సీ ప్రాంతంలో సకాలంలో తల్లి బిడ్డకు క్షేమంగా వాళ్ళ ఇంటికి చేర్చాలంటే వాహనాలు మరమ్మతుల గురి కావటం సకాలంలో వాహనం అందుబాటులో లేకపోవడంతో ఆదివాసులు అనేక ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇందులో పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు నెలలుగా జీతభత్యాలు లేకపోవడం రూమ్ రెంట్లు కరెంటు బిల్లులు కట్టుకోలేక, మరియు పిల్లల చదు వులు ఫీజులు కట్టుకోలేను, కుటుంబ పోషణ గడ వక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నప్ప టికీ సంస్థ యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణమని, తక్షణమే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న వారికి నాలుగు నెలలు బకాయి జీతం ఇవ్వాలని, మరమ్మత్తులు గురైన తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకు రావాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేయవలసి ఉంటుందని కూడా రాధాకృష్ణ హెచ్చరించారు.

## పాఠశాలకు కొత్త భవనం మంజూరు చేయాలి

**- వైసిపి జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్**

**హుకుంపేట, జూలై 27, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా హుకుంపేట మండలం బాకూరు బొడ్డపుట్టు గ్రామపంచాయతీ ఎంపీపీ పాఠశాల భవనం నిర్మించి 30 సంవత్సరాలు పైగా అవటం వల్ల స్లాబ్ పెచ్చులు పెచ్చులుగా రాలిపోతుడంతో వర్షం పడగానే కారిపోతుందనీ వర్షం కారణంగా స్లాబ్ నుండి నీళ్ల కారిపోయి లోపలి తరగతి గది అంతా నీళ్ల నిలిచిపోవటంతో, విద్యార్థులను బయట వరండాలో కూర్చోబెట్టి తరగతులు చెప్పే దుస్థితి ఏర్పడిందని అల్లూరి జిల్లా వైసిపి సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు, డాక్టర్ వైయస్సార్ టీయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఈ విషయాన్ని తెలుదుకుని బాకూరు బొడ్డపుట్టు గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలను సందర్శించి పరిశీలించినట్టు అయన తెలిపారు. పాఠశాల ఫస్టితిపై అల్లూరి జిల్లా విద్యాశాఖాధికారి కీ ఫోన్ చేసి మాట్లాడగా చదవుకోవడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావునా పాఠశాలకు కొత్త పాఠశాల భవనం మంజూరు చేయాలనీ కోరగా జిల్లా విద్యాశాఖాధికారి సానుకూలంగా స్పందించారనీ సురేష్ కుమార్ తెలిపారు.

## డ్రాయింగ్ టీచర్‌కు జాతీయ స్థాయి పురస్కారం

**రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్‌కు జాతీయస్థాయిలో పురస్కారంను పొందారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న మిరియాల కొండబాబుకు జాతీయ స్థాయిలో ఆర్ట్ ఎక్స్ పర్ట్ (కళా నిపుణుడు) అవార్డ్, బెస్ట్ ఆర్ట్ టీచర్ అవార్డ్ లు గెలుపొందారు. జూలై 27న రాజమండ్రిలో వివి భగీరధి 125వ పుట్టినరోజు వేడుకలులో భాగంగా భగీరధి ఆర్ట్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా చిత్రకారులకు మరియు యంగ్ ఆర్టిస్టులకు జాతీయ స్థాయి ఆర్ట్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ పోటీలకు దేశం నలుమూలల నుండి చెన్నై, హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు, విశాఖ పట్నం, ఖమ్మం, శ్రీ రంగపట్నం ,వరంగల్, గుడివాడ, అనకాపల్లి, రాజమండ్రి, వివిధ జిల్లాల నుండి అనేకమంది ఆర్టిస్టులు చిత్రించిన చిత్రాలు ప్రదర్శించారు. ఈచిత్రాలలో డ్రాయింగ్ టీచర్ చిత్రించిన చిత్రానికి ఈ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా రాజమండ్రి లో ఈ నెల 27 న శ్రీ చందాసత్రం వేదికగా బహుమతి ప్రదానం జరిగింది. ఆర్ట్ ఎక్స్ పర్ట్ అవార్డుకు నగదు మరియు షీల్డ్ ను రాజమండ్రి అడిషనల్ ఎస్పి మురళీకృష్ణ, కొరసాల సీతారామస్వామి వారి చేతుల మీదుగా అవార్డ్ ను అందుకున్నారు. అలాగే బెస్ట్ ఆర్ట్ టీచర్ అవార్డ్‌కు షీల్డ్ అందించి శాలువాతో సత్కరించారు.

## ఉత్తరాంధ్ర నేతలకు గౌరవం చంద్రబాబుతోనే సాధ్యం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్**

**కొయ్యూరు జూలై 27 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా ఈ ప్రాంత నాయకులకు గౌరవం కల్పించడంలోనూ టీడీపీ ముందుందని రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ యంవి వి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు మంచి రోజులు మళ్లీ వచ్చాయన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన అశోక్ గజపతిరాజుకి గోవా గవర్నర్ పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పల నాయుడుకి ఎంపీగా అవకాశం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే చెల్లుతాయన్నారు. అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. గతంలో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిందని తెలిపారు. కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొనడం గర్వకారణమన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని, ఉత్తరాంధ్ర ప్రజలపై వారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి ఇది నిదర్శనమని యం వి వి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## అదనపు తరగతి భవనాలు.. డైనింగ్ హాల్ నిర్మించాలి

**- ఎఐఎస్ఎఫ్ఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన**

**హుకుంపేట, ప్రభాతవార్త**



మండల కేంద్రం లో ఉన్నా 2వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సమస్యలు పరిష్కరం చేయాలనీ, అదనపు తరగతి భవనం మరియు డైనింగ్ హాల్ నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ మీడియా తో మాట్లాడుతూ హుకుంపేట మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ భవనాన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కోసం తీసుకున్నారన్నారు. అయితే ఇంటర్మీడియట్, మరియు పాఠశాల విద్యార్థులు ఒకేదగ్గర హాస్టల్స్ ఉండటం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. భోజనం చేయడానికి డైనింగ్ హాల్స్ కూడా లేకపోవడం వల్ల అరుబయటలోనే భోజనం చేస్తున్నారన్నారని ఆరోపించారు. స్కూల్ విద్యార్థులకు తరగతి మరియు నిద్రించడానికి ఒకే గది అవ్వడం వాల్ల చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారన్నారు. ఇప్పటికైనా ఐ టి డి ఏ పి ఓ, కలెక్టర్, ప్రభుత్వం స్పందించి పాఠశాలను పరిశీలించాలన్నారు. తరగతి గదులు చాలకపోవటం వల్ల అదనపు తరగతి భావనాలను, భోజనం చేయడానికి డైనింగ్ హాల్ లను త్వరగా నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వి. కృష్ణ, సహాయ కార్యదర్శి తనీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ళు అరెస్టు

**రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి గ్రామశివారున ఆదివారం పేకాట ఆడుతున్న ఆరుగురుని పట్టుకొన్నట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ. నరసింహామూర్తి తెలిపారు. పేకాట రాయుళ్ళు నుండి రూ. 1,910లు నగదు, 104 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసామన్నారు. ఆరుగురుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్. ఐ ప్రకటనలో పేర్కొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల్లో రీత్యా జాగ్రత్తలు పాటించండి

**రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త**



ఆగస్టు మూడో తేదీ వరకూ మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, రోడ్డు కాంట్రాక్టర్లు తగు జాగ్రత్తలను పాటించాలని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు ఆదివారం నోటీసులను జారీ చేశారు. వారోత్సవాలు ముగిసే వరకూ లోతట్టు గ్రామాలకు పోలీసులకు తెలియకుండా వెళ్ళవద్దని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులను వినియోగించే వాహనాల భద్రతను చేపట్టాలని చెప్పామని ఎస్. ఐ అన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణాలు పూర్తిచేసి పర్యాటక సీజన్లోగా అందించాలి: ఎంపీపీ కోరాబు అనూష దేవి

**చింతపల్లి, జూలై 27, ప్రభాతవార్త**



ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి ప్రాంతానికి దగ్గరలో ఉన్న తాజంకి గ్రామంలో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం పనులను పునః ప్రారంభించి పర్యాటక సీజన్ నాటికి అందుబాటులోకి తీసుకొని రావాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనుష దేవి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మాణాలు ప్రారంభించినప్పటికీ, ఐదు నెలలుగా మ్యూజియం పనులు నిలిచిపోయాయన్నారు. మ్యూజియం నిర్మాణాలకు సంబంధించి అధికారుల అనాలోచితి నిర్ణయం వల్ల సాంకేతికపరమైన చిక్కులు వచ్చాయన్నారు. నిర్మాణాల బాధ్యతలు పొందిన గుత్తేదారున్ని అర్ధాంతరంగా తొలగించడంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించడం వల్ల పనులు జరగలేదన్నారు. గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యం కారణం గానే ఈ పరిస్థితి నెలకొందన్నారు. మ్యూజియం పనులను నాలుగు నెలల క్రితం పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. ఎం. నాయక్ నవంబర్ నాటికి మ్యూజియంను అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు అన్నారు. ప్రస్తుతం మ్యూజియం సీజన్ నాటికి అందుబాటులోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. మ్యూజియం నిర్మాణాలకు సంబంధించిన సాంకేతిక పరమైన సమస్యలను గిరిజన సంక్షేమ శాఖ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సాధ్యమైనంత వరకు మ్యూజియం పనులను పునః ప్రారంభించాలని కోరారు. మ్యూజియం పనులు నిలిచిపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిత్వ శాఖకు లేఖలు రాశామన్నారు. అలాగే బలపం ప్రాంతానికి వెళ్లే మూలగరువు కొత్తూరు లోతుగడ్డ బ్రిడ్జి మధ్యలో రహదారి అత్యంత అధ్వానంగా ఉందన్నారు. ఈ రహదారుల్లో ప్రయాణం సాగిస్తున్న ఆదివాసీ గిరిజనులు అనేక అవస్థలు పడుతున్నారని తక్షణమే ఈ రహదారి నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## గ్రామీణ ప్రాంతాలలో ప్రగతికి విద్య.. ఉపాధి బాలికల సాధికారతతో పునర్జీవం

**- వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ సునీత రాణి**

**చింతపల్లి, జూలై 27, ప్రభాతవార్త**




విద్య ఉపాధి తోనే బాలికల సాధికారతకు పునర్జీవం వస్తుందని వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం డైరెక్టర్ సునీత అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మింగుల పంచాయితీ పరిధిలోని వర్తనపాడు కిమిలిసింగి మరియు తమ్మింగుల గ్రామాలలో తల్లిదండ్రులతో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలే బాల్యవివాహాల నివారణ చేయడంతో పాటు, విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ హార్దిక స్వాలంబన బలోపేతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. అలాగే తల్లిదండ్రులకు బిడ్డల పట్ల, వారి భవిష్యత్తును మెరుగుపరచడం ద్వారా విద్య ఉపాధి రంగాలలో బాలికలు ఉన్నత సాధికారత సాధిస్తారని తెలిపారు. బాలికల భవిష్యత్తు ను మెరుగుపరచడమే వాసవ్య మహిళా మండలి ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి .సుబ్బారావు, కౌన్సిలర్లు సంగీత, సంధ్య, కోఆర్డినేటర్లు అలేఖ్య ,మంగ కుమారి, సన్యాసమ్మ, మంగ ,పంతులమ్మ , స్వప్న పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ సింధరి మల్లేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సమావేశంలో రైతు సమస్యలపై గళం విప్పిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య

**చింతపల్లి, జూలై 27, ప్రభాతవార్త**



శనివారం విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం అయిన వ్యవసాయ స్థాయి సంఘం సమావేశంలో గిరిజన రైతుల సమస్యలపై చింతపల్లి జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య తన గళాన్ని వినిపించారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని గిరిజనులు ప్రధానంగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ విత్తనాలు మరియు ఎరువులు అరకొరగా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సంవత్సరం వరి విత్తనాలు తక్కువగా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు వరి రాజ్మా వంటి విత్తనాలను పూర్తిస్థాయిలో రైతులందరికీ అందే చెట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యవసాయ అధికారికి ఆయన వినతిపత్రం అందజేస్తూ చింతపల్లి గూడెం కొత్తవీధి మండలాలలో రాజ్మా పండించే విస్తీర్ణం ఎక్కువగా ఉందని దానికి సరిపడా విత్తనాలు రైతులకు అందక నష్టపోతున్నారని వివరించినట్లు తెలిపారు. గతంలో లా కాకుండా ఈ సంవత్సరమైనా విత్తనాలను ఎక్కువగా సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. దీనికి అల్లూరి జిల్లా వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందించారన్నారు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉంటుందని ఆ విధంగా చూడాలని కోరడం జరిగిందన్నారు. అలాగే మినుములు పెసలు ఉలవ విత్తనాలు కూడా రాయితీపై అందించాలని మొక్కలు నాటడానికి గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నందున దానికి అనుగుణంగా ఉద్యాన శాఖ అధికారులు మరియు ఫారెస్ట్ అధికారులు మొక్కలు సరఫరా చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. దీనివలన అడవులు పెరిగి పర్యావరణం కాపాడిన గలవారమవుతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మూడవ స్థాయి సంఘం అధ్యక్షుడు గిరిబాబు సభ్యులు దొండ రాంబాబు పాల్గొన్నారు.

## జాతీయ టర్మరిక్ బోర్డు చైర్మన్ పల్లే గంగారెడ్డిని కలిసిన జనసేన పార్టీ పాడేరు ఇంచార్జి డా.గంగులయ్య

**పాడేరు,జూలై27, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాలో జాతీయ టర్మరిక్ బోర్డు చైర్మన్ పల్లే గంగారెడ్డిని, ఆదర్శ పసుపు రైతు తిరుపతి రెడ్డినీ పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ డా వంపూరు గంగులయ్య, సుజిత రెడ్డి ఆదివారం కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో పసుపు సాగుపై కల్పించాల్సిన అవకాశాలపై జాతీయ టర్మరిక్ బోర్డు చైర్మన్ కు గంగులయ్య వివరించారు. గిరిజన పసుపు రైతులకు మహర్దశ: జాతీయ టర్మరిక్ చైర్మన్ పల్లే గంగారెడ్డి తో డా..గంగులయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం మొత్తంలో అల్లూరి జిల్లా లో ఉత్పత్తి అయ్యే పసుపు ఏటా 50 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి సాధిస్తూ రాష్ట్రంలో ముందువరుసలో ఉందని వివరించారు.సాధారణంగా గిరిజన రైతులు పసుపు నీ సాగు చేసే విధానంలో కొంత యాజమాన్య పద్ధతులు సాంప్రదాయ గిరిజన విధానాలతో ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో సేంద్రియ సాగువిధానమే కొనసాగుతుందన్నారుఎటువంటి రసాయనిక ఫెర్టిలైజర్స్ వినియోగం ఉండనీ కారణంగా పసుపులో కర్క్యూమిన్ అధిక శాతం ,అధిక ఛాయ గుణం కలిగివుంటుందన్నారు కార్య క్రమంలో డా.. గంగులయ్యతో పాటుగా ప్రముఖ పసుపు పారిశ్రామిక వేత్త సుజిత రెడ్డి పాల్గొన్నారు.

## చాపరాయిలో పర్యటకుల తాకిడి

**డుంబ్రిగుడ రూరల్, జూలై 27, ప్రభాతవార్త**



ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి ఎక్కువ మంది పర్యాటకులు తరలిరావడంతో జలపాతం సందడిగా మారింది. ఒకపక్క తుఫాన్ హెచ్చరికలు ఉన్నప్పటికీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా చాపరాయి ప్రాంతాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సందడి నెలకొంది కుటుంబ సమేతంగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో సందడి చేశారు. ఇక్కడ విక్రయిస్తున్న బ్యాంబు చికెన్, కవ పుల్లలు, దున్నపోతులు వ్యాపారులకు మంచి ఆదాయం వస్తుందని వ్యాపారాలు అంటున్నారు. బ్యాంబు చికెన్ ఎంతో ఇష్టంగా పర్యటకులు కొనుగోలు చేసుకుని తింటున్నారు.

## గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు నియామకం

**- సిఎం చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌవరం**

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు**

**పాడేరు, జూలై 27, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగు దేశం పార్టీముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందనీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి,పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక విలేకరులతో నాగరాజు మాట్లాడారు. వెనబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం,సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యం అయన ఆన్నారు. అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిందన్నారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారదత్తం చేసిన అశోక్ గజపతి రాజుని గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసింద బొర్రా నాగరాజు గుర్తు చేసారు.నీతి నిజాయతీలకు నిలువుటద్దంలా ఉన్న అశోక్ గజపతి రాజు ని అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు దుర్భాసలాడి అవమాణించారన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌవరం ఇవ్వలేదనీ అయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందనీ కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్, కాగ్నిజాంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయన్నారువిశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించామన్నారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారనీ నాగరాజు గుర్తు చేసారు.ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనం అని టిడిపి రాష్ట్రకార్యదర్శి,పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు ఆన్నారు.

## పుండరీకాక్షుడు మృతి కుటుంబానికి తీరని లోటు..

**- బాధిత కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం అందించిన టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు, జూలై 27, ప్రభాతవార్త**





అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం దారేల గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం మెట్, టిడిపి అభిమాని పాంగి. పుండరీకాక్షుడు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందదంతో ఆయన పార్థివ దేహాని టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సందర్శించి పుండరీకాక్షుడి భౌతికకాయాకి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం పడే మోసారు . మృతుని సతీమణికి 10 వేలు రూ,, ఆర్థిక సాయం అందించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆయన మరణం కుటుంబానికి కాకుండా గ్రామానికి కూడా తిరని లోటు అని ఎటువంటి అవసరము ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరిస్తానని కుటుంబానికి హామీ ఇచ్చారు. కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు, ఎంపిటిసి పాంగి మల్లికార్జున్,పాంగి దేవేంద్రుడు, సామరెడ్డి ఆనంద్, చెట్టి చైత్రపలుడు, చవిటియ గోపాల్, గోమంగి మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం, మురళి, నాగరాజు వారితో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళ్ళు అర్పించారు.

## మటన్ దుకాణంలో గ్యాస్ సిలిండర్ నుండి మంటలు పోలీసుల చొరవతో తప్పిన పెను ప్రమాదం

**అరకలోయ, జూలై 27, ప్రభాతవార్త**



అరకలోయ ప్రధాన రహదారి లో ఉన్న కృష్ణ కు చెందిన మటన్ దుకాణం లో ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా గ్యాస్ సిలిండర్ నుండి ఉవ్వెత్తినన మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో సమీప ప్రాంతంలోని ప్రాంతంలోని ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. అయితే అటు వెళ్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ చొరవ తీసుకొని పెట్రోల్ బంకు వెళ్లి అక్కడ ఉన్న అగ్నిమాపక యంత్రం ( మంటలను ఆర్పడానికి ఉపయోగించే ఒక పోర్టబుల్ పరికరం ) ను తీసుకువచ్చి మంటలను ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. అలాగే సమాచారం అందుకున్న ఎస్సై గోపాలరావు కూడా మంటలను ఆర్పేందుకు చర్యలు తీసుకున్నారు. కాగా పోలీసుల సమయస్ఫూర్తితో పెను ప్రమాదం అప్పడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/28/2025 12:49 AM Page 1






## బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే మంజూరు చేయాలి

**చోడవరం, జూలై 27, ప్రభాతవార్త**




బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే మంజూరు చేయాలి ఏపీటీఎఫ్ అనకాపల్లి జిల్లాశాఖ డిమాండ్ డిమాండ్ చేసింది. ఆదివారం ఉపాధ్యాయ భవన్లో జరిగిన సమావేశంలో ఏపీటీఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కేకేఎల్ ఎన్ ధర్మరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ ముందస్తు ఆలోచన లేకుండా ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించి నేటికీ నెలరోజులు పూర్తికావస్తున్నా, బదిలీ కాబడిన ఉపాధ్యాయుల జూన్ నెల జీతాలు అందించకపోగా జూలై మాసపు జీతం కూడా క్లెయిమ్ చేసే పరిస్థితుల్లో ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమన్నారు. వేలాది మంది ఉపాధ్యాయులు ఇంటిఅద్దెలు కట్టలేక, నెలసరి ఖర్చులు భరించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని తక్షణమే బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరికీ పొజిషన్ ఐడీ లు ఇచ్చి తక్షణమే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయులను బోధనాపరమైన పనులకు కాకుండా బోధనేతర పనులకొరకు వినియోగిస్తూ నానా పేర్లతో కాలయాపన చేసేలా టార్గెట్ చేస్తూ, విద్యార్థులకు జరగాల్సిన న్యాయాన్ని ప్రభుత్వం అడ్డుకుంటుందని, తదుపరి జరిగే నష్టాలకు ఉపాధ్యాయులనే బాధ్యులు చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోందని కాబట్టి, తక్షణమే ప్రభుత్వం బోధనేతర పనులనుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతున్నారూ.రీలీవర్ పేరుతో ఆగిపోయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేసి వారి వారి స్థానాలకు పంపే ఏర్పాటు చేయాలని, 12వ పిఆర్సి జులై 2023 నుండి అమలు కావాల్సి ఉండగా,రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కనీసం 12వ వేతన సంఘం ఛైర్మన్ ని కూడా నియమించకపోవడం ప్రభుత్వానికి తగదన్నారు. తక్షణమే 12వ పిఆర్సి నియమించి 30 శాతం తగ్గకుండా మద్యంతర భృతిని మంజూరు చేయాలని, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదవ తరగతి మూల్యాంకనం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన అమోంట్ తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.విద్యా శక్తి కార్యక్రమాన్ని తప్పనిసరి కాకుండా ఐచ్ఛికంగా ఉండేలా ఉత్తర్వులు విడుదల చేయాలని, మండల విద్యాశాఖ అధికారుల బదిలీలను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేసారు.

## రాంజీకి ఘనంగా నివాళులు

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ సోదరుడు రాంజీ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన తన సోదరుడు వడ్లమూరి రాంజీ జ్ఞాపకార్థ కూటిక సంస్మరణ సభ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటంనకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు,సుప్రీం కోర్ట్ అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ తోపాటు ఈ కార్యక్రమంలో పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు,పాస్టర్ వి. సతీష్ పాల్, బ్రదర్ పాస్టర్ శాంతిరాజు. ఒనేషం అయ్య, వి. ఎల్. రాజు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పలువురు నేతలకు సత్కారాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో టీడీపీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, మాజీ జిల్లా గ్రంధాల సంస్థ ఛైర్మన్ తోట నగేష్, డీసీఎంఎస్ ఛైర్మన్ కే .బాలాజీ, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం బుజ్జి లను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాటు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ,డిసిసిబి ఛైర్మన్ కోన తాతారావులు ఘనంగా సత్కరించారు.

## కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్‌ను ప్రారంభించిన కోటక్ లైఫ్

**విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త**

కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్‌ను ప్రారంభించినట్లు కోటక్ లైఫ్ డైరెక్టర్ మహేష్ బాలసుబ్రమణియన్ తెలిపారు. ఇది ఎమర్జింగ్ అఫ్లూయెంట్ జీతం పొందే నిపుణులు మరియు ఉద్యమకర్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శుద్ధ రక్షణ టర్మ్ ఇన్సూరెన్స్ పథకం అన్నారు. ఈ ప్రణాళిక పోటీదారుల ప్రీమియాలతో గణనీయమైన కవరేజీని అందిస్తూ, కుటుంబాలు తమ జీవనశైలిని కొనసాగిస్తూ, వారసత్వాన్ని కొనసాగించడానికి అవసరమైన బలమైన ఆర్థిక భద్రతను కల్పిస్తుందన్నారు.కోటక్ లైఫ్‌లో, ప్రాసంగికతతో పాటు భవిష్యత్ దృష్టితో కూడిన విలువైన పరిష్కారాలను అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఖికోటక్ సిగ్నేచర్ టర్మ్ ప్లాన్ఖి భారతదేశంలో వేగంగా పెరుగుతున్న సంపన్న నిపుణులు మరియు వ్యాపారవేత్తల కోసం ఆలోచనాపూర్వకంగా రూపొందించిన పరిష్కారం అన్నారు.



## యువత సక్రమ మార్గాన పయనించాలి: పెందుర్తి సీఐ సతీష్ కుమార్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

యువత ఒత్తిడి, మోసాలు, డ్రగ్స్ వంటివి తప్పించుకొని మంచి పౌరులుగా ఎదగాలనే సందేశాన్ని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ అందించారు.. ఆదివారం పులగానిపాలెం వద్దనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పలు ముఖ్యమైన విషయాలు వివరించారు. ముఖ్యంగా ఖిశక్తి యాప్ఖి ఉపయోగం, సైబర్ నేరాలు - వాటి మోసపూరిత ధోరణులు, అలాగే ఎన్డిపిఎస్ చట్టం (నిషేధిత మందుల దుర్వినియోగ నిరోధక చట్టం) పట్ల విపులమైన అవగాహనను కల్పించారు.

# వైకాపా నుండి జనసేనలోకి భారీగా చేరికలు..

- మాజీ సర్పంచ్ జగ్గారావు మిత్రమండలి ఆధ్వర్యంలో 500 మంది చేరిక

**ఎలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త**

నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్చార్జి సతీష్ కుమార్ నాయకత్వంలో ఆదివారం జనసేన పార్టీలోనికి భారీగా చేరికలు జరిగాయి. అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట, రామ్ రాజన్న పాలెం, ఎస్సీ జడ్ ఉద్దండ పాలెం, తాళ్లదిబ్బ గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీకి చెందిన సుమారు 500 మంది మాజీ సర్పంచ్ జగ్గారావు మిత్రమండలి ఆధ్వర్యంలో పైడికొండ ప్రసాద్, నూకరాజు, శ్రీను, రమేష్, ధనలక్ష్మి, వెంకటరావు, చిన్న వెంకటరావు, జగన్నాథం, పెంటయ్య, చిన్న పెంటయ్య, కృష్ణ, మాజీ ఇండియన్ ఆర్మీ శ్రీను, మండలంలోని వివిధ గ్రామాలలో వైకాపాకు చెందిన నాయకులు జనసేన పార్టీ లోనికి చేరారు. వీరికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ జగన్ కు వైకాపా నాయకులకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, అయినా ఆపార్టీ నాయకులకు ఏమాత్రం మార్పు రాలేదని అన్నారు. త్వరలోనే ప్రతి గ్రామంలోనూ వైసిపి అనే పదము లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాందాసు, ముఖ్య జనసేన పార్టీ నాయకులు భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సారద్యంలోనే ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత స్థాయి..

- తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయుకులు

**ఎలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలు ఏర్పాటు మాత్రమే కాకుండా ఇక్కడ నాయకులకు గౌరవం కల్పించడంలోనూ తెలుగుదేశం పార్టీనే ముందుందని రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయుకులుగారు స్పష్టం చేశారు. రాంబిల్లి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధూళి రంగనాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,యువ నేత నారా లోకేష్ చొరవతో ఉత్తరాంధ్రకు మంచి రోజులు మళ్లీ వచ్చాయని అన్నారు.ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా చెందిన అశోక్ గజపతిరాజు కి గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడు ని కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబానికి చెందిన కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపీగా అవకాశం ఇవ్వడం వంటి ఘనతలు టీడీపీకి మాత్రమే దక్కుతుందన్నారు.అశోక్ గజపతిరాజు ఉత్తరాంధ్రలో విద్యా సంస్థలు, ఆలయాల అభివృద్ధికి వేల ఎకరాల భూములను దానంగా ఇచ్చారని గుర్తు చేస్తూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు.గతంలో నారా లోకేష్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసినా, జగన్ ప్రభుత్వం వాటిని తొలగించిందని తెలిపారు. కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు రావడం, ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లాంటి ప్రాజెక్టులు ఉత్తరాంధ్రలో నెలకొనడం గర్వకారణమన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు , నారా లోకేష్ , పవన్ కళ్యాణ్ నాయకత్వం వల్లే సాధ్యమైందని, ప్రజలపై వారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి ఇది నిదర్శనమని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న అరుణ

**కశింకోట, జూలై 27, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ (ఈ.వీ.సి) విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అనకాపల్లి జిల్లా బి.అర్.సీ కేంద్రం నిర్వాహకులు కుంద్రాపు అరుణ అందుకున్నారు. ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగపడే ద్రావణాలు, కషాయాలు తయారీ చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నందుకు గాను రాష్ట్ర స్థాయిలో జరిగిన గుంటూరులో రైతు సాధికార సంస్థ ( అర్.వై.ఎస్.ఎస్ ) శిక్షణ కార్యక్రమంలో ప్రశంస పత్రం అరుణ అందుకున్నారు.

## నిరాశ్రయులకు ఆహారం అందించిన మోదకొండమ్మ ట్రస్ట్

**చోడవరం,జూలై 27, ప్రభాతవార్త**



చోడవరంలో గల శ్రీ మొదకొండమ్మ తల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిస్సహాయ స్థితిలో ఉండే నిరాశ్రయులకు ఆహారంఅందజేశారు. చోడవరం,అనకాపల్లి విశాఖ జిల్లాలో సుమారు 260 మందికి ఆహార పొట్లాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మదన్ మోహన్, గొలుకొండ గణేష్,బీలా సతీష్ తప్పేట్ల గణేష్, సంజయ్, గుప్తా, అనిల్, కార్తీక్,రవి,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## సహాయ నిధి చెక్కు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

కోటఉరట్ల మండలం లోని బోడపాలెం గ్రామానికి చెందిన సుర్ల రాజేష్ కు ఐదు లక్షల ఇరవై వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు,కోటఉరట్ల మండల పార్టీ అధ్యక్షులు లింగన్ననాయుడు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను,కోటఉరట్ల, పిఎసిఎస్ ఛైర్మన్ జానర్ధన్ రావు పాల్గొన్నారు.



## పేదల ఆకాంక్షలు.. ఆశాజ్యోతి ఎన్టీఆర్

- పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు..

**ఎలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ పేదవారి ఆశయాలకు అనుగుణంగా, వారి ఆకాంక్షలను నెరవేర్చే విధముగా పరిత పించే నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారిని జాతీయ స్థాయిలో నిలపారని అన్నారు, ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం పెట్టడం ఎంతో ఆనందదాయకమని యుగపురుషుడైన తారక రామారావు ఆదర్శంగా తీసుకుని ఎంతోమంది నాయకులు నేడు రాజకీయాల్లోకి వచ్చారని వారు నేడు అత్యంత స్థాయిలో పదవుల్లో ఆలంకరించారని తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టి పేదవారి కడుపు నింపారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరు విజ యబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజానసూర్య నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ గొన్నబత్తుల శేషు, పాల సంఘం అధ్యక్షులు కాళ్ల రామారావు, ఇత్తంశెట్టి నాయుడు, మద్రి నాగేశ్వరరావు ,కాళ్ళ రమణమూర్తి భారీ స్థాయిలో కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పైడితల్లి అమ్మవారి ఆలయంలో హుండీ చోరీ

- ఆలయం పక్కనే ఉన్న పొలాల్లో పడి వేసిన హుండీ.. స్వల్ప మొత్తంలో హుండీలో నగదు చోరీ గుర్తింపు...

**ఎలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త**



నియోజకవర్గ రాంబిల్లి మండలం మామిడాడ కొత్తూరులో గల పైడితల్లి అమ్మవారి ఆలయములోని హుండీ శనివారం రాత్రి చోరీ జరిగినట్లు ఆదివారం ఉదయం ఆలయం తలుపులు తెరిచే సమయానికి ఉండి లేకపోవడంతో ఆలయ కమిటీ వారు రాంబిల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు ఆలయానికి చేరుకుని ఆలయ పరిసరాలను పరిశీలించగా పొలాల్లోని హుండీ ని గుర్తించారు. స్వల్ప మొత్తంలోనే నగదు చోరీ గురైనట్లు గుర్తించారు. దీనిపై రాంబిల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## 19వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం..

**ఎలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 19 వ వార్డు లోని సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ 1 వ వార్డులో నీ , క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు , సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాల మేరకు 19వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, వార్డు అధ్యక్షులు సేనాపతి తులసీరామ్, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కూటమి పాలనలోనే పేదరిక నిర్మూలన సాధ్యం

చీపురుపల్లి జూలై 27, ప్రభాతవార్త

రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పరిపాలన జరుపు తున్న కూటమి ప్రభుత్వం పాలనలోనే పేదరిక నిర్మూలన సాధ్యపడు తుందని గరివిడి మండలం చొక్కావలస గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సనపతి సత్యనారాయణ అన్నారు. ఆదివారం నాడు సుపరిపాలన తొలి అడుగులో భాగంగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశాల మేరకు కూటమి అమలు జరుపుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## కత్తిని కలిసిన గంటానా..

చీపురుపల్లి జూలై 27 ప్రభాతవార్త



దళిత ఉద్యమనేత సామాజిక విశ్లేసికులు, కవి రచియిత, కత్తి పద్మా రావు 72వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం నాడు గుంటూరు జిల్లా పొన్నూరులో తన స్వగృహంలో జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంట అప్పారావు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూల మాలను వేసి కత్తి పద్మారావుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంటానాతో పాటు పాటల తోట అవత ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### పాల్గొన్న బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు

బొబ్బిలి జూలై 27 ప్రభాతవార్త

మండలంలో బంకురువలస గ్రామంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్. కే.కే. రంగారావు (బేబీ నాయన) బుడా చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు కలిసి సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ అల్లు కిషోర్ క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, కెఎస్ఎస్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్న ఇరువురు ...!

### ఎన్నికలు తలపిస్తున్న ప్రచార హెూరూ -ఏడాది పాలన సూపరో సూపర్ టీడీపీ -సూపర్ 6 హామీలు ఏవి వైసీపీ కౌంటర్

సాలూరు, జూలై 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకీ మారు తున్నాయి. కూటమి సర్కార్ ఏడాది పాలనలో ఎంతో ప్రగతిని సాధించామని టీడీపీ నేతలు గొప్పలు చెప్పు కోవడంతో దీనిని అవకాంగా తీసుకొని ఒన్ ఇయర్ పాలనలో బాబు పాలనలో ప్రజలను మోసం చేసారని వైసీపీ నాయకులు విమర్శలు మొద లెట్టారు. దీంతో ఇరు పార్టీల బిగ్ బాస్‌ల ఆదేశాలతో నేతలు ఎలక్షన్ల ముందు ప్రచారం తలపించే విధంగా ప్రజలను టార్గెట్ చేస్తున్నారు. టీడీపీ ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సుపరిపాలన తొలి అడుగు 4. ఒన్ కార్యక్రమం అంటుంటే అలాగే ప్రత్యర్థి పార్టీ వైసీపీ నేతలు బాబు ష్యూరిటీ - మోసం గ్యారం టీ అనే కాన్సెప్ట్ తో నియోజకవర్గం అంతా చుట్టేస్తున్నారు. ఇది ఇలాఉంచితే సూపర్ 6 పథకాలు గురించి పరిశీలిస్తే వృద్ధులకు,ఒంటరి మహిళలకు, వికలాంగులకు ఏ సర్కార్ అయినా తప్పనిసరిగా ఇవ్వవలసిన పథకం అలాగే ఉచిత గ్యాస్ ఇంకా తల్లికి వందనం పథకాలు చంద్రబాబు ప్రభుత్వం ఏడాది కాలయాపన చేసి ఇవ్వడంతో ప్రజలలో పెద్దగా స్పందన లేదనే టాక్ బాగా వినిపిస్తుంది. ఇంకా ముందు ఇవ్వవలసిన పథకాలు గుదిబండలా ఉన్న కూటమి సర్కార్ ఇప్పుడు ఇవ్వను అంటే మొదటికే మోసం వస్తుందని సుపరిపాలన అంటూ టీడీపీ అండ్ కో ప్రచారం మొదలు పెట్టారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు వైసీపీ నాయకుల విషయానికొస్తే ఎన్నికలలో బొక్క బోర్లాపడి బొబ్బ కట్టడంతో తత్వం అర్థమయిందని టౌన్ లో టాక్ నడుస్తుంది. అందుకనే బాబుపాలన మోసమని గ్రామాలు ఇంకా పట్టణంలో ఉన్న వార్డుల్లో ఇంటింటికి వెళ్లి వివరించి హెూరాహెూరీ గా ప్రచారం చేస్తున్న మన వైసీపీ సర్కార్ పాలనలో ప్రజలకు ఏం చేసామో వారికి తెలియదా అని వైసీపీ నాయకులు మదన పడుతున్నారని టాక్ లేకపోలేదు. ఇక్కడ విషయం ఏమంటే ప్రజలను ఎవరు మోసం చేయలేరని ఇప్పటికీ చాలామంది రాజకీయ నాయకులకు అర్థమైయింది. ప్రజలను ఎక్కువ కన్ఫ్యూజ్ చేస్తే కన్ఫ్యూజన్‌లో వారు సరైన నిర్ణయం తీసుకుని దెబ్బేస్తారని జరిగిన చాలా ఎలక్షన్ల రిజల్ట్ లో చూసామని రాజకీయ ప్రజా ప్రతినిధులు చాలా జాగ్రత్తగా ఉండాలని తస్మాత్ జాగ్రత్త అని పట్టణంలో పెద్ద చర్చే నడుస్తుంది.



## అభ్యుదయ స్కూల్‌లో ఉచిత నేత్ర శిబిరం

బొబ్బిలి, జూలై 27 ప్రభాతవార్త

స్థానిక గౌడ వీధిలోగల అభ్యుదయ పాఠశాలలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో అభ్యుదయ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో శంకర్ ఫౌండేషన్ ఆప్తమోలాజిస్ట్ డా.దివ్య 174 మంది కంటి రోగులకు పరీక్షలు జరపగా, 47 మందిని కేటరాక్ట్ సర్జరీకి ఎంపిక చేశారు. ప్రపంచ మానవ హక్కుల మండలి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు, అభ్యుదయ విద్యా సంస్థల అభ్యుదయ సేవ సంస్థ అధ్యక్షురాలు డా.చింత శారద మాట్లాడుతూ కంటి సమస్యలు కలిగిన రోగులకు అవసరం మేరకు ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. అభ్యుదయ స్కూల్ కరెస్పాండంట్ ఎంకే కృష్ణమూర్తి నాయుడు అభ్యుదయ స్టాఫ్, సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు సాయి కుమార్, శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ డా.సంధ్య,క్యాంప్ సమన్వయకర్త వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ ఆఫీస్ వెనుక మందుబాబుల సిట్టింగ్

సాలూరు, జూలై 27 ప్రభాతవార్త



సాలూరు పోలీసులు టౌన్ పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్,బంతి స్టేడియం ఇంకా గవర్నమెంట్ హాస్పిటల్ వెనుక అలాగే డబ్బివీధి చెరువుగట్టు దగ్గర కార్డన్ చెర్చ్ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న సబ్ రిజిస్టర్ ఆఫిస్ వెనుక చెర్చ్ చేయడం మర్చిపోయారు. ఇక్కడ ప్రతిరోజు రాత్రి సమయంలో మందుబాబులు మద్యం సేవించే అడ్డాగా మారిపోయింది. దీనికి సబ్ రిజిస్టర్ అధికారులే కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి.అసలు విషయం ఏమంటే సబ్ రిజిస్టర్ కార్యాలయాని రిజిస్ట్రేషన్ కోసం వచ్చే జనాలు కూర్చోనెందుకు ఆఫీసు ముందు సిమెంట్ బెంచిలు ఉండేవి. ఇప్పుడు ఎందుకనో ఆఫీసు వెనుక భాగంలో ఉన్న లెట్రిన్ బాత్రూమ్ ల దగ్గరకు సిమెంట్ బెంచీలు మార్చివేశారు. దీంతో మందుబాబులు రాత్రి వేళలో మద్యం సేవించడానికి అనువుగా ఉండడంతో రెచ్చిపోతు న్నారు. అంతేకాకుండా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఈ ప్లేస్ మారిపోయిందని టాక్ వినిపిస్తుంది. ఇప్పటికైనా పోలీసులు,అధికారులు దీనిపై దృష్టిపెట్టి చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుతున్నారు.



## చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత స్థానం

పాచిపెంట, జూలై 27, ప్రభాతవార్త

సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర దేశం పార్టీ అగ్ర నాయకులకు అత్యున్నత స్థానం కల్పించడంలో ఆయనకు ఆయనే సాటి అని ఏఎంసీ చైర్మన్ ముఖిసూరి నారాయణ అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో దేశం పార్టీ కార్యకర్తలతో సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలో, నాయకులను ప్రోత్సహించడంలో తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యం అని అన్నారు.అశోక్ గజపతి రాజు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని అన్నారు. గవర్నర్ పదవి చేపట్టిన అశోక్ గజపతిరాజు స్థానిక దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల యువత అధ్యక్షుడు చల్ల కనక బాబు మండల టిడిపి ఉపాధ్యక్షులు పోలినాయుడు మండల టిడిపి సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు, ఉప సర్పంచ్ పి వెంకటరమణ, నీటి సంఘం డైరెక్టర్ ఎం. బలరాం, ఎంపీటీసీ సభ్యులు పి ఉమా పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్సలకు పదిమంది ఎంపిక


శృంగవరపుకోట,జూలై27,ప్రభాతవార్త.



మండంలోని బొడ్డవర వినాయక ఆలయం వద్ద గ్రామానికి చెందిన బూడి జగదీష్ ఆధ్వర్యంలో విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈశిబిరంలో పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రోగులు హజరయ్యారు. వైద్యులు కంటి రోగులకు ముందుగా పరీక్షలు నిర్వహించి అనంతరం శస్త్రచికిత్సలు అవసరం ఉండడంతో పదిమందిని ఎంపిక చేశారు.మరి కొందరకు కళ్లాద్దాలు సూచించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు శంకర్ ఫౌండేషన్ వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గిరి సీమల అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే జగదీశ్వరి

కురుపాం, జూలై 27 ప్రభాతవార్త



మారుమూల గిరిజన ప్రాంతాలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధి చెందుతున్నాయని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం మండలంలో మారుమూల గ్రామాలైన నీలకం ఠాపురం, మామిడి మాను గూడ, పనసభద్ర, కాకిలి, గ్రామాలలో సూపర్ పాలన పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ప్రతి మారుమూల గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించామని ఆమె అన్నారు. పార్టీ మండల కన్వీనర్ కె.వి కొండయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ కంద్రిక కళావతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు రంజిత్కుమార్ నాయక్, పార్టీ తెలుగు మహిళా నాయకులు వెంపటాపు భారతి, శుభలక్ష్మి తదితర ఓటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకి ఘననివాళులు అర్పించిన ప్రముఖులు

గరివిడి జూలై,27 ప్రభాతవార్త



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకి గరివిడిలో పలువురు ఘన నివాళులు అర్పించారు. కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక వి కన్వెన్షన్ హాలు ప్రాంగణంలో గల కలాం విగ్రహానికి గరివిడి మండల జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, డిసిసిబి మాజీ డైరెక్టర్ శివుకు కాంతారావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. గేదెల పైడినాయుడు సంతోష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం, జూలై 27 ప్రభాతవార్త



కురుపాం నియోజక వర్గంలో గుమ్మ లక్ష్మీపురం మండలంలో గోయపాక, జియ్యమ్మ వలస మండలం బిత్రపాడు గ్రామలలో మరణిం చిన, కుటుంబాలను మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి పరామర్శించారు. ఆదివారం ఆయా గ్రాలకు వెళ్లి వారి ఇంటికివెళ్లి కుటుంబసభ్యులకు ఆమె ధైర్యం చెప్పారు. ఆమె వెంట మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర పంచాయతీలో రూ.2.40 కోట్లతో అభివృద్ధి పనులు : ఎంఎల్‌ఏ నాగ మాధవి వెల్లడి

నెల్లిమర్ల,జూలై 27, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీలో 2.40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎంఎల్‌ఏ లోకం నాగ మాధవి వెల్లడించారు. నగర పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. 7వ వార్డు చందక వీధిలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆమె భూమి పూజ చేశారు. 7వ వార్డు కౌన్సిలర్ బిజెపి నాయకుడు మైపాడు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె స్థానికులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ నగర పంచాయతీలో సిసి రోడ్లు, సీసీ కాలువలు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. మైపాడు ప్రసాద్‌తో పాటు వైర్ పర్సన్ బంగారు సరోజినీ,జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిం దరావు, గంట సతీష్, రవ్వ నాని, ఎం.ఎం.నాయుడు, అప్పికొండ రవికుమార్, ఎర్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు, మాత మురళీమోహన్, మజ్జి రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్ టీ. జయరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ వరాలు రాష్ట్ర ప్రజలకు అందించే ఘనత చంద్రబాబుకే సాధ్యం

### టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, శ్రీకాకుళం నియోజకవర్గం పరిశీలకులు చింతల రామకృష్ణ

రామభద్రపురం, జూలై 27, ప్రభాతవార్త



ఈరోజు రామభద్రపురం పార్టీ కార్యక్రమంలో పార్టీ నాయకులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నాయకులకు పార్టీ నాయకులు అతి ఉన్నతమైన పదవుల వరములు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి లోకేష్‌కి డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్‌కు దక్కుతుంది అని రామకృష్ణ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలో, నాయకులను ప్రోత్సహించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, మహదీక్షతో పార్టీకి సేవచేసిన కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం మా పార్టీకే సాధ్యం అని రామకృష్ణ అన్నారు. అశోక్ గజపతి రాజు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని అన్నారు.



## బొంతల కోటి శంకర్రావుకు సత్కారం

గజపతినగరం, జూలై 27, ప్రభాతవార్త

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొంతలకోటి శంకర్రావు మాస్టారి మాస్టార్ ని విజయనగరం బాలాజీ వాకర్స్ క్లబ్, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు సంయుక్తంగా ఆదివారం సత్కరించారు. బాలాజీ వాకర్స్ క్లబ్ విజయనగరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శంకర్రావు మాస్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య మాధుర్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని, కోల్పోయిన బాల్యాన్ని పిల్లలకు తిరిగి అందించాలని పిల్లలకు టార్గెట్స్ చెప్పి ఆందోళనకు గురించేయొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వాటర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అశోక్‌కు గవర్నర్ పదవి.. ఉత్తరాంధ్రకే గర్వకారణం : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

భోగాపురం, జూలై 27 ప్రభాతవార్త



పూసపాటి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి దక్కడం ఉత్తరాంధ్రకి గర్వకారణమని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లి మర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగారు రాజు అన్నారు. మండలంలోని పోలిపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో బంగార్రాజు మాట్లాడారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంతో పాటు నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యమని బంగారు రాజు అన్నారు. అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పిడుగు తోటారావు, పార్లమెంటు తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి కర్రోతు రాజు, మౌళి వర్మ, కర్రోతు రామునాయుడు,మామిడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రికి అపారమైన అభిమానం: కొల్ల అప్పలనాయుడు

సంతకవిటి, జూలై 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు ఇక్కడి నాయకులను ప్రోత్సహిం చడంలో కూడా తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్ల అప్పలనాయుడు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.వెనబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్‌గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యం అని అన్నారు.అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనం అని కొల్ల అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## రాజుకు రాజ్యాధికారం రావడం గొప్పతనం-టూరిజం డైరెక్టర్

శృంగవరపుకోట,జూలై27,ప్రభాతవార్త



విజయనగరం సామ్రాజ్య గజపతులు అశోక్ గజపతిరాజుకు గోవా రాష్ట్ర గవర్నర్ పదవి రావడం గర్వకారణమని ఏపీ టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణీ తెలిపారు.ఆదివారం ఎస్.కోటలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ పార్టీని స్థాపించిన మహనీయులు ఎన్టీఆర్ హయాం నుంచి అశోక్ పార్టీలో ఉన్నారని ఎన్నో సార్లు రాష్ట్ర మంత్రి,కేంద్ర మంత్రి పదవులు చేపట్టారని అలాంటి సీనియర్ నాయకులకు గవర్నర్ పదవికి అర్హులన్నారు. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర నుంచి విజయనగరంకు చెందిన అశోక్ కు గవర్నర్ పదవి రావడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీపీ సోమేశ్వరరావు, సర్పంచ్ సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పాలనలోనే ఉత్తరాంధ్రకు తగిన గుర్తింపు : డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున

చీపురుపల్లి, జూలై 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దివంగత నేత నందమూరి తారక రామారావు తో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా నేటి వరకు ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి జరిపారని డిసిసిబి చైర్మన్ క్రిమిన నాగార్జున అన్నారు. ఆదివారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంత వాసుల రాజకీయ అభివృద్ధికి అప్పటిలో అన్న ఎన్టీ రామారావు గారు ప్రాధాన్యత ఇచ్చారని అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఉత్తరాంధ్ర నాయకులకు తగిన ప్రాధాన్యతిస్తూ పదవులను కల్పించారని నాగార్జున గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రులుగా కేంద్ర మంత్రులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ముఖ నాయకులు ఎంతోమందికి ప్రాధాన్యత కల్పించారన్నారు. కింజరాపు అచ్చం నాయుడు రామ్మోహన్ నాయుడు లాంటి నాయకులకు తగిన ప్రాధాన్యతను ఇచ్చి కేంద్ర స్థాయిలో పదవులను ఇచ్చారన్నారు. ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం కృషి జరుపుతుందన్నారు.



## ఘనంగా ఎంఆర్‌ఎన్ జన్మదిన వేడుకలు

మక్కువ జూలై 27 ప్రభాతవార్త

మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు జన్మదిన వేడుకలను 21 పంచాయతీల నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.స్థానిక పద్మశ్రీ థియేటర్ వద్ద కేక్ కటింగ్ ను చేయించారు. జన్మదిన వేడుకలలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర పాల్గొని రంగు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఆర్ ఎన్ యూత్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలు ముగిసిన అనంతరం సుమారు 2000 మందికి భోజన కార్యక్రమం చేపట్టారు. ఈ జన్మదిన వేడుకలలో 21 పంచాయతీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాజాంలో ఎరుకువాని చెరువు కబ్జా

రాజాం, జూలై 27,ప్రభాతవార్త

రాజాం పట్టణం విద్య, వాణిజ్య, వ్యాపార రంగాల్లో రోజురోజుకీ అభివృద్ధి చెందుతుంది. దీంతో పట్నంతో పాటు పరిసరాల గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. చెరువు గెడ్డ కొండ గుట్ట స్మశానం ప్రభుత్వ స్థలం అని తేడా లేకుండా అక్రమ దారులు చెలరేగి పోతున్నారు. కొంతమంది అధికారులు ప్రజా ప్రతినిధులు సాకారంతో కబ్జాలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకవైపు ఎంతో అవసరమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిర్మాణానికి సుమారుగా 11 ఏళ్ళు స్థలం లేకపోయినా పట్టించుకోలేదని, అక్రమణను ఆపడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజం పట్నానికి కూత వేట దూరంలోని మొగిలి వలస గ్రామ పరిధిలో ఉన్న ఎరుక వాని చెరువు 20 ఎకరాలు విస్తీర్ణంలో ఉంది. ప్రస్తుతం ఆక్రమణకు గురై చెరువు ఆకారమే కనిపించడం లేదు. సుమారు ఏకరా కు పైగా ఆక్రమణకు గురైనట్లు సమాచారం. ప్రస్తుతం ఆ ప్రాంతం చుట్టూ భవనాలతో అభివృద్ధి చెందుతుంది. దీంతో ఇక్కడ సెంటు భూమి ధర లక్ష నుంచి 3 లక్షలకు పలుకుతుంది ఆ లెక్కన ఆక్రమణకు గురైన ఎకరా భూమి రూ.2 కోట్లుపై మాటే. రాజాం తాసిల్దార్ కార్యాలయానికి అతి సమీపంలో ఉన్న ఏరుకు వాని చెరువును ఆక్రమించి భారీ యంత్రాలతో చదును చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.చెరువు గర్భం అక్రమణ గురికావడం తో 100 ఎకరాలు ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో సాగునీరు అందకపోతే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఈ విధంగా ఆక్రమణకు గురైన ఎరుకు వాని చెరువు విషయంలో రాజాం కు బదిలీపై వచ్చిన తాసిల్దార్ రాజశేఖర్ ఎటువంటి చర్యలు చేపడుతారో చూడాలి మరి.

# విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

# వార్త



## ఆంధ్ర రిజర్వాయర్ నుంచి నీరు విడుదలచేసిన మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి

విజయనగరం, జూలై 27, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం మెంటాడ మండలం, ఆంధ్ర గ్రామంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణితో కలిసి ఆంధ్ర రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయం అభివృద్ధి కి, సాగునీటికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఆంధ్ర గ్రామంలో నిర్మించిన జలాశయం సాగునీటితోపాటు, గొట్లం, గొర్ల, విజయనగరం మంచినీటి ప్రాజెక్టులకు త్రాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ రిపేర్లు, అభివృద్ధి పనులకు రెండున్నర కోట్ల రూపాయలు మం జూరు చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మొదటిసారిగా పెన్షన్లు ప్రవేశపెట్టి అమలు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం నాలుగు వేల రూపాయలకు పెన్షన్లు పెంచిఅందిస్తోందని తెలిపారు.



## పల్లెల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### రూ.3 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు

సంతబొమ్మాళి, జులై 27, ప్రభాతవార్త

పల్లె గ్రామాలు అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. ఆదివారం వడ్డివాడ పంచాయతీలో గల వడ్డివాడ, జొన్నలపాడు గ్రామాలలో సుపరిహారం లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 20,000 మంది వితంతువుల పెన్షన్లు రద్దు చేస్తారని, ప్రస్తుతం ఆ పెన్షన్లు పునరుద్ధరించామని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, కోటబొమ్మాళి మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, వడ్డివాడ, కాకరపల్లి పంచాయతీ సర్పంచ్‌లు గూట్ల మల్లేశ్వరరావు, పల్లి జోగారావు, ఎంపీటీసీ మెండ త్రినాథరావు (సాయిరాం), తెలుగుదేశం పార్టీ నాయకులు కూచెట్టి కాంతారావు పాల్గొన్నారు.

వార్త ప్రభావం



## వాహనదారులకు పోలీస్ శాఖ అవగాహన

మక్కువ జూలై 27 ప్రభాతవార్త

మండలంలో వ్యవసాయ పనులలో వాడే దమ్ము చేసే ట్రాక్టర్లు రహదారుల పై ప్రయాణించటం చట్టరీత్యా నేరమని మక్కువ ఎస్ఐ ఎం వెంకటరమణ ట్రాక్టర్ యజమానులకు అవగాహన కల్పించారు. ఈనెల 16వ తేదీన వార్తాపత్రికలో వెలువడిన,దెబ్బతింటున్న రహదారులు అనే కథనానికి స్పందిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఏ వాహనమైన రోడ్ల పైన నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. రోడ్ల పైన ఈ విధమైన వాహనాలు తిరిగితే రోడ్లు పాడవడమే కాకుండా వాహన దారులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

## సూపర్ సిక్స్ హామీలతో బాబు మోసం : డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు

వేపాడ, జూలై 27,ప్రభాతవార్త



సూపర్ సిక్స్ హామీలతో గెలిచి గద్దినెక్కిన సీఎం చంద్రబాబు ష్యూరిటీ తో మోసం గ్యారంటీగా చేస్తున్నారని డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు ఆరోపించారు. మండలంలోని చినగుడి పాల, నీలకంఠరాజపురం గ్రామాల్లో వైయస్సార్సీపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కోటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గుబాబు, వైయస్సార్ సిపి నేతలు ఎం కస్తూరి, డి సత్యవంతుడు, బి రామునాయుడు, కే.పెద నాయుడు, వీటిపి నాయుడు, వి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులను ప్రభుత్వ ధరలకే విక్రయించాలి..

గుర్ల, జూలై 27ప్రభాతవార్త

ఎరువులను ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే విక్రయించాలని గుర్ల వ్యవసాయ అధికారి తిరుపతిరావు తెలిపారు. ఆదివారం గుర్లలో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్న ఎరువులను స్టాకులు పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ నకిలీ ఎరువులు, పురుగుమందులను అమ్మిన వారిపై తప్పని సరిగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.యజమానులు ధరల పట్టికను షాపు ముందు ఉంచాలని తెలిపారు. అధిక ధరలు విక్రయించిన యజమానులపై రైతులు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. లేదంటే కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు. ఎరువులు దుకాణాలలో స్టాక్ పరశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## పెద్దగెడ్డ సాగున్నీరు రైతులకు ఇచ్చి ఆదుకోరా ..

రామభద్రపురం, జూలై 27ప్రభాతవార్త

మండల వైస్సార్సీపీ యువజన అధ్యక్షులు పత్తిగుల్లా ఎకనాథ్ పెద్ద గడ్డ సాగునీరు ఎప్పుడు ఇస్తారు రైతులు ఎదురుచూపులు, ఇప్పుడుకి నీరు ఇవ్వకపోతే చివరా గ్రామాలు జన్ని వలస, కొట్టక్కి, తరాపురం, రామభద్రపురం సాగు నీరు ఇవ్వకపోతే ఎలా, ఇప్పటికి పూడికతీతలు తీయలులేదు, వెంటనే కాలువ లో పూడిక తీతలు తీసి సాగు నీరు ఇవ్వాలి. రైతులు తరుపున డిమాండ్ చేశారు.

## కూటమితోనే అభివృద్ధి సాధ్యం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, జూలై 27,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంఅభివృద్ధి, సుపరిపాలన వైపు దూసుకు వెళ్తుందని రాష్ట్ర ఎమ్. ఎస్ .ఎం.ఈ, ఎన్ఆర్ఐ వ్యవహారాలశాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కొనిస గ్రామంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల స్పందనను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏడాదిలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, పిఏసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, జి. గోవింద, వైకుంఠం ప్రదీప్ కుమార్, సీరంరెడ్డి రాంకుమార్, కన్నబాబు, కోడి సతీష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## యూరియా నిల్వలు తనిఖీ చేసిన పశుసంవర్ధక శాఖ జెడి

గరివిడి, జూలై 27, ప్రభాతవార్త

గరివిడిలో ఎరువులు దుకాణాలలోగల యూరియా ఎరువుల నిల్వలను పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఎంవి రమణ తనిఖీ చేశారు.ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు తనిఖీ చేపట్టిన తనిఖీల్లో గరివిడి మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాదరావు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

బొబ్బిలి, జూలై 27, ప్రభాతవార్త



గుర్రం జాషువా వర్ధంతి స్థానిక ఎస్ ఎస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం అంబేద్కర్ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ కవి రచయిత్ర గంటెడునాయుడు హాజరయ్యాయి మాట్లాడారు. జాతీయ కవి జాషువా నిరదోసి ఏక పాత్రాభినయం చూసి నేను అంత గొప్ప కవిని కావాలని మనసులో దృఢ సంకల్పం చేసుకున్నాను. ఎస్.ఎస్. ఎస్. డిగ్రీ కళాశాలలో ఆదివారం అంబేద్కర్ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో జరిగిన జాషువా వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన వస్తు వైవిధ్యం, శిల్ప సౌందర్యం, సమాస ప్రయోగం వేరొకరికి సాధ్యం కాదన్నారు. గజపతినగరం సబ్ రిజిస్ట్రార్ ఎస్. తవిటయ్య మాట్లాడుతూ జాషువా రచనలు చేసి తెలుగు సాహిత్యంలో చరిత్ర సృష్టించారని కొనియాడారు. అర్థశాస్త్ర అధ్యాపకులు డా.కె. చిరంజీవులు, సీనియర్ న్యాయ వాది ఎస్.జె.విల్సన్, ఉపాధ్యాయురాలు సత్యవతి, స్ఫూర్తి మహిళా సంస్థ డైరెక్టర్ పి.రాధ, విశ్రాంత ఎస్.ఐ. సి.హెచ్. సత్యనారాయణ, సాం.సం. శాఖ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వర ప్రసాద్, =పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాలు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం

దత్తిరాజేరు జులై 27 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ పథకాలాతో ప్రజలను నమ్మించి అధికార పీఠం ఎక్కిన తర్వాత ప్రజలను మర్చిపోయారని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటీ సి సభ్యురాలు రౌతు రాజేశ్వరి అన్నారు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఆదివారం పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో దాసు పేట చిన్నకాద కన్నాం ఎం లింగాల వలస గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేదు ప్రజలకు వివరించారు. వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు మిత్తి రెడ్డి రమేష్ నాయు డు వైసీపీ నాయకులు నేతటి వెంకటరమణ సిరిపురం శంకరరావు మజ్జి అప్పలనాయుడు సన్యాసిరావు పాల్గొన్నారు.

## జమ్ములో పలువురు వైసీపీనీ వీడి టిడిపిలో చేరారు..

గుర్ల, జూలై 27, ప్రభాతవార్త



మండలంలో జమ్ము గ్రామంలో పలువురు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఆదివారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో వీరంతా ఎమ్మెల్యే కళా వెంకట్రావు సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వైస్ సర్పంచ్ జమ్ము త్రినాథ, సొసైటీ డైరెక్టర్ జమ్ము వెంకట రావు,వార్డ్ మెంబెర్ జమ్ము సురేష్ కురిమి నెల్లి మధు బాబు తదితరులను పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దేశం పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలో చేరమని వారంతా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలమన మహేశ్వర రావు,మాజీ ఎంపిపి వెన్నె సన్యాసి నాయుడు, జమ్ము సీనియర్ నాయకులు జమ్ము గోవింద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

28-7pg10exAR.qxdO/P:28-7pg10exAR.qxd 1/1/02 8:21 AM Page 1





## ఎస్పోర్ట్స్ చెస్ వరల్డ్ కప్‌లో..

# ఫైనల్‌కు నిహాల్ అర్హత

### ప్రజ్ఞానంద ఓటమి

**న్యూఢిల్లీ:** ఈస్పోర్ట్స్ ప్రపంచ కప్-2025లో భారత చెస్ క్రీడాకారుడు నిహాల్ సరిన్ ఫైనల్‌కు అర్హత సాధించాడు. సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగే ఈ వరల్డ్ కప్‌లో త్రిస్సూర్‌కు చెందిన 21 ఏళ్ల నిహాల్ లాస్ట్ ఛాన్స్ క్వాలిఫయర్స్ నుండి ప్రధాన ఈవెంట్‌కు చేరుకున్న ఏకైక భారతీయుడుగా నిలిచాడు. ఫైనల్‌కు అర్హత సాధించిన ఇతరులలో అనిష్ గిరి, లెవాన్ అరోనియన్ మరియు జావోఖిర్ సిందరోవ్ ఉన్నారు. లాస్ట్ ఛాన్స్ క్వాలిఫయర్స్‌లో పాల్గొన్న మరో భారతీయుడు ప్రజ్ఞానంద రమేష్‌బాబు ఈ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. స్పీడ్ చెస్ సామర్థ్యాలకు పేరుగాంచిన నిహాల్, ఆన్‌లైన్ చెస్ ప్రపంచంలో అత్యంత భయపడే ఆటగాళ్ళలో ఒకరని నిరూపించుకున్నాడు. అంతకు ముందు తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచిన తర్వాత లాస్ట్ ఛాన్స్ క్వాలిఫయర్స్‌లో విజేతల బ్రాకెట్‌కు అర్హత సాధించిన నిహాల్, తన ప్రయోజనాన్ని ఎప్పుడూ వదులుకోలేదు. తన మొదటి మ్యాచ్‌లో డెనిస్ లాజావిక్‌పై విజయంతో తన ఆటను ప్రారంభించిన అతను, రెండవ మ్యాచ్‌లో అనిష్‌ను ఓడించాడు. ఆ తర్వాత భారత ఆటగాడు ఆంద్రీ ఎసిపెంకోపై విజయం సాధించి విజేతల బ్రాకెట్ సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఎస్పోర్ట్స్ ప్రపంచ కప్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని బుక్ చేసుకున్నాడు. ఇప్పటికే నేరుగా ఈ ఈవెంట్‌కు ఎరిగైసి అర్జున్ అర్హత సాధించగా, ఇప్పుడు నిహాల్ ఈస్పోర్ట్స్ ప్రపంచ కప్ ఫైనల్స్‌లో పోటీలో ఉన్న రెండవ భారతీయుడు అవుతాడు.



## ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు..

# అంకితకు చారిత్రాత్మక రజతం

### పురుషుల జట్టుకు మరో కాంస్యం.. 12 పతకాలతో ముగించిన భారత్

**న్యూఢిల్లీ:** ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు చివరి రోజు అంకిత చారిత్రాత్మక రజతం గెలుచుకోగా, పురుషుల 4+100 మీటర్ల జట్టు మరో కాంస్యం గెలుచుకుంది. దీంతో 2025 యూనివర్సిటీ గేమ్స్‌ను భారతదేశం 12 పతకాలతో ముగించినట్లయింది. వీటిలో 2 బంగారు, 5 రజత, మరియు 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ఆదివారం జర్మనీలోని బోచుమ్‌లో జరిగిన ఎఫ్ఐఎస్‌యు వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్ 2025లో భారత అథ్లెటిక్స్ బృందం తమ అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించింది.

భారత పతకాల సంఖ్యకు మరో మూడు పతకాలు జోడించింది. పోటీ చివరి రోజున మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో ఒలింపియన్ అంకిత ధ్యాని రజత పతకాన్ని గెలుచుకోగా, భారత మహిళల 20 కిలోమీటర్ల రేస్‌వాక్ జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకుంది. తరువాత, అనిమేష్ కుజుర్, మణికంఠ హోబ్లిధర్, లాలు ప్రసాద్ భోయ్ మరియు మృత్యం దొండపాటిలతో కూడిన భారత పురుషుల 4+100 మీటర్ల రిలే జట్టు అద్భుతమైన రేసులో దూసుకెళ్లి భారతదేశం యొక్క మొట్టమొదటి రిలే కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆ జట్టు 38.885 సెకన్లలో ఆస్ట్రేలియాను కేవలం ఒక మార్జిన్ (0.005) తేడాతో ఓడించి ఈవెంట్ నుండి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అదే సమయంలో, దక్షి ణ కొరియా మరియు దక్షి ణాఫ్రికా వరుసగా స్వర్ణ మరియు రజత పతకాలను గెలుచుకున్నాయి. అలాగే అంకిత 4వ స్థానం నుండి చివరి ల్యాప్‌లో వెనుకబడి వచ్చి 9:31.99 సెకన్ల అద్భుతమైన సమయాన్ని నమోదు చేసింది, ఆమె మునుపటి 7 సెకన్ల భారీ తేడాతో మెరుగుపరిచి భారతదేశం యొక్క మొట్టమొదటి స్టీపుల్‌చేజ్ పతకాన్ని గెలుచుకుంది. మరోవైపు, సెజల్ సింగ్, మాన్సి నేగి మరియు మునితా పరాజపతి త్రయం కాంస్య పతకాన్ని గెలుచుకోవడంతో భారత మహిళల 20 కి.మీ రేస్‌వాక్ జట్టు వరుసగా రెండో యూనివర్సిటీ గేమ్స్ పతకాన్ని గెలుచుకుంది.

## ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్ మీట్..

# జావెలిన్‌లో దీపికకు టైటిల్

### పురుషుల టైటిల్ దీపాంషు కైవసం





**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్ మీట్-2025 మహిళ జావెలిన్‌లో భారత్ అథ్లెట్ దీపికి, పురుషుల జావెలిన్‌లో దీపాంషు శర్మ టైటిళ్లను కైవసం చేసుకున్నారు. మహిళల జావెలిన్‌లో దీపిక 56.41 మీటర్ల కొత్త వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం పంజాబ్‌లోని సంగ్రూర్‌లో జరిగిన అండర్ 20 మహిళల జావెలిన్ త్రోలో భారత జావెలిన్ త్రోయర్ దీపిక ఐదు నెలల విరామం తర్వాత పోటీ రంగంలోకి అద్భుతంగా తిరిగి వచ్చింది, తన సొంత అండర్ 20 మహిళల జావెలిన్ త్రో జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. 19 ఏళ్ల దీపిక భారతదేశ అండర్ 20 జాతీయ రికార్డును ఒక మీటర్ కంటే ఎక్కువ మెరుగుపరిచేందుకు తన మొదటి ప్రయత్నంలోనే 56.41 మీటర్లు విసిరి రికార్డు సృష్టించిన ఈ పోటీని ప్రారంభించి విజయాన్ని ధృవీకరించింది. వీటిలో 54 మీటర్లకు పైగా మూడు త్రోలు ఉన్నాయి. ఇది ఆమెను సీనియర్ సర్క్యూట్‌లో భారతదేశంలోని టాప్ 10 ఆల్‌టైమ్ బెస్ట్ త్రోయర్‌ల జాబితాలోకి తీసుకువెళుతుంది. కాగా పురుషుల జావెలిన్ త్రో టైటిల్‌ను 19 ఏళ్ల యువకుడు దీపాంషు శర్మ గెలుచుకున్నాడు, అతను 35 మంది పురుష జావెలిన్ త్రోయర్లతో కూడిన మైదానంలో 76.03 మీటర్ల కొత్త వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనతో అగ్రస్థానంలో నిలిచాడు. మరోవైపు, అనుభవజ్ఞుడైన ఒలింపియన్ సర్వేష్ కుషారే 2.26 మీటర్ల ఎత్తుతో పురుషుల హైజంప్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు, ఫెడరేషన్ కప్ నుండి అతని సీజన్ అత్యుత్తమ రికార్డును సమం చేశాడు. టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడానికి ప్రయత్నిస్తున్న సర్వేష్ తన ప్రదర్శనతో అద్భుత పరిచాడు. ఇది అతనికి కొన్ని కీలకమైన ర్యాంకింగ్ పాయింట్లను సంపాదించిపెడుతుంది.



పాకిస్థాన్, వెస్టిండీస్ కన్నా వెనుకంజ

127 టెస్ట్‌ల్లో 2 మ్యాచ్‌ల్లోనే విజయం

# టీమిండియా ఫెల్యూర్!

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో టెస్ట్ మ్యాచ్‌లు అంటే ఓపిక, పట్టుదల, వ్యూహాలకు నిదర్శనంగా చెబుతుంటారు. అయితే, కొన్నిసార్లు మ్యాచ్ గమనం ఊహించని మలుపులు తిరుగుతుంది. ముఖ్యంగా తొలి ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థికి భారీ ఆధిక్యం దక్కినప్పుడు ఆ మ్యాచ్ గెలవడం అత్యంత కష్టమైన పనుల్లో ఒకటి. ఈ విషయంలో టీమిండియా రికార్డు చూస్తే, అది అంత మెరుగ్గా లేదని తెలుస్తోంది. అటువంటి సమయంలో టీమిండియా అసాధారణ రికార్డును సాధించడానికి, కీలక సమయాల్లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మరింత పటిష్టంగా రాణించడం అవసరం. తొలి ఇన్నింగ్స్‌లో భారీ లోటును అధిగమించి గెలవడానికి అసాధారణమైన పోరాటం, పట్టుదల అవసరం. అయితే గత కొన్నేళ్లుగా, తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగుల కంటే ఎక్కువ ఆధిక్యాన్ని ప్రత్యర్థులకు సమర్పించుకున్న తర్వాత టీమిండియా ఆడిన మొత్తం 127 టెస్టుల్లో కేవలం 2 సార్లు మాత్రమే విజయం సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక బలహీనతను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా నాలుగో ఇన్నింగ్స్‌లో లక్ష్య ఛేదనలో మెరుగైన ప్రదర్శన కనబరచడంపై దృష్టి సారించాలి. టీమిండియా సాధించిన ఆ రెండు అద్భుత విజయాలు భారత్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచాయి. 2021లో బ్రిస్బేన్ టెస్ట్ (ఆస్ట్రేలియాపై) భారత క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప విజయాల్లో ఒకటి. అనేక మంది కీలక ఆటగాళ్లు గాయాలపాలైౖ, ద్వితీయ శ్రేణి జట్టుతో బరిలోకి దిగిన భారత్, ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యాన్ని అప్పగించినా, నాలుగో ఇన్నింగ్స్‌లో 300+ పరుగుల లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టించింది. ఇది యువ ఆటగాళ్ల తెగువ, గొప్ప జట్టు స్ఫూర్తికి నిదర్శనం. అలాగే స్వదేశంలో ఇంగ్లాండ్‌తో 2024లో జరిగిన రాంచీ టెస్ట్‌లో కూడా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో వెనుకబడినా, చివరికి పుంజుకుని విజయం సాధించింది.

ఈ విజయం, ఛేజింగ్‌లో టీమిండియా ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య లభించిన ఒక అరుదైన అవకాశం. ఇక ఛేజింగ్‌లో టీమిండియా ఎదుర్కొంటున్న సవాళ్లు చూస్తే గత 12 ఏళ్లలో టెస్టుల్లో 150 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాలను ఛేదిస్తూ కేవలం రెండు సార్లు మాత్రమే విజయం సాధించింది. 26 టెస్టుల్లో ఇలాంటి పరిస్థితి ఎదురవ్వగా, 17 మ్యాచ్‌ల్లో ఓటమి పాలైౖ, 7 డ్రా అయ్యాయి. ఈ గణాంకాలు ఛేజింగ్‌లో టీమిండియాకు ఉన్న బలహీనతను స్పష్టం చేస్తున్నాయి. అయితే పాకిస్థాన్, వెస్టిండీస్ వంటి జట్లు కూడా ఈ విషయంలో భారత్ కంటే మెరుగ్గా ఉన్నాయి.

# పాకిస్థాన్ హ్యాట్రిక్

### వెస్టిండీస్‌పై 49 రన్స్ తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2025 టోర్నీలో పాకిస్థాన్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. ఈ టోర్నీలో భాగంగా లీడ్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 49 పరుగుల తేడాతే పాకిస్థాన్ గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 200 పరుగులు చేసింది. పాక్ ఓపెనర్ క్రమాన్ అక్మల్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. 43 ఏళ్ల అక్మల్ విండీస్ బౌలర్లను ఉతికారేశాడు.


లీడ్స్ మైదానంలో బౌండరీల వర్షం కురిపించాడు. 62 బంతులు ఎదుర్కొన్న అక్మల్ 13 ఫోర్లు, 5 సిక్స్‌లతో 113 పరుగులు చేశాడు. అతడితో పాటు, హాఫీజ్ 23



పరుగులతోరాణించాడు. విండీస్ బౌలర్లలో మహ్మద్, పొలార్డ్, బ్రావో, నర్స్ తలా వికెట్ సాధించారు. ఇక లక్ష్య చేధనలో వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 151 పరుగులకే పరిమితమైంది. విండీస్ టాపర్డర్ మొత్తం విఫలమైంది. క్రిస్ గేల్ (5), స్మిత్ (3), సిమ్మన్స్ (0) పరుగులతో విఫలమయ్యారు. అయిత మిడిలార్డర్‌లో వాల్టన్ (42), పెర్కిన్స్ (30) పోరాడినప్పటికీ విండీస్‌కు ఓటమి తప్పలేదు. పాకిస్థాన్ బౌలర్లలో రీస్ 3 వికెట్లు పడగొట్టగా, తన్వీర్, యమీన్ తలా 2 వికెట్లు దక్కించుకున్నారు. కాగా ఈ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# ఎల్ఐసిలో వందేళ్ల కవరేజీ అందించే పాలసీలు..

**న్యూఢిల్లీ, జూలై 27:** ఎల్ఐసి పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇవ్వడమే కాకుండా దీర్ఘకాలిక కవరేజీని అందించే కొన్ని పథకాలను నిర్వహిస్తుంది. పెట్టుబడిదారులు 100 సంవత్సరాల వరకు కవరేజ్ పొందే 5 పథకాల గురించి తెలుసుకుందాం. జీవన్ శిరోమణి పాలసీ అనేది నాన్‌లింక్డ్, వ్యక్తిగత జీవిత బీమా పొదుపు పథకం. ఇది బాగా సంపాదించే, వారి పెట్టుబడిని కాపాడుకోవాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించింది. మీరు రూ.1 కోటి బీమా మొత్తంతో పాలసీ తీసుకుంటే, కనీస



నెలవారీ ప్రీమియం రూ. 94,000. ఈ ప్లాన్‌లో, మీరు 4 సంవత్సరాలు ప్రీమియం చెల్లించాలి. మీరు నెలవారీ, త్రైమాసిక, అర్ధ వార్షిక లేదా వార్షిక ప్రాతిపదికన ప్రీమియం చెల్లించవచ్చు. ఎల్ఐసి జీవన్ ఆనంద్ యోజన అనేది తక్కువ ప్రీమియంతో అద్భుతమైన రాబడిని ఇచ్చే టర్మ్ ప్లాన్. దీని ప్రత్యేకత ఏమిటంటే రోజుకు కేవలం రూ.45 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు భవిష్యత్తులో రూ.25 లక్షల వరకు నిధిని సృష్టించవచ్చు. నెలవారీ ప్రీమియం రూ.1,358, దీనిని మీరు వార్షిక, అర్ధవార్షిక, త్రైమాసిక లేదా నెలవారీ ప్రాతిపదికన జమ చేయవచ్చు. మీరు ఈ పాలసీలో బోనస్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. కానీ దీని కోసం కనీసం 15 సంవత్సరాలు పాలసీని కొనసాగించడం అవసరం. ఎల్ఐసీ జీవన్ ఆజాద్ పాలసీ అనేది నాన్‌లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, వ్యక్తిగత పథకం. ఇది ప్రారంభించినప్పటి నుండి ప్రజాదరణ పొందుతోంది. ఈ పథకంలో పెట్టుబడి కాలం 15 నుండి 20 సంవత్సరాలు. కనీస బీమా మొత్తం రూ.2 లక్షలు. అలాగే గరిష్టంగా రూ.5 లక్షలు. పాలసీ మెచ్యూరిటీ తర్వాత, బీమా కంపెనీ స్థిర మొత్తాన్ని ఏకమొత్తంగా చెల్లిస్తుంది. 90 రోజుల నుండి 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఈ పథకం ప్రయోజనాలను పొందవచ్చు. అంటే పాలసీని పిల్లల పేరుతో కూడా కొనుగోలు చేయవచ్చు. ఎల్ఐసి జీవన్ ఉమాంగ్ పాలసీ అనేది నాన్‌లింక్డ్, పార్టిసిపేటింగ్, హోల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఇది రక్షణతో పాటు రెగ్యులర్ ఆదాయం ప్రయోజనాన్ని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి పూర్తయిన తర్వాత, పాలసీదారుడు ప్రతి సంవత్సరం హామీ ఇచ్చిన మొత్తంలో 8 పొందుతారు. పాలసీ మెచ్యూరిటీ సమయంలో లేదా పాలసీదారుడి మరణం వద్ద ఏకమొత్తం మొత్తం ఇవ్వబడుతుంది. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది అవసరమైన సమయాల్లో ఆర్థికసహాయం అందిస్తుంది. ఈ పాలసీ 100 సంవత్సరాల వరకు కవరేజీని అందిస్తుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15, 20, 25 లేదా 30 సంవత్సరాలు కావచ్చు. కనీస బీమా మొత్తం రూ. 2 లక్షలు. ఈ ప్లాన్ 3 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సు గల వారికి అందుబాటులో ఉంటుంది. అయితే ఈ పాలసీలన్ని వయస్సును బట్టి ప్రీమియం ఉంటుంది.

# రానున్న కాలంలో 'ఐటి'కి మంచి రోజులే..

**ముంబై, జూలై 27:** కొన్ని నెలలుగా ఐటి పరిశ్రమలో చెప్పుకోదగిన లాభాలు ఉండడం లేదు. ప్రస్తుత త్రైమాసికంలో కంపెనీలు పోస్ట్ చేస్తోన్న ఫలితాల్లో చాలాభాగం లేఆఫ్స్, డిస్క్రిషనరీ వ్యయాన్ని తగ్గించుకోవడం వల్ల ఒనగూరిందే. అయితే సమీప భవిష్యత్తులో వీటిలో మార్పు రాబోతుందని అంచనాలు వెలువడుతున్నాయి. కృత్రిమ మేధస్సు (ఎఐ), డేటా ఆధునీకరణ, మెరుగైన డిజిటల్ అనుభవాల కోసం ఐటి కంపెనీల కస్టమర్ల వ్యయాన్ని పెంచే అవకాశం ఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా, రిటైల్ రంగాల్లో విచక్షణాత్మక ఐటి వ్యయం తిరిగి గాడిన పడుతుందనే సంకేతాలు వస్తున్నాయి. స్థూల ఆర్థిక ఒడుదుడుకులు, అంతర్జాతీయ టారిఫ్ అనిశ్చితుల మధ్య మొత్తం టెక్ బడ్జెట్లు స్తంభించాయి. సాంప్రదాయ ఐటి కార్యకలాపాలను కంపెనీలు జాగ్రత్తగా నిర్వహిస్తున్నాయి. అయితే కృత్రిమ మేధ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ మేరకు ఐటి కస్టమర్ కంపెనీలు తమ వ్యయాన్ని పెంచుతున్నాయి.



ఇది ఐటి రంగానికి కలిసొచ్చే అంశం. వినియోగదారులు ఎఐ వాడకంవైపు మొగ్గు చూపడం కూడా ఐటీకి ఊతం ఇస్తుంది. జెపి మోర్గాన్ చేజ్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి ప్రధాన యుఎస్ బ్యాంకులు ఎఐకి సంబంధించి ప్రయోగాత్మక దశలను దాటి పూర్తిస్థాయి, ఉత్పత్తి గ్రేడ్ ఎఐను వాడుతున్నాయి. ఈ పరివర్తన వ్యాపార ఫలితాలకు నేరుగా దోహదంచేస్తుంది. మల్టీ బిలియన్ డాలర్ల టెక్ బడ్జెట్ ఉన్న సంస్థలు ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గణనీయమైన వార్షిక ఆదాయాన్ని సంపాదిస్తున్నట్లు ఫారెస్టర్ ప్రిన్సిపల్ అనలిస్ట్ అన్నారు. స్పష్టమైన ఉత్పాదకత లాభాల కోసం ఎఐ ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. హైపర్-పర్సనలైజేషన్‌తో మెరుగైన కస్టమర్ అనుభవం చేకూరుతుందని చెప్పారు. ఏజెంట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కార్యకలాపాలను క్రమబద్ధీకరించే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇది ఐటీ కంపెనీలకు లాభాలు తెస్తుందని చెప్పారు. ప్రముఖ సంస్థల ఐటి వ్యయంలో 50శాతం కంటే ఎక్కువ కృత్రిమి మేధ, డేటా ఆధునీకరణ, కస్టమర్-ఫేసింగ్ ఇన్నోవేషన్ వైపు మళ్లిస్తున్నట్లు తెలిపారు.

## వాణిజ్యం

# ఇపిఎఫ్ఒలో డబ్బులు లేకపోయినా నామినీకి రూ.50వేలు

**ముంబై, జూలై 27:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) ఉద్యోగుల డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ (ఇడిఎల్ఐ) పథకంలో ప్రధాన మార్పులు చేసింది. లక్షలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఇప్పుడు ఎటువంటి కఠినమైన షరతులు ఉండవు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఏదో ఒక కారణం వల్ల సంపాదిస్తున్న సభ్యులు మరణించిన కుటుంబాలకు ఇది ప్రత్యేకంగా ఉపశమనం కలిగిస్తుంది. ఒక ఉద్యోగి తన ఉద్యోగంలో ఉన్నప్పుడు మరణిస్తే, ఆ ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో అంత మొత్తం లేకపోయినా, అతని కుటుంబానికి కనీసం రూ.50,000 బీమా ప్రయోజనం ఖచ్చితంగా లభిస్తుందని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గతంలో ఖాతాలో కనీసం రూ.50,000 జమ చేయడం తప్పనిసరి. అప్పుడే బీమా ప్రయోజనం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ షరతు తొలగించింది. నిబంధనలలో మరో ప్రధాన మార్పు ఏమిటంటే, ఒక ఉద్యోగి రెండు ఉద్యోగాల మధ్య గరిష్టంగా 60 రోజుల విరామం ఉంటే, అది ఉద్యోగంలో అంతరాయంగా పరిగణించరు. అంటే 60 రోజుల వరకు అంతరం 12 నెలల నిరంతర సేవను లెక్కించడంలో ఎటువంటి ప్రభావాన్ని చూపదు. ఇది వేర్వేరు కంపెనీలలో పనిచేసిన కానీ మధ్యలో స్వల్ప విరామం ఉన్న ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒక ఉద్యోగి తన చివరి జీతం అందుకున్న 6 నెల్లల్లోపు మరణిస్తే, అతని నామినీకి కూడా ఇడిఎల్ఐ పథకం బీమా ప్రయోజనం లభిస్తుంది. అంటే జీతం నుండి పిఎఫ్ తగ్గించబడిన 6 నెల్లల్లోపు



మరణం సంభవించినప్పటికీ నామినీకి బీమా ప్రయోజనం లభిస్తుంది. ఉద్యోగి డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఇడిఎల్ఐ) ఇపిఎఫ్ఒ కింద నడుస్తుంది. వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగులకు ఉద్యోగంలో ఉన్నప్పుడు ఊహించని మరణం సంభవించినప్పుడు వారికి బీమా రక్షణ కల్పించడం దీని ఉద్దేశ్యం. ఈ పథకంలో ఉద్యోగి తన జేబు నుండి ఎటువంటి సహకారం అందించాల్సిన అవసరం లేదు. మరణిస్తే, చట్టపరమైన వారసుడికి ఏకమొత్తం లభిస్తుంది. ఈ పథకం కింద రూ.2.5 లక్షల నుండి రూ.7 లక్షల వరకు బీమా కవరేజీ ఉంటుంది.


# యేడాదిలో భారీగా తగ్గిన నియామకాలు..

**న్యూఢిల్లీ, జూలై 27:** భారతదేశ ఐటి రంగం నేలచూపులు చూస్తోంది. ఐటి వృద్ధికి మరోసారిభారీగానే ఎదురుదెబ్బ తగిలింది. మొదటి త్రైమాసికంలో నియామకాలు 72శాతం క్షీణతను చూశాయి. క్లుప్తంగా చెప్పాలంటే 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం భారతదేశ ఐటి రంగానికి తీవ్ర నిరాశను మిగిల్చింది. 280 బిలియన్ డాలర్ల విలువ చేసే ఈ రంగంలోని టాప్-6 ఐటిసంస్థలు ఏప్రిల్-జూన్ కాలంలో కేవలం 3,847 ఉద్యోగులను మాత్రమే కొత్తగా కంపెనీల్లోకి చేర్చుకోగలిగాయి. ఇది మునుపటి త్రైమాసికంలో నమోదైన 13,935 నియామకాల నుంచి దాదాపు 72శాతం తగ్గుదలగా గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఆర్థిక మాంద్యంతో పాటుగా కంపెనీ భయాలను స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. భారతదేశంలో టాప్‌లో దూసుకుపోతున్న ఐటి దిగ్గజం టిసిఎస్ ఈ యేడాది తన నియామకాలను భారీగా తగ్గించింది. కేవలం 5,060మంది ఉద్యోగులను మాత్రమే కొత్తగా చేర్చుకుంది. ఇది కంపెనీకి చాలా తక్కువగా చెప్పుకోవచ్చు. ఇక మరో దిగ్గజం ఇన్ఫోసిస్ ఈ యేడాది లేఆఫ్స్ మీద ఎక్కువగా దృష్టిపెట్టింది. ఉద్యోగులను చేర్చుకునేదాని మీద దృష్టిని పెట్టలేదు. కేవలం 210 మందిని మాత్రమే ఈ యేడాది నియమించుకుంది. ఇది కంపెనీకి చాలా తక్కువగా చెప్పుకోవచ్చు. ఇక టాప్ ఐటి దిగ్గజాలు విప్రో, హెచ్‌సిఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ వంటి కంపెనీలు అన్నీ కలిసి కూడా 1,423 మంది ఉద్యోగులను మాత్రమే నియమించుకున్నాయి. ఇది కేవలం బలహీన గ్లోబల్ డిమాండ్ వల్ల మాత్రమే కాదని చెప్పుకోవచ్చు. కంపెనీలు ఇప్పుడు ఎఐ, ఆటోమేషన్, అభివృద్ధి చెందిని టెక్నాలజీలను మరింతగా వినియోగించుకుంటూ, తక్కువ వనరులతో ఎక్కువ పనితీరును లక్ష్యంగా పెట్టుకున్నాయి. దీనివల్ల ఎంట్రీ-లెవెల్ నియామకాలు గణనీయంగా తగ్గాయి. చాలా కంపెనీలు ఉద్యోగులను తీసేసి ఎఐద్వారా నడిపిస్తున్నాయి.




# ఎఐకి ప్రభుత్వ మద్దతు కావాలి: నివేదిక

**ముంబై, జూలై 27:** జాతీయ భద్రత దృష్ట్యా కృత్రిమ మేధ(ఎఐ)కి ప్రభుత్వం మద్దతు అవసరమని ఒక నివేదిక తెలిపింది. పటిష్టమైన సైబర్‌సెక్యూరిటీ, బోర్డర్ సెక్యూరిటీ కోసం దీనిపై గణనీయంగా ఇన్వెస్ట్ చేయాలని, ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. 15 నగరాలకు చెందిన 200పైగా కంపెనీలతో నిర్వహించిన సర్వే ప్రాతిపదికన ఈ నివేదిక రూపొందించింది. జాతీయ భద్రత కోసం ప్రభుత్వం ఎఐకి క్రియాశీలకంగా మద్దతు నివ్వాలనే విషయంపై 'ఏకీభవిస్తున్నాను', 'మరింతగా ఏకీభవిస్తున్నాను' అనే ఆప్షన్లకు 86శాతం మంది సానుకూలంగా స్పందించినట్లు సంస్థ తెలిపింది. డిఫెన్స్‌లో ఎఐ ఆవిష్కరణల కోసం ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు, ప్రోత్సాహకాలు అవసరమని 14శాతం మంది అభిప్రాయపడ్డారు. పరిశ్రమలో ఎఐ అంతరా లను భర్తీ చేసేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలు ఉపయోగపడగలవని పేర్కొన్నారు. దేశ భద్రతను పటిష్టం చేసుకునే దిశగా ఎఐని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలంటే పాలసీపరంగా ఉన్న అనేక అంతరాలను ప్రభుత్వం, పరిశ్రమ పరిష్కరించుకోవాల్సి ఉంటుందని నివేదిక తెలిపింది. ఎలక్ట్రానిక్ యుద్ధాలు, సమాచార యుద్ధాలతో సవాళ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో జాతీయ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ఎఐ ఎంతో ఉపయోగకరమైన సాధనంగా ఉండగలదని కూడా పేర్కొంది. పరిశ్రమ గణాంకాల ప్రకారం 2024లో దేశీయంగా 23 లక్షలకుపైగా సైబర్ దాడులు చోటు చేసుకున్నాయి. వీటి వల్ల రూ.1200 కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.